ఆదివారం
నవ సాహిత్య వీక్లీస్

ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM
హైదరాబాద్ fb.com/vaartha
Published from Hyderabad, Vijayawada, Visakhapatnam, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem,Srikakulam
3-8-2024 శనివారం సంపుటి: 30 సంచిక: 185 పేజీలు: 10+4 వెల: 6.50

పాపులారిటీలో ప్రధాని మోడీ నం.1 5లో

వయనాడ్‌లో 100 ఇళ్లు కట్టిస్తాం: రాహుల్



శుక్రవారం న్యూఢిల్లీలో జరిగిన గవర్నర్ల సదస్సులో ప్రసంగిస్తున్న ప్రధాని మోడీ. చిత్రంలో రాష్ట్రపతి ముర్ము, ఉపరాష్ట్రపతి ధన్‌ఖడ్

## కేంద్ర, రాష్ట్రాల మధ్య సమన్వయం పెంచాలి

### గవర్నర్ల సమావేశంలో రాష్ట్రపతి ముర్ము

హాజరైన ఉపరాష్ట్రపతి ధన్‌ఖడ్, ప్రధాని మోడీ, కేంద్ర హోంమంత్రి అమిత్‌షా ప్రభృతులు

**న్యూఢిల్లీ,ఆగస్టు 2:** కేంద్రరాష్ట్రాలమధ్య సమన్వయం పెంచుకుంటూ మరింతగా సంక్షేమ పాలన అందించేందుకు కృషిజరగాలని రాష్ట్రాల గవర్నర్ల సమావేశంలో రాష్ట్రపతి ద్రౌపది ముర్ము కోరారు. కొత్తగా అమలులోకి వచ్చిన క్రిమినల్ న్యాయ చట్టాలను అవగాహన చేసుకోవాలని కూడా ఆమె సూచించారు. కేంద్ర సంస్థలను సమన్వయం చేసుకోవాల్సిన అవసరం కూడా రాష్ట్రాలపై ఉందని అన్నారు. రెండు రోజుల పాటు జరిగే రాష్ట్రాల గవర్నర్ల సదస్సును రాష్ట్రపతి >>2

## మా ప్రభుత్వానికి ఉపాధ్యాయులే బ్రాండ్ అంబాసిడర్లు

- తెలంగాణ భవిష్యత్తు టీచర్ల చేతిలోనే
- ప్రైవేటులో విద్యార్థుల చేరికపై ఆలోచించాలి
- ఏ సమస్య ఉన్నా పరిష్కరించడానికి సిద్ధంగా ఉన్నాం
- పదోన్నతులు పొందిన ఉపాధ్యాయుల మీటింగ్‌లో సిఎం రేవంత్ రెడ్డి

**హైదరాబాద్, ఆగస్టు 2, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని ఉపాధ్యాయులే తమ ప్రభుత్వానికి బ్రాండ్ అంబాసిడర్‌లు అని రాష్ట్ర ముఖ్యమంత్రి ఏ రేవంత్ రెడ్డి అన్నారు. రేపటి తెలంగాణ భవిష్యత్ ఉపాధ్యాయుల చేతుల్లోనే ఉందన్నారు. తెలంగాణ బలపడితేనే ప్రపంచంతో పోటీ పడగలమని స్పష్టం చేశారు. రాష్ట్రంలో జూన్ నెలలో పదోన్నతులు పొందిన ఉపాధ్యాయులతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శుక్రవారం ఎల్‌బీ స్టేడియంలో ప్రత్యేకంగా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ముఖ్యమంత్రితోపాటు బిసి సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి, తెలంగాణ జనసమితి రాష్ట్ర అధ్యక్షులు ప్రొఫెసర్ కోదండరామ్‌తోపాటు ఉపాధ్యాయ ఎమ్మెల్సీలు ఏ నర్సిరెడ్డి, కూర రఘోత్తమన రెడ్డి, ఏవీఎన్ రెడ్డితోపాటు ఉపాధ్యాయ సంఘాల నేతలు, పదోన్నతులు పొందిన ఉపాధ్యాయులు పాల్గొన్నారు. సమావేశంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం ఏర్పడిన తరువాత రాష్ట్ర ఏర్పాటు సందర్భంగా పొలిటికల్ జేఏసీ ఛైర్మన్‌గా ఉన్న ప్రొఫెసర్ కోదండరామ్, విద్యావేత్త చుక్కా రామయ్య లాంటి వారికి తగిన గౌరవం దక్కుతుందని భావించామని రేవంత్ రెడ్డి అన్నారు. కానీ రాష్ట్రం ఏర్పడిన తరువాత కోదండ రామ్‌ని, ఉపాధ్యాయ సంఘాలను ఏ రకంగా అవమానించారో చూశామన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన బడ్జెట్‌లో 7.3 శాతంతో రూ. 21వేల కోట్లను కేటాయించామన్నారు. అయితే వాస్తవంగా విద్యకి బడ్జెట్‌లో 10 శాతంతో రూ. 30వేల కోట్లను కేటాయించాలని భావించినప్పటికీ ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీల అమలులో భాగంగా వాటి అమలు నేపథ్యంలో విద్య శాఖకు 10 శాతం నిధులను కేటాయించలేకపోయామన్నారు. రేపటి తెలంగాణ భవిష్యత్ ఉపాధ్యాయుల చేతుల్లోనే ఉందని రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. రాష్ట్రంలోని 30వేల ప్రభుత్వ పాఠశాలల్లో 26 లక్షల మంది విద్యార్థులు చేరితో కేవలం 10వేల ప్రైవేటు పాఠశాలల్లో 33 లక్షల మంది విద్యార్థులు చేరారనితెలిపారు. దీని గురించి ఉపాధ్యాయులు ఆలోచించాలన్నారు. ప్రైవేటు పాఠశాలల్లో బాగా చదివిన వారు, అనుభవం ఉన్న వారు ఉపాధ్యాయులుగా ఉండరని.. కానీ ప్రైవేటు పాఠశాలల్లోనే విద్యార్థులు ఎందుకు ఎక్కువగా చేరుతున్నారనేది ఆలోచించాలన్నారు. ఎక్కడో లోపం జరుగుతుందని.. ప్రభుత్వం తరపున తమ వైపునుంచి కొంత లోపంఉండొచ్చన్నారు. పాఠశాలకి వచ్చే బాలికలు, మహిళా ఉపాధ్యాయులకి కనీసం టాయిలెట్లు కూడా లేకపోవడం కారణం కావొచ్చునిఅన్నారు. పారిశుద్య >>2



శుక్రవారం ఎల్‌బి స్టేడియంలో జరిగిన సమావేశంలో ప్రసంగిస్తున్న సిఎం రేవంత్

## మరో అంతర్జాతీయ క్రికెట్ స్టేడియం

### త్వరలో స్పోర్ట్స్ పాలసీ

**హైదరాబాద్, ఆగస్టు 2 ప్రభాతవార్త:** హైదరాబాద్‌లో మరో అంతర్జాతీయ క్రికెట్ స్టేడియం నిర్మిస్తామని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రకటించారు. శుక్రవారం శాసనసభలో సిఎం రేవంత్‌రెడ్డి మాట్లాడుతూ బేగరికంచలోని స్కిల్ యూనివర్సిటీకి సమీపంలో ఈ నిర్మాణం చేపడతామని పేర్కొన్నారు. దీనిపై బిసిసిఐతో ప్రాథమిక చర్చలు పూర్తిచేస్తామన్నారు. రాష్ట్రంలో క్రీడాకారులను అన్ని విధాలుగా ప్రోత్సహిస్తామని వెల్లడించారు. త్వరలో స్పోర్ట్స్ పాలసీని తీసుకుని వస్తామన్నారు. దీని కోసం హరియాణా విధానాన్ని పరిశీలిస్తున్నట్లు వెల్లడించారు. క్రీడల కోసం బడ్జెట్‌ను రూ.321 కోట్లు కేటాయించినట్లు పేర్కొన్నారు. యూసుఫ్‌గూడ, గచ్చిబౌలి, సరూర్‌నగర్ స్టేడియాల్లో క్రీడలు తగ్గాయన్నారు. ఎల్‌బి స్టేడియంలో క్రీడలు తగ్గి రాజకీయ కార్యకలాపాలు పెరిగాయన్నారు. రాష్ట్రానికి చెందిన క్రికెటర్ మహ్మద్ సిరాజ్‌కు గ్రూప్ 1 ఉద్యోగం ఇస్తున్నామన్నారు. బాక్సర్ నిఖత్ జరీన్‌కు ఆర్థిక సహాయంతో పాటు ఇంటి స్థలం కూడా కేటాయించినట్లు సిఎం వెల్లడించారు.

## అక్టోబర్‌లో గ్రూప్-1 ప్రిలిమ్స్

### వచ్చే జులైలో మెయిన్స్ నిర్వహణ

### నవంబర్‌లో గ్రూప్ 3, డిసెంబర్‌లో గ్రూప్-2

### జాబ్ కేలండర్ విడుదల చేసిన డిప్యూటీ సిఎం భట్టి

### పోస్టుల భర్తీ నోటిఫికేషన్‌లో వెల్లడి

**హైదరాబాద్, ఆగస్టు 2, ప్రభాతవార్త :** తెలంగాణ ప్రభుత్వం జాబ్ క్యాలెండర్‌ను విడుదల చేసింది. 2024-25 సంవత్సరానికి సంబంధించి ఏయే ఉద్యోగాలు ఎప్పుడు భర్తీ చేయాలనే విషయాలను క్యాలెండర్‌లో స్పష్టంగా పేర్కొన్నారు. శుక్రవారం అసెంబ్లీలో డిప్యూటీ సిఎం భట్టి విక్రమార్క ఈ జాబ్ క్యాలెండర్‌ను ప్రకటించారు. నోటిఫికేషన్ విడుదల చేసే నెల, పరీక్షలు ఎప్పుడు నిర్వహించాలనే వివరాలతో పాటు నియామకాలు నిర్వహించే ఏజెన్సీ, ఉద్యోగానికి కావాల్సిన అర్హతల గురించి అందులో పొందుపర్చారు. ఏ శాఖకు సంబంధించి ఎన్ని పోస్టులో భర్తీ చేస్తామో నోటిఫికేషన్‌లో వెల్లడిస్తామని స్పష్టం చేశారు. జాబ్ క్యాలెండర్ ప్రకారం టిజిపిఎస్సీ ఆధ్వర్యంలో అక్టోబర్‌లో గ్రూప్ 1 పరీక్షలు, డిసెంబర్‌లో గ్రూప్ 2 పరీక్షలు, నవంబరులో గ్రూప్ 3 పరీక్షలను నిర్వహించనున్నారు. రాష్ట్ర ప్రభుత్వం భర్తీ చేయనున్న శాఖల్లోని పోస్టులు, నోటిఫికేషన్ల వివరాలు ఈ విధంగా ఉన్నాయి..



- 2024 సెప్టెంబర్‌లో వైద్య, ఆరోగ్య కుటుంబ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ల్యాబ్ టెక్నీషియన్, నర్సింగ్ ఆఫీసర్ నియామకాల కోసం నోటిఫికేషన్ విడుదల. నవంబర్‌లో పరీక్షల నిర్వహణ.
- అక్టోబర్‌లో ట్రాన్స్‌కోలోని వివిధ ఇంజినీరింగ్ ఉద్యోగాల కోసం నోటిఫికేషన్ విడుదల..వచ్చే ఏడాది జనవరిలో యామక పరీక్షలు.
- నవంబర్‌లో టెట్ నోటిఫికేషన్ విడుదల. వచ్చే ఏడాది జనవరిలో పరీక్షలు.
- 2025 జనవరిలో వివిధ శాఖల్లో గెజిటెడ్ ఉద్యోగాల కోసం నోటిఫికేషన్ విడుదల. ఏప్రిల్‌లో పరీక్షల నిర్వహణ
- ఫిబ్రవరిలో డీఎస్సీ నోటిఫికేషన్ విడుదల. ఏప్రిల్‌లో పరీక్షలు నిర్వహిస్తారు.
- ఫిబ్రవరిలో ఫారెస్ట్ బీట్ ఆఫీసర్ ఉద్యోగాలకు నోటిఫికేషన్ విడుదల. మేలో పరీక్షలు
- జూలైలో గ్రూప్ 1 మెయిన్స్ పరీక్ష నిర్వహణ
- ఏప్రిల్‌లో ఎస్సై, పోలీస్ కానిస్టేబుల్ ఉద్యోగాల కోసం నోటిఫికేషన్ విడుదల చేసి ఆగస్టులో పరీక్షలు నిర్వహిస్తారు.
- జూన్‌లో డిగ్రీ కళాశాలల్లో అధ్యాపకులు, ఫిజికల్ డైరెక్టర్లు, లైబ్రేరియన్ పోస్టులకు నోటిఫికేషన్ విడుదల...సెప్టెంబర్‌లో పరీక్షల నిర్వహణ
- మేలో మరోసారి గ్రూప్ 2 నోటిఫికేషన్ విడుదల. అక్టోబర్‌లో పరీక్షల నిర్వహణ.
- జూలైలో గ్రూప్ 3 నోటిఫికేషన్. నవంబర్‌లో పరీక్షల నిర్వహణ
- జులైలో సింగరేణిలో పలు ఉద్యోగాల కోసం నోటిఫికేషన్ విడుదల. నవంబర్‌లో పరీక్షల నిర్వహణ

## అసెంబ్లీ నిరవధిక వాయిదా

### 9 రోజులు సాగిన సభ

ఒక తీర్మానం, 5 బిల్లులకు ఆమోదం

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి,హైదరాబాద్,ఆగస్టు2:** తెలంగాణ అసెంబ్లీ సమావేశాలు నిరవధికంగా వాయిదా పడ్డాయి. తొమ్మిది రోజుల పాటు అనేక విషయాలపై సభలో వాడివేడీ చర్చ జరిగింది. ఈ సమావేశాల్లో కేంద్ర బడ్జెట్ ప్రతిపాదనలను సవరించాలని కేంద్రాన్ని కోరుతూ ప్రభుత్వ తీర్మానం అమోదం పొందింది. ఐదు బిల్లులకు ఆమోదం లభించింది. రెండు స్వల్పకాలిక చర్చలు జరిగాయి. 3 మోషన్స్‌పై చర్చజరిగినట్లు స్పీకర్ ప్రసాద్‌కుమార్ తెలిపారు. అసెంబ్లీలో ఒక ప్రభుత్వ ప్రకటన చేసినట్లు తెలిపారు.
32 ప్రశ్నలపై సుదీర్ఘంగా చర్చ, ప్రభుత్వం సమాధానం ఇచ్చిందని, 8 ప్రశ్నలకు సమాధానం రాలేదని స్పీకర్ తెలిపారు. 65 గంటల 33 నిమిషాల పాటు నిర్వహించగా, రెండు ప్రశ్నలపై స్వల్పకాలిక చర్చ చేశారు. జులై 23 నుంచి ఆగస్టు 2 వరకు అసెంబ్లీ సమావేశాలు జరిగాయి. జీరో అవర్‌లో ఎమ్మెల్యేలు అడిగిన ప్రశ్నలకు మంత్రులు సమాధానాలు పంపనున్నారు. >>2



## తెలుగు వర్సిటీకి సురవరం పేరు

-సిఎం రేవంత్ రెడ్డి

### స్వాగతిస్తున్నామన్న కెటిఆర్

*తెలుగు యూనివర్సిటీకి సురవరం ప్రతాపరెడ్డి పేరు పెట్టడానికి ఎలాంటి అభ్యంతరం లేదని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రకటించారు. నాంపల్లిలోని పొట్టి శ్రీరాములు తెలుగు యూనివర్సిటీకి సురవరం ప్రతాపరెడ్డి పేరు పెట్టాలని గత ప్రభుత్వంలో కెసిఆర్ నిర్ణయం తీసుకొన్నారని సిరిసిల్ల ఎమ్మెల్యే కెటిఆర్ గుర్తుచేసుకుంటూ ఆయన పేరు విశ్వవిద్యాలయానికి పెట్టడాన్ని ఆహ్వానిస్తున్నామని అన్నారు.* -'6'లో



శుక్రవారం నాగార్జునసాగర్ ఎడమ కాల్వ వద్ద జలహారతి ఇస్తున్న మంత్రులు ఉత్తమ్, కోమటిరెడ్డి తదితరులు

## తోలు తీస్తా.. మూసొక్కండి

### అసెంబ్లీలో ఇదీ 'దానం' ధోరణి!

తీవ్ర పదజాలంతో విమర్శలు, బిఆర్ఎస్ వాకౌట్

పరిశీలించి రికార్డుల నుంచి తొలగిస్తానన్న స్పీకర్

**హైదరాబాద్, ఆగస్టు 2, ప్రభాతవార్త :** తెలంగాణ అసెంబ్లీలో ఎమ్మెల్యే దానం నాగేందర్ చేసిన వ్యాఖ్యలు కాక పుట్టించాయి. ఆయన బిఆర్ఎస్ సభ్యులను ఉద్దేశించి తీవ్రమైన పదజాలంతో చేసిన విమర్శలతో అసెంబ్లీలో ఒక్కసారిగా తీవ్ర గందరగోళ వాతావరణం నెలకొంది. శుక్రవారం అసెంబ్లీలో హైదరాబాద్ మెట్రో సిటీ అభివృద్ధిపై స్వల్ప కాలిక చర్చ సందర్భంగా దానం ప్రసంగిస్తున్న సమయంలో బిఆర్ఎస్ సభ్యులు ఒక్కసారిగా ఆయన ప్రసంగానికి అడ్డు తగిలారు. దీంతో తీవ్ర ఆగ్రహానికి గురైన దానం ఏయ్ నోరు మూస్కొరి, ఒక్కణ్నిగూడ బయట తిరగనియ్య అంటూ బిఆర్ఎస్ సభ్య >>2



శుక్రవారం అసెంబ్లీలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే దానం నాగేందర్

## ఇక అర్ధరాత్రి దాకా హోటళ్లు, దుకాణాలు

**హైదరాబాద్, ఆగస్టు 2, ప్రభాతవార్త:** జంట నగరాలలో హోటళ్లు, దుకాణాలకు సిఎం రేవంత్ రెడ్డి గుడ్ న్యూస్ చెప్పారు. శుక్రవారం నాడు అసెంబ్లీ సాక్షిగా సిఎం రేవంత్ హోటళ్లు, దుకాణాలు అర్ధరాత్రి ఒంటి గంట వరకు తెరిచి వుంచేందుకు అనుమతిస్తున్నట్లు ప్రకటించారు. దీనిపై త్వరలోనే ట్రై కమిషనరేట్ల పోలీసు కమిషనర్లతో తాను సమావేశమై తగిన ఆదేశాలు ఇస్తామని తెలిపారు. అయితే మద్యం దుకాణాలు, బార్ అండ్ రెస్టారెంట్లు మాత్రం ఇప్పుడున్నట్లుగా రాత్రి 11 గంటలకే మూసివేయాల్సి వుంటుందని సిఎం తెలిపారు. రాత్రి వేళ్లలో జంటనగరాలలో విహరించేవారి సంఖ్య పెరుగుతుండడంతో వారికోసం హోటళ్లు, దుకాణాలకు మాత్రమే ప్రత్యేకంగా ఒంటి గంట వరకు అనుమతిస్తున్నట్లు సిఎం తెలిపారు.

## యేటా 6 లక్షల ఎకరాల కొత్త ఆయకట్టు

### ఎడమ కాల్వకు సాగర్‌నీటిని విడుదల చేసిన మంత్రులు ఉత్తమ్, కోమటిరెడ్డి

రాష్ట్రంలో 35లక్షల ఎకరాల కొత్త ఆయకట్టుకు నీరందించడమే లక్ష్యం: మంత్రి ఉత్తమ్

**హాలియా, ప్రభాతవార్త, ఆగస్టు 2:** రాష్ట్రంలో ఇరిగేషన్ ప్రాజెక్టులకు అత్యంత ప్రాధాన్యత ఇచ్చి ప్రతి సంవత్సరం ఆరు నుండి అరున్నర లక్షల ఎకరాల కొత్త అయకట్టు కల్పించాలని రాష్ట్ర ప్రభుత్వం సంకల్పంతో ఉందని రాష్ట్ర నీటిపారుదల, పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి అన్నారు. రాష్ట్ర రోడ్డు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డితో కలిసి శుక్రవారం అయన నల్లగొండ జిల్లా నాగార్జునసాగర్ ప్రాజెక్టు ఎడమ కాల్వకు సాగు నీటిని విడుదల చేశారు. అక్కడే కృష్ణా జలాలకు సారే సమర్పించారు.
లోలెవల్ కెనాల్ దగ్గర పూజలు నిర్వహించిన అనంతరం సాగర్ విజయవిహార్ వద్ద ఏర్పాటు చేసిన సమావేశంలో మంత్రి మాట్లాడుతూ తమ ప్రభుత్వ హయాంలో రాష్ట్రంలో 30 నుండి 35 లక్షల ఎకరాల కొత్త అయకట్టుకు సాగు నీరు అందించాలన్నదే లక్ష్యమని తెలిపారు. దశాబ్ద కాలంలో సాగర్ ప్రాజెక్టుకు ఇంత త్వరగా సాగునీటిని విడుదల చేసింది తామేనని అన్నారు. పూర్తి సామర్థ్యంతో నీటిని వదిలిపెట్టడం జరిగిందని దారిపొడవున సాగునీటికి, అదే >>2

## ధరణి పేరుతో దగా..

### అసైన్డ్ భూములు అన్యాక్రాంతం

భూ వివాదాల పరిష్కారానికి ట్రిబ్యునల్ ఏర్పాటు: మంత్రి పొంగులేటి



శుక్రవారం అసెంబ్లీలో మాట్లాడుతున్న మంత్రి పొంగులేటి

**హైదరాబాద్,ఆగస్టు2,ప్రభాతవార్త:** దృతరాష్ట్రుడి కౌగిలో పదేళ్ల తెలంగాణ నలిగిపోయిందని ధరణితో సామాన్యుడు ఇబ్బందులు పడుతున్నారని సింగపూర్ కంపెనీకి మన భూముల వివరాలు అందించి అసైన్డ్‌భూములు దళిత గిరిజన వర్గాలవి లాక్కొని అన్యాక్రాంతం చేయడానికి ఆ పోర్టల్ ఉపయోగించారని రెవెన్యూమంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఆరోపించారు. శుక్రవారం అసెంబ్లీలో భూసంస్కరణలు ధరణిపై లఘుచర్చను ఆయన ప్రారంభిస్తూ సర్వం నాకే తెలుసని ఎవరు చెప్పినా వినని ఓ పెద్దాయన, ఆయన అనుచరగణంగా ఉండే అధికారి గదిలో కూర్చొని తీసుకొచ్చిందే ధరణి పోర్టల్ అని ఆయన ఆవేదన చెందారు.
పేదోళ్ల ఆస్తులను కొల్లగొట్టారని, మాయదారి పోర్టల్‌లో భూములు మాయం చేశారని ఆయన విమర్శించారు. ప్రతి ఊరిలో సామాన్యుడు భూ సమస్యతో ఇబ్బందిపడుతున్నారని దుయ్యబట్టారు. 2020 అక్టోబర్‌లో తీసుకొచ్చిన ధరణి పోర్టల్ లోపభూయిష్టంగా ఉండటంతో అది పేదలకు శాపంగా మారిందనిఅన్నారు. ధరణి భూ సమస్యల పరిష్కారంకు అధికారుల చుట్టూ తిరుగుతున్నా పరిష్కారం గుండుసున్నా అయ్యిందని ఆయన ఆవేదన చెందారు. అపర మేధావి ఇద్దరు కూర్చొని చేయడం వల్లే తెలంగాణ రైతాంగం కష్టాలు అనుభవిస్తున్నారని అన్నారు.
ఈ చట్టం ద్వారా ఎంతో మందికి నష్టం కలిగిందని సమాజ ప్రగతిని నిర్దేశించే వారి సలహాలు కూడా స్వీకరించలేదని ఆయన ఆరోపించారు. దానితో శూన్యప్రగతి చేకూరిందని దుయ్యబట్టారు. ప్రతిగ్రామంలో ధరణి బాధితులు వేలల్లో ఉన్నారనని ఆర్వోఆర్ 2020 ద్వారా తీసుకొచ్చిన ధరణి పోర్టల్ ఐఎల్ఎఫ్ఎస్ అనే కంపెనీకి అప్పగించారని అది తరువాత టెర్రాసిస్ కంపెనీగా మారింది. దివాళా తీసిన కంపెనీకి 2.50 కోట్ల వివరాలు అప్పగించారని ఆయన >>2



శుక్రవారం స్పీకర్ ఓంబిర్లాను కలుసుకున్న పలువురు మంత్రులు, ఎంపీలు, జడ్జిలు

# ధరణి పేరుతో దగా..

>> అన్నారు. డిఫాల్ట్ కంపెనీ అని తెలిసినా వారి తొత్తులకు భూములు అప్పగించడానికి ఇలా చేశారని ఆరోపించారు. రావణాసురుడికి పది తలలు ఉన్నట్లు ధరణికి 33 తలలతో కూడిన మాడ్యుల్స్ ఉన్నాయని ఆయన విమర్శించారు. సామాన్యుడి ఆస్తులు కనపడకుండా చేశారని ఒక సర్వేలో కొంత భాగం వివాదం ఉంటే ఆ మొత్తం విస్తీర్ణంను నిషేధిత జాబితాలో పెట్టడం ద్వారా లక్షల మందిని రైతులను భూ ఆసాములను ఇబ్బంది పెట్టారని అన్నారు. మాయదారి పోర్టల్ ద్వారా మాయమైన ఆస్తులను తిరిగి పేదలకు ఇస్తామనిప్రకటించారు. పేదల ఆస్తులు దొరల పేరుమీదికి మారాయన్నారు. సాదాబైనామాలను కూడా రిజిస్ట్రేషన్ చేస్తామని తెలిపి రెండులక్షల దరఖాస్తులు వచ్చాయని ధరణి వచ్చాక వాటి సంఖ్య ఏడులక్షలకు పెరిగిందని ఆయన తెలిపారు. గ్రామస్థాయిలో రెవెన్యూ ప్రతినిధిలేకుండా చేశారని అసలు గ్రామంలో రెవెన్యూ ఉద్యోగి ఉండాలా వద్దా అని ఆయన ప్రశ్నించారు. వీఆర్వో వ్యవస్థలేకుండా చేశారని దుయ్యబట్టారు. సామాన్యులకు సమస్యగా మారిన ధరణిని బంగాళాఖాతంలో కల్పేస్తాం. రేవంత్‌రెడ్డి భట్టివిక్రమార్క చేపట్టిన పాదయాత్రలో భూసమస్యలే ఎక్కవగా రైతుల నుంచి పరిష్కారం కోసం విన్నపాలుగా వచ్చాయని ఆయన వివరించారు. అందుకే ధరణి సమస్యలను అధ్యయనం చేయడానికి కమిటీ వేశాం. ఇప్పటికే రంగారెడ్డి జిల్లా యాచారంలో 10 గ్రామాల్లో స్టడీ పూర్తి అయింది. నల్లగొండ జిల్లా తిరుమలగిరిలో స్టడీ చేస్తున్నాం మరో 15రోజుల్లో రిపోర్టు వస్తుందని అన్నారు. ధరణి పోర్టల్ సరిచేసేందుకు సమగ్ర భూ పరిపాలనకు కొత్త చట్టాన్ని రూపొందిస్తున్నామని అన్నారు. ధరణి కారణంగా 18లక్షల ఎకరాల భూములు గల్లంతైనాయని ఆయన తెలిపారు. ధరణి సంస్కరణకు డ్రాఫ్ట్ షెడ్యూల్ తయారు చేసి చర్చకు వెబ్‌లో పెట్టామని మేం సీక్రెట్‌గా ఏదీ చేయమని ప్రజలు అభిప్రాయాలకు అనుగుణంగా మార్పులు భూవివాదాలు పరిష్కరించేలా చేస్తామని తెలిపారు. తెలంగాణ భూవివాదాల ట్రిబ్యున్ కూడా వేస్తామని తెలిపారు. వచ్చే శాసనసభలో కొత్త చట్టాన్ని అమల్లోకి తీసుకొస్తామని ఆయన అన్నారు. ప్రజల నుంచి అభిప్రాయాలు తీసుకొన్నా తరువాతే అమల్లోకి తీసుకొస్తామని కాంగ్రెస్ హయంలో చేపట్టిన భూసంస్కరణల చేస్తామని ఆయన తెలిపారు. కాస్రా పహాణి ఇప్పటికీ ప్రామాణికంగా ఉందని నైజాం కాలం నుంచి వచ్చిన భూరికార్డుల ప్రక్షాళన చేసిన విధానం వివరించారు. ఎమ్మెల్యే పల్లారాజేశ్వర్‌రెడ్డికి శ్రీనివాస్‌రెడ్డి సమాధానం ఇస్తూ గత ముఖ్యమంత్రి పదమూడు పదిహేను గంటలు సమావేశాలు నిర్వహించినా భూముల విషయంలో ఆయన ఒక్కడే 12గంటలు మాట్లాడేది ఎవరినైనా మాట్లాడనిచ్చారా అని నిలదీశారు.

## పురపాలక శాఖ పనులపై కాగ్ తీవ్ర అభ్యంతరం

**హైదరాబాద్, ఆగస్టు 2 ప్రభాతవార్త:** పురపాలక శాఖలో జరుగుతున్న అభివృద్ధి పనులపై కాగ్ తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేసింది. 2019-20 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన ఆడిట్ చేస్తే 653 ఆడిట్ అభ్యంతరాలు వ్యక్తం చేసింది. వీటి మొత్తం రూ.41,166.31లక్షలుగా పేర్కొంది. బకాయిలు వసూలు చేయకపోవడం, అడ్వాన్సుల సర్దుబాటు, దుర్వినియోగం, వృధా, అధిక గ్రాంటలు తదితర వాటి విషయాల్లో తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేసింది. 42.28శాతం నిబంధనలు ఉల్లంఘించినట్లు కాగ్ తన నివేదికలో పేర్కొనగా, 22.94శాతం రికార్డులే సమర్పించలేదని పేర్కొంది. నిజామాబాద్ మున్సిపల్ కార్పోరేషన్ పరిధిలో ఆస్తిపన్ను సేకరించారు. కానీ వసూలు చేసిన మొత్తం జమ చేయలేదని ఈ మొత్తం రూ.49,20,260 ఉందని కాగ్ పేర్కొంది. దాదాపు 38 మంది బిల్‌కలెక్టర్లు వసూలు చేసినట్లు గుర్తించారు. కానీ ట్రెజరీ బుక్‌లో వసూలు చేసిన మొత్తం కనిపించలేదని కాగ్ పేర్కొంది.


THE GOVERNMENT OF BODOLAND
Results of 02/08/2024
M.R.P. ₹.2/-

SINGAM SERIES Dr No:5
1st Prize Rs.100000/- 670017
2nd Prize Rs.7000/- 54603
3rd Prize Rs.3500/-
25609 36372 38339 41532 44119
54570 54954 66699 84562 99572
4th Prize Rs.200/-
1095 1169 1182 1442 1722
2411 5280 5410 8464 9829
5th Prize Rs.100/-
0950 2574 3379 3656 4205
5830 7314 8160 9579 9773
6th Prize Rs.50/-
0156 2312 4424 5692 7295 8583
0310 2334 4456 5786 7297 8594
0315 2618 4664 5861 7540 8689
0411 2715 4856 5971 7696 8750
0638 2815 4885 6052 7774 8854
0719 2817 4934 6139 7833 8909
0780 2995 5045 6215 7841 8967
0790 3195 5101 6385 7941 9143
0870 3400 5127 6450 8149 9227
0946 3508 5240 6466 8170 9302
0973 3600 5322 6547 8239 9461
0975 3631 5440 6572 8245 9509
1035 3652 5451 6741 8257 9700
1330 3660 5619 6760 8288 9732
1347 3851 5650 7023 8289 9963
1516 4237 5667 7039 8299
1783 4291 5679 7205 8549

KUIL SERIES Dr No:5
1st Prize Rs.100000/- 060411
2nd Prize Rs.7000/- 23571
3rd Prize Rs.3500/-
20882 27932 45643 46978 57752
60529 87221 87364 97111 97244
4th Prize Rs.200/-
0263 0359 0673 1409 3181
6561 6648 6699 6915 8182
5th Prize Rs.100/-
0327 1434 2235 3309 3927
5616 5626 7059 8292 8654
6th Prize Rs.50/-
0107 1414 3241 4759 7074 8481
0232 1651 3261 5089 7223 8505
0257 1736 3283 5097 7359 8617
0295 2057 3374 5101 7531 8692
0469 2183 3430 5108 7650 8702
0511 2333 3703 5109 7694 8769
0627 2352 3734 5201 7756 8802
0741 2405 3775 5375 7759 8986
0767 2421 3866 5476 7934 9038
0852 2472 4075 5534 7946 9215
0895 2578 4156 5606 7957 9646
0930 2592 4242 5647 8116 9670
1009 2897 4477 6004 8160 9678
1042 3020 4479 6157 8221 9789
1147 3098 4528 6357 8461 9973
1252 3188 4714 6836 8466
1383 3225 4744 6956 8471

ROSA SERIES Dr No:5
1st Prize Rs.100000/- 619830
2nd Prize Rs.7000/- 29803
3rd Prize Rs.3500/-
11934 17348 19350 21304 26610
30123 63157 73422 91664 93616
4th Prize Rs.200/-
0472 1981 2558 4644 5216
6322 6388 7484 8256 9298
5th Prize Rs.100/-
0080 0260 2062 3316 4569
6458 6824 7755 9213 9290
6th Prize Rs.50/-
0108 1537 2910 4516 6636 8088
0156 1569 2972 4518 6878 8136
0221 1611 3007 4543 6891 8346
0403 1847 3456 4608 7095 8382
0430 1866 3489 5052 7194 8773
0449 1923 3513 5141 7209 8815
0507 1967 3550 5142 7436 8970
0514 2061 3563 5212 7453 9160
0562 2118 3583 5231 7552 9172
0730 2386 3591 5261 7601 9301
0736 2555 3594 5766 7613 9412
0882 2606 3814 6150 7743 9504
1017 2618 3842 6257 7745 9628
1127 2659 4093 6305 7790 9667
1271 2736 4155 6383 7970 9827
1498 2809 4304 6392 8009
1499 2830 4333 6632 8085

DEAR SERIES Dr No:5
1st Prize Rs.100000/- 328412
2nd Prize Rs.7000/- 99060
3rd Prize Rs.3500/-
04120 04257 16186 21790 40956
49990 51572 56735 61314 63783
4th Prize Rs.200/-
0033 0545 1460 2441 2845
3299 4676 4734 4967 8494
5th Prize Rs.100/-
0157 2119 3027 3757 4145
5964 7604 8141 8674 9857
6th Prize Rs.50/-
0012 1394 3310 4274 6216 8559
0180 1740 3350 4327 6487 8671
0192 1891 3352 4337 6577 8730
0480 1915 3414 4457 6640 9006
0490 1963 3515 4871 6761 9044
0510 2047 3559 4904 6889 9212
0532 2071 3574 5132 6904 9499
0559 2168 3641 5150 7294 9565
0855 2381 3702 5161 7358 9577
0904 2445 3722 5417 7605 9588
0912 2653 3761 5685 7824 9621
1049 2899 3776 5713 7825 9753
1201 2970 3931 5790 8131 9769
1254 3055 3974 5803 8449 9789
1256 3109 3987 5982 8478 9945
1290 3165 4008 6046 8484
1353 3297 4044 6141 8548

THANGAM SERIES Dr No:5
1st Prize Rs.100000/- 923819
2nd Prize Rs.7000/- 48797
3rd Prize Rs.3500/-
17187 25979 26580 36405 54766
59561 72070 87015 88387 93228
4th Prize Rs.200/-
0231 1660 3456 3771 4347
4361 7080 7263 8114 9153
5th Prize Rs.100/-
1525 2278 3909 4324 5364
5965 6744 7788 8345 9316

NALLANERAM SERIES Dr No:5
1st Prize Rs.100000/- 493658
2nd Prize Rs.7000/- 30834
3rd Prize Rs.3500/-
03792 13107 21869 28501 31601
71599 83321 84885 87318 92124
4th Prize Rs.200/-
0100 1408 2482 2772 4046
4146 5424 6723 9097 9404
5th Prize Rs.100/-
0006 2990 4933 5145 5364
5454 6201 8113 9243 9732

THE GOVERNMENT OF BODOLAND
Results of 02/08/2024
M.R.P. ₹.2/-

KUMARAN SERIES Dr No:5
1st Prize Rs.100000/- 728952
2nd Prize Rs.7000/- 07470
3rd Prize Rs.3500/-
15411 18282 19325 42167 46456
47711 53179 54674 57888 70164
4th Prize Rs.200/-
0373 0741 2440 3335 3969
4321 4679 5475 5943 8914
5th Prize Rs.100/-
0236 1699 3046 3308 3686
3771 5087 5145 6104 8887
6th Prize Rs.50/-
0085 1627 2774 4300 6533 8372
0089 1643 2797 4426 6553 8654
0447 1650 2832 4466 6789 8687
0537 1881 2945 4734 6939 8701
0668 1926 2989 4784 7116 8747
0706 1977 2992 4881 7319 9063
0723 2203 3058 5207 7323 9100
0816 2231 3440 5364 7608 9177
0831 2344 3446 5469 7917 9293
0885 2381 3545 5623 7973 9373
0896 2393 3606 5749 8002 9404
1040 2571 3738 6063 8003 9675
1112 2623 3808 6164 8118 9764
1224 2629 3847 6182 8189 9902
1244 2685 3915 6184 8233 9936
1388 2687 3971 6290 8286
1434 2750 4279 6412 8330

VISHNU SERIES Dr No:5
1st Prize Rs.100000/- 136701
2nd Prize Rs.7000/- 08693
3rd Prize Rs.3500/-
25022 44897 68405 71638 73996
74578 86784 92501 93185 96888
4th Prize Rs.200/-
1375 1746 2927 4881 6116
6393 6944 7052 8710 8888
5th Prize Rs.100/-
0207 0287 0376 1494 4271
4669 4715 5694 5794 9790
6th Prize Rs.50/-
0025 1625 3411 5282 7239 8918
0156 1631 3454 5963 7382 8999
0208 2099 3483 6063 7583 9091
0226 2131 3527 6236 7662 9387
0329 2172 3864 6306 7721 9515
0360 2186 4119 6348 7735 9573
0454 2430 4155 6416 7760 9601
0472 2597 4241 6432 7785 9637
0566 2891 4249 6474 8041 9638
0835 2919 4499 6565 8156 9772
0855 2951 4541 6815 8307 9781
0877 3036 4552 7069 8376 9920
0966 3267 4764 7083 8406 9927
1116 3268 4919 7119 8426 9948
1181 3280 5177 7136 8517 9998
1396 3317 5184 7178 8750
1489 3386 5235 7208 8867

SWARNALAXMI SERIES Dr No:5
1st Prize Rs.100000/- 638109
2nd Prize Rs.7000/- 84710
3rd Prize Rs.3500/-
16424 27501 38566 49195 49370
51235 51806 62840 73935 95996
4th Prize Rs.200/-
0941 1224 1693 2278 3070
3648 5394 8360 9304 9863
5th Prize Rs.100/-
0170 0338 0626 1826 2400
3394 3816 4066 4109 5240
6th Prize Rs.50/-
0056 2459 4234 5232 6322 9077
0070 2639 4457 5290 6498 9101
0518 2686 4495 5291 6843 9200
0529 2748 4591 5460 6893 9221
1198 2767 4596 5557 6928 9227
1199 2878 4634 5626 6939 9340
1284 2901 4656 5689 7134 9379
1403 3043 4746 5784 7196 9411
1576 3186 4755 5855 7458 9431
1625 3223 4881 5953 7617 9563
1710 3575 4882 5975 7747 9621
1756 3609 4894 6074 8124 9674
2064 3737 5006 6087 8414 9828
2070 3756 5017 6112 8454 9831
2077 3786 5045 6198 8515 9859
2093 3843 5191 6254 8780
2238 3925 5216 6294 8954

LION SERIES Dr No:5
1st Prize Rs.100000/- 859914
2nd Prize Rs.7000/- 72229
3rd Prize Rs.3500/-
15101 26282 26841 37160 37979
48970 61290 83127 83988 94593
4th Prize Rs.200/-
0227 0623 1085 4986 5298
6679 6877 8888 9005 9698
5th Prize Rs.100/-
0046 0290 0567 2286 2400
4161 4270 7073 8292 8966
6th Prize Rs.50/-
0075 2025 3620 5440 6871 8058
0082 2041 3732 5528 6939 8228
0455 2043 3733 5782 6971 8394
0714 2088 3896 5784 7009 8401
0748 2152 3919 5807 7230 8487
0754 2192 3943 6066 7235 8530
0797 2203 4154 6189 7518 8579
0803 2289 4264 6197 7587 8655
0874 2449 4394 6243 7604 8704
1108 2548 4509 6335 7691 8793
1213 2564 4652 6431 7704 9264
1505 2793 4764 6585 7711 9268
1580 2820 4879 6593 7892 9456
1595 2929 4924 6601 7900 9678
1715 3077 5204 6649 7910 9889
1749 3080 5244 6681 7912
1796 3272 5280 6829 7967

6th Prize Rs.50/-
0027 1135 3023 4562 6122 8116
0037 1140 3076 4691 6197 8289
0099 1176 3123 4697 6244 8507
0129 1254 3243 4707 6616 8549
0328 1287 3306 4790 6787 8622
0331 1501 3322 5172 6812 8775
0416 1620 3492 5204 6886 9020
0597 1682 3585 5256 7086 9311
0623 2088 3686 5335 7191 9527
0660 2246 3736 5392 7212 9707
0666 2426 3750 5633 7317 9710
0764 2565 4170 5682 7338 9715
0872 2622 4181 5835 7657 9815
0882 2644 4236 5891 7773 9959
0965 2776 4312 5917 7904 9974
0976 2777 4456 5942 7993
1068 2955 4550 6046 8054

6th Prize Rs.50/-
0065 1828 3437 4888 6483 8970
0187 1992 3752 5026 6571 9067
0307 2079 3818 5163 6592 9126
0558 2148 3840 5232 6862 9222
0615 2169 3963 5376 6879 9374
0866 2313 4014 5396 7027 9436
1077 2348 4089 5435 7097 9438
1106 2454 4110 5472 7180 9464
1300 2455 4126 5558 7984 9605
1333 2646 4234 5814 8130 9615
1356 2712 4299 6039 8221 9657
1376 2803 4373 6042 8222 9664
1560 2844 4442 6102 8428 9851
1592 2899 4612 6215 8562 9956
1617 2906 4672 6327 8589 9967
1676 2932 4812 6369 8808
1708 3254 4833 6383 8834


# బ్రాండ్ అంబాసిడర్లు

>> కార్మికులు లేకపోవడం కూడా కారణం కావొచ్చన్నారు. ఉపాధ్యాయులకి ప్రమోషన్లు ఇవ్వాలని అనుకున్నప్పుడు తనను చాలా మంది భయపెట్టారని.. అయినప్పటికీ 20 సంవత్సరాల ప్రమోషన్ల సమస్యను పరిష్కరించి ఉపాధ్యాయులకి పదోన్నతులు కల్పించామని రేవంత్ రెడ్డి తెలిపారు. 30వేల మంది పదోన్నతులు పొందగా.. మరో 30వేల మందికి బదలీలను చేపట్టినట్టు తెలిపారు. ఉపాధ్యాయులు ఎదుర్కొంటున్న సమస్యలను తన దృష్టికి తీసుకొస్తే పరిష్కరిస్తామని తెలిపారు. రెండు రోజుల క్రితం అసెంబ్లీలో ఒకాయన తన చదువుపై మాట్లాడుతూ ఆయన గుంటూరులో, పూనేలో, అమెరికాలో చదువుకున్నానని చెప్పారని.. కానీ తాను మాత్రం మొత్తం ప్రభుత్వ విద్యా సంస్థల్లోనే చదివానని.. తనకు ప్రభుత్వ విద్యా సంస్థలపై నమ్మకం ఉండటం వల్లనే తాను ప్రభుత్వ విద్యాసంస్థల్లోనే చదువుకున్నానని రేవంత్ రెడ్డి తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల్లో 2 లక్షల మంది విద్యార్థులు తగ్గారని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రభుత్వ స్కూల్స్‌కి వెళ్లడం ఆత్మగౌరవంగా భావించేలా ఉపాధ్యాయులు చర్యలు తీసుకోవాలన్నారు. రాష్ట్రంలోని ప్రభుత్వ పాఠశాలల్లో పారిశుధ్య కార్మికులను నియమించడంకోసం రూ. 78 కోట్లను కేటాయించామన్నారు. అలాగే రాష్ట్రంలో ఉన్న 30వేల పాఠశాలలకి ఉచిత విద్యుత్ ఇచ్చేలా ఆదేశాలను ఇచ్చినట్టు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలిపారు. తెలంగాణ పునర్నిర్మాణం ఉపాధ్యాయుల చేతుల్లోనే ఉందన్నారు. తెలంగాణ బలపడితేనే ప్రపంచంతో పోటీపడతామన్నారు. ఢిల్లీలో కేజ్రీవాల్ మూడుసార్లు గెలవడానికి బస్తీల్లో పాఠశాలలను మెరుగుపరచడం వల్లనేనని.. తెలంగాణలో తాను రెండోసారి ముఖ్యమంత్రి కావాలన్నా.. ప్రజా ప్రభుత్వం రావాలన్నా ఉపాధ్యాయులుగా మీరు పేదలకి నాణ్యమైన చదువు చెప్పాలని రేవంత్ రెడ్డి సూచించారు. రాష్ట్రంలో విద్యార్థులు గంజాయికి బానిసలుగా మారుతున్నారని.. ఇది చాలా బాధ కలిగించిందని.. కేవలం కార్పొరేట్, ఇంటర్నేషనల్ స్కూల్ విద్యార్థులే కాకుండా..ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు కూడా ఉన్నారని రేవంత్ రెడ్డి ఆందోళన వ్యక్తం చేశారు.

గంజాయిని నియంత్రించడానికి గట్టి చర్యలు తీసుకుంటున్నానని.. సెలబ్రిటీలను సైతం వదిలి పెట్టడం లేదని.. ఎవరు నిందితులుగా ఉన్న వారిపై కఠిన చర్యలు తీసుకుంటున్నామన్నారు. త్వరలో రాష్ట్రంలో కొత్త క్రీడా విధానం తీసుకురానున్నామని రేవంత్‌రెడ్డి తెలిపారు. రాష్ట్రంలో స్కిల్ యూనివర్సిటీని తీసుకురానున్నామని.. గురువారం యూనివర్సిటీ ఏర్పాటుకి శంఖుస్థాపన చేసినట్టు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలిపారు. రాష్ట్రంలోని 65 ఐటీఐలను అడ్వాన్స్‌డ్ ట్రెయినింగ్ సెంటర్లు(ఏటీసీ)గా టీసీఎస్ సహకారంతో అభివృద్ధి చేస్తున్నట్టుతెలిపారు. రాష్ట్రంలో ప్రభుత్వ, పంచాయతీరాజ్ మరియు గురుకుల పాఠశాలల్లోన పని చేస్తున్న 30వేలమంది ఉపాధ్యాయులకి పదోన్నతులు కల్పించి.. మిగిలినవిద్యారంగ సమస్య లన్నీ త్వరలోనే పరిష్కరిస్తానని హామీ ఇచ్చిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి పీఆర్‌టీయూ టీఎస్ రాష్ట్ర అధ్యక్షులు పి శ్రీపాల్ రెడ్డి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బీరెల్లి కమలాకర్ రావు కృతజ్ఞతలు తెలిపారు. అన్ని పాఠశాలల్లో పారిశుద్య కార్మికులను నియమిస్తున్నట్టు ప్రకటించడం, పాఠశాలలన్నింటికీ ఉచిత విద్యుత్‌ను అందిస్తామని ప్రకటించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు.

## కొత్త ఆయకట్టు

>> విధంగా తాగునీటికి చెరువులు నింపుకునేందుకు ఉపయోగపడుతుందన్నారు. గత ప్రభుత్వం అనాలోచిత విధానం వల్ల పది సంవత్సరాలుగా నీటిపారుదల శాఖ అస్థవ్యస్థంగా మారిందన్నారు. లక్ష 80వేల కోట్లు ఖర్చు చేసి నామమాత్ర అయకట్టుకు సాగునీరిచ్చారని, కాళేశ్వరీ, పాలమూరు రంగారెడ్డి ద్వారా సైతం సాగునీరు ఇవ్వలేదని తెలిపారు. మెడిగడ్డ డ్యామ్ బ్యారేజ్ నాసిరకం పనులతో నాణ్యతతో నిర్వహణ సైతం లోపభూయిష్టంగా ఉందన్నారు. ఉమ్మడి నల్లగొండ జిల్లాలోని పెండింగ్ ప్రాజెక్టులన్నింటిని పూర్తి చేస్తామని ముఖ్యంగా ఎస్ఎల్‌బిసి, డిండి, బ్రాహ్మణ వెల్లెముల, పిల్లాయిపల్లి వంటి ప్రాజెక్టులన్నింటిని పూర్తి చేస్తామని అయన తెలిపారు. నల్లగొండ మిర్యాలగూడ తదితర అన్ని నియోజకవర్గాలలో కొత్త ప్రాజెక్టులతో పాటు పాత ప్రాజెక్టులను పూర్తి చేస్తామని అయన తెలిపారు. ఎస్ఎల్‌బిసి, బ్రాహ్మణ వెల్లేముల ప్రాజెక్టులకు అత్యంత ప్రాధాన్యత ఇచ్చియుద్ద ప్రాతిపదికన పూర్తి చేసేందుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. రాష్ట్ర బడ్జెట్‌లో ఇరిగేషన్‌కు 22,500 కోట్ల రూపాయలు కేటాయించడం జరిగిందన్నారు. ఇందులో 10,828 కోట్లు అగిపోయిన ప్రాజెక్ట పనులకు, 11వేల కోట్లు ఎవస్టాబ్లిష్మెంట్ వ్యయం కింద తీసుకోవడం జరిగిందన్నారు.

రాష్ట్ర రోడ్డు, భవనాల, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత సాగర్ ప్రాజెక్ట ద్వారా పూర్తి స్థాయిలో నీరు ఇస్తున్నామని తెలిపారు. ప్రణాళిక బద్దంగా అన్ని చెరువులను నీటితో నింపుకోవడం జరుగుతుందని తెలిపారు. ప్రపంచంలోనే పొడవైన ఎస్ఎల్‌బిసి పూర్తికి తమ ప్రభుత్వం నిధులు విడుదల ఏయడం జరిగిందన్నారు.

ఎస్ఎల్‌బిసి పూర్తి అయితే నాలుగు లక్షల ఎకరాలకు సాగునీటితో పాటు తాగునీరు అందుతుందన్నారు. పెండింగ్ ప్రాజెక్టులన్నీ పూర్తి చేసే పనిలో ఉన్నామని ఇవన్నీ పూర్తయితే ఉమ్మడి నల్లగొం జిల్లాలో సస్యశ్యామలవుతుందని తెలిపారు. మూడేళ్లలో అన్ని ప్రాజెక్ట పూర్తి చేసేందుకు కృషి చేస్తామని మంత్రి తెలిపారు. అంతకు ముందు హెలిప్యాడ్ వద్ద జిల్లా కలెక్టర్ నారాయణరెడ్డి ఎస్పీ శరత్‌చంద్రపవర్, ఇరిగేషన్ సిఇ నాగేశ్వర్‌రావు, ఇంజనీరింగ్ అధికారులతో పాటు పలువురు, ప్రజాప్రతినిధులు, మంత్రులకు పుష్పగుచ్చాలను అందజేసి స్వాగతం పలికారు.



శుక్రవారం ఎల్బీ స్టేడియంలో ఉపాధ్యాయుల సమావేశాన్ని జ్యోతి వెలింగించి ప్రారంభిస్తున్న సిఎం రేవంత్. చిత్రంలో మంత్రి పొన్నం, కోదండరాం తదితరులు

# మరణించిన వ్యక్తికి వైద్యం!

### లక్షలు వసూలు చేశారంటూ బంధువుల ఆందోళన

### గచ్చిబౌలి కేర్ ఆస్పత్రి అద్దాలు ధ్వంసం

**హైదరాబాద్ (సైబరాబాద్ ప్రతినిధి), ఆగస్టు 2 ప్రభాతవార్త:** చనిపోయిన వ్యక్తికి వైద్యం అందించే నెపంతో తమవద్ద లక్షలాది రూపాయలు రాబట్టేందుకు గచ్చిబౌలిలోని కేర్ ఆసుపత్రి యాజమాన్యం ప్రయత్నించిం దంటూ మృతుని కుటుంబసభ్యులు, బంధువులు ఆరోపించారు. ఈమేరకు శుక్రవారం ఆసుపత్రివద్ద పెద్దఎత్తున ఆందోళనకు దిగడం స్థానికంగా చర్చనీయాంశమైంది. మృతుని కుటుంబసభ్యులు తెలి పిన ప్రకారం ఈఘటనకు సంబంధించిన వివరాలు ఇలావున్నాయి. మెదక్‌జిల్లా నర్సాపూర్‌కు చెందిన వెంకటేశ్ అనారోగ్యంతో గచ్చిబౌలిలోని కేర్ ఆసుపత్రిలో చేరగా అతనికి గతశుక్రవారం వైద్యులు ఆపరేషన్ నిర్వహించారు. ఆపరేషన్ సమయంలో ఐదున్నర లక్షలు వసూలు చేసిన ఆసుపత్రి నిర్వాహకులు మరో రెండు రోజుల్లోనే వెంకటేష్‌ను ఇంటికి పంపిస్తామని తెలిపారు. అయినప్పటికీ వెంకటేశ్‌ను డిశ్చార్జ్ చేయకుండా గత రెండు రోజులుగా వెంకటేశ్ ఆరోగ్యం విషమించిందని చెప్పడంతో తీవ్ర ఆందోళనకు గురైన కుటుంబసభ్యులు ఐసియులో ఉన్న వెంకటేశ్‌ను తమకు చూపించాల్సిందిగా పట్టుబట్టారు. అయితే మరో 4.5లక్షలు కడితేనే రోగిని చూపిస్తామని ఆసుపత్రి వర్గాలు తెలపడంతో అనుమానం వచ్చిన కుటుంబసభ్యులు, బంధువులు తమకు వెంకటేష్‌ను చూపించాల్సిందేనని పట్టబడుతూ శుక్రవారం మధ్యాహ్నం ఆసుపత్రి ఎదుట ఆందోళన చేపట్టారు. అయినా ఆసుపత్రివర్గాలు స్పందించకపోవడంతో మరికొంతమంది వెంకటేశ్ బంధువులు ఐసియు అద్దాలు పగులగొట్టి లోపలికి వెళ్లి పరిశీలించగా అప్పటికే వెంకటేశ్ మృతిచెందిన విషయం బయటపడింది. దీంతో ఆసుపత్రి యాజమాన్యం శవానికి వైద్యం చేస్తున్నట్లుగా నటిస్తూ తమవద్ద లక్షలాది రూపాయలు వసూలు చేసేందుకు కుట్ర చేసిందని మృతుని కుటుంబసభ్యులు పేర్కొన్నారు. ఈఆసుపత్రి వ్యవహారం చూస్తే అచ్చం ఠాగూర్ సినిమాను తలపించిందంటూ మృతుని బంధువులు వాపోయారు.

## నేడు అమెరికా పర్యటనకు సిఎం

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, ఆగస్టు2:** రాష్ట్రంలో పెట్టుబడులను తీసుకొచ్చేందుకు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి 11 రోజుల పాటు అమెరఇకా పర్యటనకు వెళ్లనున్నారు. శనివారం తెల్లవారుజామున 4గంటల 35 నిమిషాలకు అమెరికాకు బయలుదేరుతారు. మొత్తం 11 రోజుల పాటు రేవంత్‌రెడ్డి అమెరికాలో పర్యటించనున్నారు. 14వ తేదీన ఆయన తిరిగి హైదరాబాద్‌కు రానున్నారు. మధ్యలో ఆయన వియత్నాం పర్యటన కూడా చేయనున్నారు.

## వాయిదా

>>ఎమ్మెల్యేలు 132 ప్రసంగాలు చేసినట్లు స్పీకర్ తెలిపారు. కాగా, ఈ సమావేశాల్లో రాష్ట్ర బడ్జెట్‌ను ప్రవేశపెట్టారు. తెలంగాణ పూర్తి స్థాయి బడ్జెట్ రూ.2,91,191 కోట్లతో ఆర్థిక మంత్రి భట్టి విక్రమార్క ప్రవేశపెట్టారు. కాగా, శాసనమండలి సమావేశాలు జులై 24 నుంచి ప్రారంభం కాగా, 6 రోజుల పాటు సాగింది. మొత్తం 20 గంటల పాటు సాగింది. 9 స్టార్డ్ ప్రశ్నలు,5 స్టార్డ్ ప్రశ్నలకు సమాధానం లభించింది. ఎమ్మెల్సీలు 45 ప్రసంగాలు చేశారు. 5 బిల్లులకు శాసనమండలి చర్చించి ఆమోదించింది.

# తోలు తీస్తా.. మూస్కోండి

>> లపై విరుచుకుపడ్డారు. దీనికి కౌంటర్‌గా బిఆర్ఎస్ సభ్యులు ఆయనతో వాగ్వాదానికి దిగారు. దీంతో దానం ఏమనుకుంటున్నారు తోలు తీస్తా ఒక్కొక్కరిని అంటూ మరోసారి వారిపై తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. దీంతో కొద్దిసేపు స్పీకర్ పోడియం వద్ద నిరసన తెలిపిన బిఆర్ఎస్ సభ్యులు తమకు మాట్లాడే అవకాశం ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. దీనికి స్పీకర్ నిరాకరించడంతో నినాదాలు చేస్తూ సభ నుంచి వాకౌట్ చేశారు. ఈ సమయంలో అసెంబ్లీలోకి ప్రవేశించిన ఎంఐఎం ఎమ్మెల్యే అక్బరుద్దీన్ ఒవైసీ దానం వ్యాఖ్యలను తీవ్రంగా ఖండించారు. ఆయన మాట్లాడిన మాటలు సరికాదనీ, సభలో ఎవరూ నోరు జారొద్దనీ, సహనంతో ఉండాలని సూచించారు. సభ్యులు ఇలాగే ప్రవర్తిస్తే ప్రజలకు తప్పుడు సంకేతాలు వెళతాయనీ, తాను చేసిన వ్యాఖ్యలపై క్షమాపణ చెప్పాలని దానం నాగేందర్‌కు సూచించారు. దీంతో దానం తన వ్యాఖ్యలు ఎవరినైనా బాధ పెట్టి ఉంటే విచారం వ్యక్తం చేస్తున్నానన్నారు. తాను కూడా సీనియర్ ఎమ్మెల్యేలననీ, బిఆర్ఎస్ సభ్యులు స్పీకర్‌ను కాకుండా నేరుగా తనను ఉద్దేశించి వ్యాఖ్యలు చేయాల్సి వచ్చిందన్నారు. కాగా, దానం వ్యాఖ్యలపై తీవ్ర వ్యతిరేకత రావడంతో స్పీకర్ ప్రసాద్ కుమార్ స్పందించారు. అసభ్య పదజాలం వాడి ఉంటే పరిశీలించి రికార్డుల నుంచి తొలగిస్తానని స్పష్టం చేశారు.

**దానం వ్యాఖ్యలపై స్పందించిన సిఎం రేవంత్**

అసెంబ్లీలో ఎమ్మెల్యే దానం వ్యాఖ్యల వివాదం నేపథ్యంలో సీఎం రేవంత్ రెడ్డి స్పందించారు. హైదరాబాద్ అభివృద్ధిపై దానం మాట్లాడుతుండగా బిఆర్ఎస్ సభ్యులు అడ్డుపడటం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. దానం 30 ఏళ్లుగా హైదరాబాద్‌లో ప్రజా సేవలో ఉన్నారనీ, ప్రతీ గల్లీ ఆయనకు తెలుసని, మంత్రిగా ఎమ్మెల్యేగా ఆయన నగర ప్రజలకు చాలా సేవలు చేశారనీ అందుకే స్పీకర్ ఆయనకు మాట్లాడే అవకాశం ఇచ్చారన్నారు. చచ్చిన పామును ఏం చంపుతా ములే అని ఊరుకున్నామనీ, గతంలో బిఆర్ఎస్ నాయకులు ఏం చేశారో తమకు గుర్తుందనీ, ప్రతిపక్షాలకు మైక్ ఇస్తామనీ, అంతేకాని తాము మాట్లాడుతుండగా అడ్డుపడటం సరికాదని రేవంత్ రెడ్డి సూచించారు.

# సమన్వయం పెంచాలి

>> ద్రౌపది ముర్ము శుక్రవారం రాష్ట్రపతిభవన్‌లో ప్రారంభించారు. జాతీయ లక్ష్యాలు చేరుకునేందుకు నిర్దేశించుకున్న అంశాలను జాగ్రత్తగా పాటించడంలో గవర్నర్లు కీలక పాత్ర పోషించాలని రాష్ట్రపతి సూచించారు. రెండురోజుల సదస్సులో ఆకళింపు చేసుకున్న అంశాలు వారి పనితీరుకు కొంత సాయం చేస్తాయనిగవర్నర్లకు ఎంతో మేలుచేయగలమని ఆకాక్షించారు. కొత్తన్యాయ చట్టాలను అమలుచేయడంద్వారా న్యాయవ్యవస్థలో ఒక కొత్తశకం ప్రారంభించినట్లయిందని రాష్ట్రపతి ముర్ము అన్నారు. ప్రజాస్వామ్య వ్యవస్థ సజావుగా కొనసాగేందుకు వివిధ కేంద్ర సంస్థలు మరింత సమన్వయంతోపనిచేయాలని, అన్ని రాష్ట్రాల్లోను ఇది అనివార్యం అవుతుందని, అందుకు గవర్నర్లు కీలకపాత్ర పోషించాలని సూచించారు. ఉన్నత విద్యలో నాణ్యతాప్రమాణాలు పెరగడం మనకు ఎంతో గర్వకారణమని, దీనివల్ల వ్యక్తులు తమంత తాము అభివృద్ధిలోకి వెళ్లేందుకు దోహదం చేస్తుందని, సామాజిక మార్పులు సంభవిస్తాయని, ఆర్థికప్రగతికి దోహదం చేస్తుందని అన్నారు. నిరుపేదలఅభ్యున్నతికి కేంద్రం ఎక్కువ ప్రాధాన్యత నిస్తోందని, సరిహద్దుల భద్రత కీలకంగా పరిగణించిందని అణగారిన వర్గాలు, సుదూర ప్రాంతాల జనావళి అభ్యున్నతికి ఎక్కువ కృషి చేస్తోందన్నారు. యువత అభివృద్ధి, యువత ఆధారిత అభివృద్ధి దేశానికి ఎంతో అవసరమని, నిర్మాణాత్మక ప్రగతికియువత కృషి కీలకం అవుతున్నదన్నారు. ఏక్ భారత్ శ్రేష్ఠభారత్‌పై మాట్లాడుతూ వివిధ రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల్లోని ప్రజలమధ్య అనుసంధానం పెరుగుతుందని, జాతీయ సమైక్యతను మరింత పెంపొందించేందుకు గవర్నర్లు కృషిచేయాలన్నారు. ప్రారంభ సదస్సులో ప్రధానినరేంద్రమోడీ, ఉపరాష్ట్రపతి జగదీప్‌ధంకడ్, కేంద్ర హోంమంత్రి అమిత్‌షాలు కూడా హాజరయ్యారు. ప్రధాని నరేంద్రమోడీ మాట్లాడుతూ కేంద్రరాష్ట్రాలమధ్య వారదిగా గవర్నర్లువ్యవహరిచాలని సూచించారు. సామాజిక సంస్థలు, ప్రజలతో తరచూ చర్చిస్తూ అణగారిన వర్గాలకు ప్రభుత్వ సేవలు అందించడంలో కీలకంగా పనిచేయాలని సూచించారు. రాష్ట్రప్రజల సంక్షేమంలో గవర్నర్ల పాత్ర ఎంతో కీలకమని ప్రత్యేకించి గిరిజన ప్రాంతాల్లో మరింత కీలకమవుతుందని ప్రధాని అన్నారు. కేంద్ర హోంమంత్రి అమిత్‌షా మాట్లాడుతూ గవర్నర్లు తరచూ జిల్లాలు, గ్రామాలను సందర్శించి ప్రజల్లో ప్రభుత్వంపై నమ్మకంపెంచాలని సూచించారు.

## వారం - వర్జ్యం

తేది : 03-08-2024, శనివారం
శ్రీ క్రోధి నామ సంవత్సరం,
ఆషాఢమాసం, దక్షిణాయనం,
గ్రీష్మ ఋతువు, కృష్ణపక్షం,
చతుర్దశి మ.3.51
పునర్వసు ఉ11.58
వర్జ్యం రా.8.27-10.09
దు.ఉ.5.55-7.35
శుభసమయం : ఉ.7.40-8.10
సా.6.00-7.00
రాహుకాలం - ఉ.9.00-10.30

## వార్తాఫలం

**మేషం :** మీ బాధ్యతలు సమర్థవంతంగా నిర్వర్తించి ప్రశంసలు పొందుతారు. వాహనయోగం.

**వృషభం :** రాజకీయ, పారిశ్రామిక, సినిమా రంగాలలోని వారు అనూహ్యమైన అవకాశాలు పొందుతారు.

**మిథునం:** వివాదాలకు, కోపతాపాలకు దూరంగా వుండండి. సన్నిహితుల నుండి సాయం అందుతుంది.

**కర్కాటకం:** పెట్టుబడులకు తగిన లాభాలు పొందుతారు. ఇతరుల విషయాలలో జోక్యం తగదు.

**సింహం :** సోదరుల నుండి కీలక సమాచారం అందుతుంది. ప్రయాణాలు లాభిస్తాయి.

**కన్య :** దూరప్రాంతాల నుండి వచ్చిన వార్త ఆశ్చర్య పరుస్తుంది. వస్తువుల కొనుగోలు.

**తుల :** ఇంటిలో శుభకార్యాల ప్రస్తావన వుంటుంది. బంధువులను కలిసి ఆనందంగా గడుపుతారు.

**వృశ్చికం:** సేవా కార్యక్రమాలలో చురుకుగా పాల్గొంటారు. ఆర్థిక పరిస్థితులు సంతృప్తికరంగా ఉంటాయి.

**ధనుస్సు:** ప్రత్యర్థులు సైతం మిత్రులుగా మారుతారు. వృత్తి, వ్యాపారాలు లాభసాటిగా సాగుతాయి.

**మకరం:** కాంట్రాక్టులు దక్కుతాయి. విందు, వినోదాలలో చురుకుగా పాల్గొంటారు.

**కుంభం :** అనుకున్న పనులు సకాలంలో పూర్తిచేస్తారు. సంబంధ బాంధవ్యాలు మెరుగుపడతాయి.

**మీనం :** గృహనిర్మాణ ఆలోచనలు కలిసి వస్తాయి. సన్నిహితుల సాయంతో ముందడుగు వేస్తారు.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

# కొత్త హైకోర్టు అక్కడొద్దు: కెటిఆర్

**హైదరాబాద్, ఆగస్టు 2, ప్రభాతవార్త:** రాష్ట్రానికి సంబంధించి హైకోర్టు భవనం ఆధునికంగా కడుతామన్న కాంగ్రెస్ ప్రభుత్వ నిర్ణయాన్ని స్వాగతిస్తున్నామని కానీ రాజేంద్రనగర్ లోని వ్యవసాయ విశ్వవిద్యాలయంలో కాకుండా మరోచోట కట్టాలని కోరుతున్నామని బిఆర్ఎస్ ఎమ్మెల్యే కెటిఆర్ అన్నారు. శాసనసభలో సివిల్ కోర్టుల సవరణ బిల్లును శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి శ్రీధర్‌బాబు ప్రవేశపెట్టారు. ఈ సందర్భంగా కెటిఆర్ మాట్లాడుతూ ప్రొ. జయ శంకర్ అగ్రికల్చర్ యూనివర్సిటీ వ్యవసాయ భూముల్లో హైకోర్టు భవనం నిర్మించవద్దని, ఆ యూనివర్సిటీ విద్యార్థులు నెల రోజుల పాటు ఆందోళన చేసినట్టు చెప్పారు. వ్యవసాయ విద్యాలయంలో పరిశోధనలతో ఫీల్డ్ ఎక్స్‌పరిమెంట్ పరిశోదనలు జరగాలన్నారు. ఆ పరిశోధనలకు భూమి అవసరం అన్నారు. రాష్ట్ర రైతాంగానికి ఉపయోగపడే విధంగా కొత్త వంగడాలు తీసుకురావాలన్నారు. ఈ నేపథ్యంలో వ్యవసాయ పరిశోధనలు జరగాల్సిన యూనివర్సిటీ భూములను తీసుకోవద్దని కోరుతున్నామన్నారు. అగ్రికల్చర్ వర్సిటీకి చెందిన 100ఎకరాల భూమిని తీసుకుంటామన్న ఆలోచనను విరమించుకోవాలన్నారు. అక్కడ ప్రొఫెసర్లు, విద్యార్థులు ఆందోళన చేస్తున్నార న్నారు. మరో ప్రాంతంలో హైకోర్టు ఏర్పాటు చేయాలని కోరుతున్నానన్నారు. కేంద్ర చట్టాల విషయంలో కర్నాటక, పశ్చిమబెంగాల్, తమిళనాడు సిఎంలు ముగ్గురు కూడా తమ తమ రాష్ట్రాల్లో సవరణలు తీసుకొస్తామన్నారు. ఈ చట్టాల ప్రకారం ప్రభుత్వ చర్యలకు వ్యతిరేకంగా నిరాహార దీక్ష చేయడం కూడా నేరం అన్నారు. గతంలో మీ పార్టీ వారు చాలా సార్లు చేశారు. కాబట్టి ఇబ్బందులు జరుగుతాయి, ప్రజాస్వామ్యంలో ప్రజల తరుపున ప్రతిపక్షాలు నిరసన చేయడం పరిపాటి, వీటికి సవరణలు తీసుకొస్తారో లేదో చెప్పాలని కెటిఆర్ ప్రశ్నించారు. సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో పౌర హక్కుల సంఘం వారు సభ పెట్టుకుంటామంటే పోలీసులు అనుమతి ఇవ్వడం లేదన్నారు. ఏ చట్టం ఉపయోగించి నిరాకరించారో తెలియడం లేదన్నారు. అలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చూడాలన్నారు.


తెలంగాణ ప్రభుత్వం
ఫారం-VI

**ప్రాథమిక ప్రకటన**

(భూసేకరణ పునరుపాధి, పునరావాస కల్పనలో పారదర్శకత మరియు హేతు బద్ధమైన పరిహారాన్ని పొందే హక్కు చట్టము 2013 (కేంద్ర చట్టం 30/2013) యొక్క సెక్షన్ 11(1) మరియు రాష్ట్ర రూల్ 25(1) ననుసరించి)

నెం. 14/2024 తేదీ: 20.07.2024
ఫైల్ నెం. 888/2024 తేదీ: 20.07.2024

తెలంగాణ ప్రభుత్వం కొరకు/రాజీవ్ గాంధీ లిఫ్ట్ ఇరిగేషన్ పథకం క్రింద FTL క్రిష్ణ సముద్రం బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ కాలువ రూపొందించుట కొరకు వనపర్తి జిల్లా కొత్తకోట మండలం యొక్క సంకిరెడ్డిపల్లి గ్రామము శివారులో ఎకరములు 26-07½ గుంటలు భూమిని అవసర నిమిత్తం సేకరించునైనది. భూసేకరణ పునరుపాధి పునరావాస కల్పనకు పారదర్శకత మరియు హేతుబద్ధమైన పరిహారాన్ని పొందే హక్కు చట్టం 2013 సెక్షన్ 11(1) అనుసరించి ప్రకటన జారీ చేయనైంది.

పైన పేర్కొన్న ప్రాజెక్టు కోసం వనపర్తి జిల్లా సంకిరెడ్డిపల్లి గ్రామము మరియు కొత్తకోట మండలంలో గల ప్రామాణిక కొలత కంటే తక్కువ (ఎకరములు 26-07½ గుంటలు) కొలిచే డివిజన్ భూమి, దీని వివరాల వివరణ ఈ క్రింది సముపార్జన కోసం ప్రతిపాదించబడినట్లు తెలియజేయబడింది.

**షెడ్యూల్**

| క్ర. సం. | సర్వే నెం. | పట్టా వర్గీకరణ | భూ వర్గీకరణ | విస్తీర్ణం | పట్టాదారు పేరు/ అనుభవదారు పేరు | సరిహద్దులు ఉ | ద | తూ | ప | చెట్లు మరియు ఇతర నిర్మాణములు |
|---|---|---|---|---|---|---|---|---|---|---|
| 1 | 2 | 3 | 4 | 5 | 6 | 7 | 8 | 9 | 10 | 11 |
| 1 | 203 | పట్టా | మెట్ట | 0.12 | ఎ.మేగ్య తండ్రి : చంద్రు | 202 | 204 | 204 | 208 | లేవు |
| 2 | 203 | పట్టా | మెట్ట | 0.10 | లక్ష్మన్ తండ్రి:హేమ్లా | 202 | 204 | 204 | 208 | లేవు |
| 3 | 203 | పట్టా | మెట్ట | 0.295 | బాల్య తండ్రి:బూక్యు | 202 | 204 | 204 | 208 | లేవు |
| 4 | 203 | పట్టా | మెట్ట | 0.065 | శాంతి భర్త లక్ష్మన్ | 202 | 204 | 204 | 208 | లేవు |
| 5 | 203 | పట్టా | మెట్ట | 0.10 | శంకర్ తండ్రి సుక్యా | 202 | 204 | 204 | 208 | లేవు |
| 6 | 203 | పట్టా | మెట్ట | 0.095 | ఎ.రమేష్ తండ్రి : వాసిరాం | 202 | 204 | 204 | 208 | లేవు |
| 7 | 203 | పట్టా | మెట్ట | 0.08 | దేవులా తండ్రి:కిషన్ | 202 | 204 | 204 | 208 | లేవు |
| 8 | 203 | పట్టా | మెట్ట | 0.08 | రాములు తండ్రి:కిషన్ | 202 | 204 | 204 | 208 | లేవు |
| 9 | 203 | పట్టా | మెట్ట | 0.11 | ఎ.రామిలి భర్త: హనుమంతు | 202 | 204 | 204 | 208 | లేవు |
| 10 | 203 | పట్టా | మెట్ట | 0.03 | ఎ.రాకేష్ తండ్రి : నార్యనాయక్ | 202 | 204 | 204 | 208 | లేవు |
| 11 | 203 | పట్టా | మెట్ట | 0.12 | గోవింద తండ్రి :పాప్య | 202 | 204 | 204 | 208 | లేవు |
| 12 | 203 | పట్టా | మెట్ట | 0.09 | పాండ్య తండ్రి:బొట్య | 202 | 204 | 204 | 208 | లేవు |
| 13 | 203 | పట్టా | మెట్ట | 0.085 | శంకర్ తండ్రి : కిషన్ | 202 | 204 | 204 | 208 | లేవు |
| 14 | 203 | పట్టా | మెట్ట | 0.10 | ఇతరులు | 202 | 204 | 204 | 208 | లేవు |
| 15 | 204 | ఇనాం | తరి | 2.04 | వెంకటలక్ష్మనవారి తండ్రి: రామచారి (మరణం) | 203 | | | 205 | లేవు |
| 16 | 205 | ఇనాం | మెట్ట | 1.35 | వెంకటలక్ష్మనవారి తండ్రి: రామచారి (మరణం) | 206 | 203 | peta | 304 | లేవు |
| 17 | 206 | ఇనాం | మెట్ట | 0.36 | వెంకటలక్ష్మనవారి తండ్రి: రామచారి (మరణం) | 207 | 203 | 205 | 304 | లేవు |
| 18 | 207 | ఇనాం | మెట్ట | 1.21 | వెంకటలక్ష్మనవారి తండ్రి: రామచారి (మరణం) | 208 | 203 | 206 | 304 | లేవు |
| 19 | 208 | ఇనాం | మెట్ట | 1.31 | వెంకటలక్ష్మనవారి తండ్రి: రామచారి (మరణం) | 210 | 203 | 207 | 204 | లేవు |
| 20 | 209 | ఇనాం | మెట్ట | 2.23 | వెంకటలక్ష్మనవారి తండ్రి: రామచారి (మరణం) | 218 | 200 | 208 | 210 | లేవు |
| 21 | 210 | ఇనాం | మెట్ట | 1.09 | వెంకటలక్ష్మనవారి తండ్రి: రామచారి (మరణం) | 213 | 209 | 208 | 211 | లేవు |
| 22 | 211 | ఇనాం | మెట్ట | 2.14 | వెంకటలక్ష్మనవారి తండ్రి: రామచారి (మరణం) | 212 | 210 | 304 | 302 | లేవు |
| 23 | 212 | ఇనాం | మెట్ట | 2.09 | పై మాదిరిగా | 216 | 213 | 211 | 302 | లేవు |
| 24 | 304 | పట్టా | మెట్ట | 0.03 | శంకర్ నాయక్ తండ్రి : నార్యనాయక్ | 208 | 207 | 314 | 303 | లేవు |
| 25 | 304 | పట్టా | మెట్ట | 2.10¼ | ఇతరులు | 208 | 207 | 314 | 303 | లేవు |
| 26 | 304 | పట్టా | మెట్ట | 0.33 | గోవింద తండ్రి : పాప్య | 208 | 207 | 314 | 303 | లేవు |
| 27 | 304 | పట్టా | మెట్ట | 0.10 | లక్ష్మన్ నాయక్ తండ్రి : హేమ్లా | 208 | 207 | 314 | 303 | లేవు |
| 28 | 304 | పట్టా | మెట్ట | 0.08 | దేవులా తండ్రి : కిషన్ | 208 | 207 | 314 | 303 | లేవు |
| 29 | 304 | పట్టా | మెట్ట | 0.08 | రాములు తండ్రి : కిషన్ | 208 | 207 | 314 | 303 | లేవు |
| 30 | 307 | పట్టా | మెట్ట | 0.13 | మణెమ్మ భర్త : సుక్కారెడ్డి | 314 | 314 | 314 | 308 | |
| 31 | 307 | పట్టా | మెట్ట | 0.04 | కర్నాల పద్మరెడ్డి తండ్రి : గోపాల్‌రెడ్డి; కర్నాల శ్రీరామ్‌రెడ్డి తండ్రి : గోపిరెడ్డి; కర్నాల శాంతిభూషన్‌రెడ్డి తండ్రి : సుదర్శన్ రెడ్డి; మణెమ్మ భర్త సుక్కారెడ్డి; కర్నాల ఇంద్రభారతి భర్త : చంద్రశేఖరరెడ్డి; కర్నాల క్రిష్ణరెడ్డి తండ్రి : జగన్నాథ్‌రెడ్డి; కె.సుజాత భర్త సుదర్శన్‌రెడ్డి; కర్నాల రంగారెడ్డి తండ్రి : సుదర్శన్‌రెడ్డి; కర్నాల పద్మనాభరెడ్డి తండ్రి : బుచ్చారెడ్డి; కె.రాఘవేందర్‌రెడ్డి తండ్రి : కృష్ణారెడ్డి; కె.రాజేందర్ రెడ్డి తండ్రి : క్రిష్ణారెడ్డి | 314 | 314 | 314 | 308 | లేవు |
| 32 | 308 | పట్టా | మెట్ట | 0.23 | మణెమ్మ భర్త: సుక్కారెడ్డి | 314 | 307 | 309 | 314 | లేవు |
| 33 | 308 | పట్టా | మెట్ట | 0.06 | అనుభవదారులు లేరు | 314 | 307 | 309 | 314 | లేవు |
| 34 | 311 | పట్టా | మెట్ట | 0.05 | బొక్కలయ్య తండ్రి: క్రిష్ణయ్య; జంగీర్ వెంకటయ్య తండ్రి : బాలయ్య; తోకల మణెమ్మ భర్త : క్రిష్ణయ్య; టి.గొందమ్మ భర్త : టి.శ్రీను; టి.చిన్న ఎల్లయ్య తండ్రి : కాశన్న; టి.కాశన్న తండ్రి:కాపన్న | 310 | 314 | 314 | 314 | లేవు |
| 35 | 311 | పట్టా | మెట్ట | 0.35 | గుడిబండ బాలయ్య తండ్రి: చిన్నయ్య(తీరి) | 310 | 314 | 314 | 314 | లేవు |
| | పూర్తి మొత్తం: | | | 26.07¼ | | | | | | |

ఈ నోటిఫికేషన్ భూసేకరణ, పునరావాసం మరియు పునరావాస చట్టం 2013 (నెం.30/2013)లోని నిబంధన 11(1) ప్రకారం సరసమైన పరిహారం మరియు పారదర్శకత వివరముల కొరకు కార్యాలయం పని సమయములో ఏదైనా పని దినమున జిల్లా కలెక్టర్, వనపర్తి, భూ సేకరణ అధికారి & స్పెషల్ డిప్యూటీ కలెక్టర్, యల్.ఎ.ఆర్.ఐ.పి.-II, పెబ్బేర్, కార్యాలయంలో భూమి యొక్క ప్రణాళికను పరిశీలించవచ్చు.

తెలంగాణ ప్రభుత్వం తగిన ప్రభుత్వం ఆఫీసర్-కమ్-కలెక్టర్/భూ సేకరణ అధికారి & స్పెషల్ డిప్యూటీ కలెక్టర్, యల్.ఎ.ఆర్.యల్.యల్.ఐ.పి.II పెబ్బేర్ వద్ద మరియు అతని సిబ్బందికి భూమిపైకి ప్రవేశించడానికి మరియు భూమిని ప్రవేశపెట్టడానికి, ఏదైనా భూమిని తీసుకోవటానికి, త్రవ్వటానికి అధికారం ఇవ్వడానికి సంతోషిస్తున్నాము మరియు చెప్పిన చట్టంలోని సెక్షన్ 12 అమలు చెయ్యడానికి పేర్కొన్న విధంగా వారి పనిని సరిగ్గా అవసరమైన అన్ని చర్యలను చెయ్యండి.

చట్టం యొక్క సెక్షన్ 11(4) ప్రకారం, ఏ వ్యక్తి ఎటువంటి లావాదేవీలు చేయకూడదు లేదా భూమి యొక్క ఏదైనా లావాదేవీకి కారణం కాదు, అమ్మకం/కొనుగోలు మొదలైనవి చేయకూడదు లేదా ఉందస్తు అనుమతి లేకుండా అటువంటి నోటిఫికేషన్ ప్రమరించిన తేదీ నుండి అటువంటి భూమిపై ఏదైనా ఆక్రమణలను సృష్టించకూడదు.

అధీకృత అధికారి చట్టం యొక్క ఏదైనా ఉంటే సముపార్జనకు అభ్యంతరాలు, మరియు వారి భూముల పరిష్కారం కోసం ఆసక్తి ఉన్న/ప్రభావితమైన వ్యక్తుల నుండి వచ్చిన వాదనలు, ఈ నోటిఫికేషన్ ప్రమరించిన తేదీ నుండి 60 (అరవై రోజులు) లోపు భూమిపై ఆసక్తి ఉన్న వ్యక్తి భూసేకరణ చట్టంలోని సెక్షన్ 15 కింద భూసేకరణ అధికారికి తెలియజేయగలరు.

సం/- ప్రత్యేక ఉప కలెక్టరు, భూసేకరణ ఆర్.ఎల్.ఐ.ఎస్.పి., యూనిట్-2, పెబ్బేర్ — సం/- అదనపు కలెక్టర్, వనపర్తి — సం/-జిల్లా కలెక్టర్ వనపర్తి

DIPR.NO: 174/LA/PP/Advt/Pub/2024-25


# మండలిలో స్కిల్ యూనివర్సిటీ బిల్లు ఆమోదం

## సభ్యులందరి ఏకగ్రీవ మద్దతు

**హైదరాబాద్, ఆగస్టు 2, ప్రభాతవార్త:** రాష్ట్రంలో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకురానున్న ది యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీ బిల్లుని శాసనమండలి శుక్రవారం ఆమోదించింది. స్కిల్స్ యూనివర్సిటి బిల్లును ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు గురువారం ప్రవేశ పెట్టారు. బిల్లుపై శుక్రవారం సభలో చర్చించారు. చర్చలో కాంగ్రెస్ సభ్యులు టి జీవన్ రెడ్డి, తీన్మార్ మల్లన్న, బల్మూరి వెంకట్, మహేష్‌కుమార్ గౌడ్ మాట్లాడారు. బీఆర్ఎస్ నుంచి మధుసూదనాచారి, టి రవీందర్ రావు, తాతా మధు, భానుప్రసాదరావు, దేశపతిశ్రీనివాస్, వాణిదేవి, కోటిరెడ్డి పాల్గొన్నారు. ఎంఐఎం సభ్యుడు రియాజుల్ హాసన్ ఎఫెండీ, బీజేపీ సభ్యుడు ఏవీఎన్ రెడ్డి, ఉపాధ్యాయ ఎమ్మెల్సీలు ఏ నర్సిరెడ్డి, కూర రఘోత్తమ్ రెడ్డి పాల్గొన్నారు. సభ్యులందరూ బిల్లును స్వాగతిస్తూ మద్దతు ప్రకటించారు. ఇద్దరు సభ్యులు మాత్రం బిల్లును సెలెక్ట్ కమిటీకి పంపించాలని కోరారు. సభ్యులు అడిగిన ప్రశ్నలకి ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు సమాధానం ఇస్తూ సభ్యులందరూ బిల్లును స్వాగతించినందుకు మంత్రి కృతజ్ఞతలు తెలిపారు. అన్నింటికి పరిగణలో పెట్టుకొని కరికులమ్‌ను రూపొంది స్తామన్నారు. ప్రాక్టికాలిటీకి అనుగుణంగా యూని వర్సిటీని ఏర్పాటు చేయనున్నట్టు తెలిపారు. 30 రోజుల నుంచి 45 రోజుల్లో పూర్తయ్యే కోర్సు నుంచి మొదలుపెట్టి.. షార్ట్ టర్మ్, మిడ్ టర్మ్, లాంగన టర్మ్ కోర్సులను అందించనున్నట్టు తెలిపారు. యూనివర్సిటీలో 100 శాతం తెలంగాణ వారికి అడ్మిషన్లు అని మంత్రి శ్రీధర్ బాబు మండలిలో సమాధానమిచ్చారు. మంత్రి సమాధానం అనంతరర స్కిల్స్ యూనివర్సిటీ బిల్లు మండలిలో ఆమోదం పొందింది.

# రాష్ట్రవ్యాప్తంగా 3,076 బాలల సంరక్షణ

## 637 ఎఫ్ఐఆర్‌ల నమోదు, 639 మంది అరెస్టు

**హైదరాబాద్, ఆగస్టు 2, ప్రభాతవార్త:** బాలల సంరక్షణకు సంబంధించి కేంద్ర హోం శాఖ ఆదేశాల మేరకు గత జులై నెలలో 31 రోజుల పాటు రాష్ట్రవ్యాప్తంగా ఆప రేషన్ ముస్కాన్‌లో భాగంగా ఆయా ప్రాంతాలలో 3,076 మంది బాలలను పోలీసులతో పాటు సర్కారీ విభాగాలు, స్వచ్ఛంద సంస్థలు సంయుక్తంగా దాడులు నిర్వహించి సంరక్షించాయి. ఈ మేరకు మహిళా భద్రతా విభాగం అదనపు డిజి శిఖా గోయల్ శుక్రవారం ఒక ప్రకటన విడుదల చేశారు. సంరక్షించిన బాలలలో 2,772 మంది బాలలు, 304 మంది బాలికలు వున్నారు. వీరిలో ఇతర రాష్ట్రాలకు చెందిన వారు 934 వుండగా వీరిలో అబ్బాయిలు 894, 40 మంది బాలికలు ఉన్నారు. సంరక్షించిన బాలలలో వీధి బాలలు 47 మంది వుండగా వీరిలో అబ్బాయిలు 44, ముగ్గురు బాలికలు వున్నారు. బాల కార్మికులుగా వున్న వారు 2510 వుండగా ఇందులో 2,307 మంది బాలలు 203 మంది బాలికలు వున్నారు. బాల కార్మికుల్లో ఇటుక బట్టీలలో పనిచేస్తున్న వారు 33 మంది, ఇతర సంస్థల్లో వున్న వారు 371 మంది వున్నారు. ఇతర రంగాలలో బాల కార్మికులుగా వున్న వారు 2106 మంది వున్నారు. వీరిలో ఆపరేషన్ దర్పన్‌లో నమోదు చేయబడ్డారు. ఈ సం దర్భంగా బాలలచే వెట్టిచాకిరి చేయిస్తున్నందుకు ఆయా సంస్థలపై 637 ఎఫ్ఐఆర్‌లు నమోదు కాగా 639 మందిని అరెస్టు చేశారు. దీనికి సంబంధించిన కేసుల్లో 767 మంది బాలలకు విముక్తి కల్పించారు. బాలలచే పనులు చేయించిన సంస్థల నుంచి 12 లక్ష 50 వేల 389 రూపాయల జరిమానా వసూలు చేశారు. కాగా తప్పిపోయిన బాలలు కొన్ని సంవత్సరాల తరువాత దొరికితే వారిని గుర్తించేందుకు వీలుగా రూపొందిన దర్పన్ వల్ల పలువురు చిన్నారులు వారి తల్లిదండ్రుల చెంతకు చేరారు.

### హైదరాబాద్, రాచకొండలో 850 మంది బాలకార్మికులకు విముక్తి

ఫ్యాక్టరీలు, వ్యాపార సంస్థల్లో బాలలచేత పనులు చేయి స్తున్న ఘటనలపై పోలీసులతోపాటు కార్మిక శాఖ, బాలల రక్షణ విభాగం, స్వచ్ఛంద సంస్థలు దాడులుచేసి 850 మంది బాలలకు విముక్తి కల్పించారు. హైదరాబాద్, రాచకొండ పరిధుల్లో మహిళా భద్రతా విభాగం, స్థానిక పోలీసులు సం యుక్తంగా దాడులు నిర్వహించి వీరికి విముక్తి కల్పించారు. జులై ఒకటవ తేదీ నుంచి జులై 31వ తేదీ వరకు ఆపరేషన్ ముస్కాన్ పదో భాగంలో భాగంగా ఈ దాడులు జరిగాయి. కాగా బాలల చేత వెట్టిచాకిరి చేయించిన ఆయా సంస్థలకు కార్మిక శాఖ ఈ సందర్భంగా 11 లక్షల 21 వేల 121 రూపాయల జరిమానాను విధించింది. మరోవైపు రాచకొండ కమిషనరేట్ పరిధిలో 326 మంది బాలలకు వెట్టి నుంచి విముక్తి కల్పించారు. ఈ సందర్భంగా ఆయా సంస్థలకు ఎనిమిది లక్షల రూపాయల వరకు జరిమానా విధించి 155 కేసులు నమోదు చేశారు.



# వరద ముంపులో ఉత్తరాది

## హిమాచల్‌లో 50 మంది గల్లంతు.. ఉత్తరాఖండ్‌లో 12 మంది మృతి

**సిమ్లా, ఆగస్టు 2:** దేవభూమి ఉత్తరాఖండ్‌లోను, హిమాచల్‌ప్రదేశ్‌లలోను కురుస్తున్న భారీ వర్షాలు వరదలు ఇప్పటికీకొనసాగుతున్నాయి. నదులు ఉధృతంగా ప్రవహిస్తున్నాయి. పర్వతాల నుంచి రాళ్లుపడటం వల్ల హైవేలు కూడా దెబ్బతిన్నాయి. ఎక్కడ చూసినా విధ్వంస దృశ్యాలు కనిపిస్తున్నాయి. ఇక్కడ చాలా చోట్ల క్లౌడ్ బరస్ట్ సంఘటనలు కూడా నమోదయ్యాయి. ఈ క్రమంలో రాంపూర్‌లో మేఘాలు కమ్ముకోవడంతో పలు గ్రామాల్లో కలవరం కలిగింది. సమేజ్‌గ్రామం ఈ వరదలకు ఎక్కువ నష్టపోయింది. ఇక్కడ సగానికిపైగా గ్రామం వరదనీటిలో కొట్టుకునిపోయింది. వందకిలోమీటర్ల దూరంలోని రాంపూర్, ఝక్రిలోని హైడ్రోప్రాజెక్టు సమీపంలో మేఘం విస్ఫోటనంచెందడంతో సమేజ్‌ఖాడ్ వరదలు వచ్చాయి. క్షణాల్లోనే 24 ఇళ్లు నీటిలో కొట్టుకునిపోయాయి. 36 మంది ఎక్కడికి వెళ్లారో ఎవరికీ తెలియదు. అందరూ తప్పిపోయారు. వారికోసం సహాయక బృందాలు గాలిస్తున్నాయి. తప్పిపోయిన వారిలో బీహార్ జార్ఖండ్‌కు చెందినవారే ఎక్కువమంది. వీరంతా పనులకోసం ఇక్కడకు వచ్చి అద్దెకు ఉంటున్నారు. కానీ ఇపుడు ఎక్కడున్నారో తెలియదన్నారు. కొంతమంది చనిపోయే అవకాశం కూడా ఉంది. ఇక్కడ ఒక కుటుంబంతోపాటు వారి ఇల్లుకూడా నీటిలో కొట్టుకునిపోయిందని గ్రామస్తులు తెలిపారు. మేఘాల కారణంగా 25కిపైగా ఇళ్లు కొట్టుకునిపోయాయయని వారు తెలిపారు. ఇప్పటివరకూ 36 మంది గల్లంతయ్యారు. కానీ ఈ సంఖ్య మరింతపెరిగే అవకాశం ఉంది. కాగా ఉత్తరాఖండ్‌లో భారీ వర్షాలు వరదలకు 13మంది, హిమాచల్‌ప్రదేశ్‌లో ఐదుగురు, ఢిల్లీలో ఆరుగురు, ఉత్తరప్రదేశ్‌లో ఇద్దరు, హరియాణాలో ముగ్గురు, రాజస్థాన్‌లో ముగ్గురు, బీహార్‌లో ఐదుగురు చనిపోయారు. అనేకమంది జాడకూడా గల్లంతయింది. ఉత్తరాఖండ్‌లో హరిద్వార్, తెహ్రీ, డెహ్రాడూన్, ఛమోలి జిల్లాల్లో వర్ష ప్రభావం ఎక్కువ ఉంది. అలాగే హిమాచల్‌ప్రదేశ్‌లో ముంచెత్తుతున్న వర్షాలకు 50 మంది జాడ గల్లంతయింది. రాంపూర్, మండి, సిమ్లా జిల్లాల్లో వర్షప్రభావం ఎక్కువ ఉంది. మనాలి చండీగఢ్ జాతీయ రహదారిపై చాలాచోట్ల కొండచరియలు పడటంతో రాకపోకలు స్తంభించాయి. ఇండోటిబెటన్ బోర్డర్‌పోలీసులు డ్రోన్లసాయంతో గాలింపుచేపట్టారు.


తెలంగాణ ప్రభుత్వం
ఫారం-VI

**ప్రాథమిక ప్రకటన**

(భూసేకరణ పునరుపాధి, పునరావాస కల్పనలో పారదర్శకత మరియు హేతు బద్ధమైన పరిహారాన్ని పొందే హక్కు చట్టము 2013 (కేంద్ర చట్టం 30/2013) యొక్క సెక్షన్ 11(1) మరియు రాష్ట్ర రూల్ 25(1) ననుసరించి)

నెం. 13/2024 తేదీ: 20.07.2024
నెం. G/883/2024 తేదీ: 20.07.2024

తెలంగాణ ప్రభుత్వం/మహాత్మాగాంధీ కల్వకుర్తి లిఫ్ట్ ఇరిగేషన్ పథకం క్రింద-మైనర్-4R Taking of @ KM 8.475 క్రింద మేజర్-6-డిస్ట్రిబ్యూటరీ-8 కి.మీ.0.000 నుండి 0.337 వరకు కెనాల్ నిర్మాణంలో భాగముగా భూమి ఎ.2-06 గుంటలు వనపర్తి జిల్లాలోని పానుగల్ మండలములోని మాధవరావుపల్లి గ్రామము పరిధిలో అవసరం ఉన్నందున, భూసేకరణ పునరుపాధి పునరావాస కల్పనకు పారదర్శకత మరియు హేతుబద్ధమైన పరిహారాన్ని పొందే హక్కు చట్టం 2013 సెక్షన్ 11(1) అనుసరించి ప్రకటన జారీ చేయనైంది.

పైన పేర్కొన్న ప్రాజెక్టు కోసం వనపర్తి జిల్లా పానుగల్ మండలములోని మాధవరావుపల్లి గ్రామము పరిధిలో గల ప్రామాణిక కొలత కంటే తక్కువ (ఎకరములు 2-06 గుంటలు) కొలిచే డివిజన్ భూమి, దీని వివరాల వివరణ ఈ క్రింది సముపార్జన కోసం ప్రతిపాదించబడినట్లు తెలియజేయబడింది.

**షెడ్యూల్**

| క్ర. సం. | సర్వే నెం. | పట్టా వర్గీకరణ | భూ వర్గీకరణ | భూ సేకరణ క్రింద తీసుకోబడిన విస్తీర్ణం | పట్టాదారు పేరు/ అనుభవదారు పేరు | సరిహద్దులు ఉ | ద | తూ | ప | చెట్లు మరియు ఇతర నిర్మాణములు |
|---|---|---|---|---|---|---|---|---|---|---|
| 1 | 2 | 3 | 4 | 5 | 6 | 7 | 8 | 9 | 10 | 11 |
| 1 | 131 ఎ/6 | పట్టా | మెట్ట | 0.08 | ఎ.కురుమయ్య తండ్రి : చిన్నయ్య | 133 | 130 | 129 | గ్రామ సరిహద్దు | ఏమియు లేవు |
| 2 | 132 ఇ | పట్టా | మెట్ట | 0.23 ½ | ఆర్.కురుమయ్య తండ్రి: చిన్నచంద్రయ్య | 135 | 132 | 129, 131 | 148 | ఏమియు లేవు |
| | 132 /ఎ1 | పట్టా | మెట్ట | 0.39 ½ | ఆర్.క్రిష్ణయ్య తండ్రి: చిన్నచంద్రయ్య | 135 | 132 | 129, 131 | 148 | ఏమియు లేవు |
| 3 | 133 ఎ2 | పట్టా | మెట్ట | 0.14 | పి.రమాదేవి భర్త : సురేందర్ రెడ్డి | 133 | గ్రా.స హద్దు | 131 | 148 | మామిడి తోట |
| 4 | 148 | ప్రభుత్వం | మెట్ట | 0.01 | ప్రభుత్వ భూమి | 134 | 132 | 133 | గ్రామ సరిహద్దు | - |
| | | | మొత్తం | 2.06 | | | | | | |

| చెట్ల వివరములు | | | నిర్మాణములు | | |
|---|---|---|---|---|---|
| సర్వే నెం. | చెట్ల వివరములు | చెట్ల సం. | సర్వే నెం. | వర్గము | విస్తీర్ణం |
| 133 | మామిడి తోట | - | - | - | - |

ఈ నోటిఫికేషన్ భూసేకరణ, పునరావాసం మరియు పునరావాస చట్టం 2013 (నెం.30/2013)లోని నిబంధన 11(1) ప్రకారం సరసమైన పరిహారం మరియు పారదర్శకత వివరముల కొరకు కార్యాలయం పని సమయములో ఏదైనా పని దినమున జిల్లా కలెక్టర్, వనపర్తి లేదా భూ సేకరణ అధికారి & స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ (యల్.ఎ.) కార్యాలయం, ఆర్.యల్.ఐ.ఎస్.పి.-II, పెబ్బేర్, Hq.at I.D.O.C Building వనపర్తి యందు భూమి యొక్క ప్రణాళికను పరిశీలించవచ్చు.

తెలంగాణ ప్రభుత్వ/జిల్లా కలెక్టర్ తరువున భూ సేకరణ అధికారి & స్పెషల్ డిప్యూటీ కలెక్టర్, యల్.ఎ.ఆర్.యల్.ఐ.పి.II పెబ్బేర్ వద్ద మరియు అతని సిబ్బందికి భూమిపైకి ప్రవేశించడానికి మరియు భూమిని తనిఖీ చేయడానికి, ఏదైనా భూమిని తీసుకోవటానికి, త్రవ్వటానికి లేదా బోర్ వేయుటకు అధికారం ఇచ్చుటకు మరియు చెప్పిన చట్టంలోని సెక్షన్ 12 అమలు చెయ్యడానికి పేర్కొన్న విధంగా వారి పనిని సరిగ్గా అవసరమైన అన్ని చర్యలను తీసుకోవచ్చు.

చట్టం యొక్క సెక్షన్ 11(4) ప్రకారం, జిల్లా కలెక్టర్ ముందస్తు అనుమతి లేకుండా ఈ ప్రకటన ప్రచురించిన తేది నుంచి భూమి యొక్క ఏదేని లావాదేవీలు అనగా అమ్మకాలు/కొనుగోలు మొదలైనవి లేదా అటువంటి భూములపై ఏదేని ఋణభారములు సృష్టించుటకు కారణమగుట చేయకూడదు లేదా భూమి యొక్క ఏదైనా లావాదేవీకి కారణం కాకూడదు లేదా ముందస్తు అనుమతి లేకుండా నోటిఫికేషన్ ప్రచురించిన తేదీ నుండి అటువంటి భూమిపై ఏదైనా ఆక్రమణలను సృష్టించకూడదు.

2013-భూ సేకరణ చట్టంలోని సెక్షన్ 15 అనుసరించి ప్రతిపాదిత భూసేకరణ పై ఏమైనా అభ్యంతరములుగాని/ఆక్షేపణలుగాని, ఉన్న యెడల సంబంధిత వ్యక్తులు ఈ ప్రకటన ప్రచురించబడిన తేది నుండి 60 (అరవై) దినములలోగా భూ సేకరణ అధికారి & స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ (యల్.ఎ.) కార్యాలయం, ఆర్.యల్.ఐ.ఎస్.పి.-II, పెబ్బేర్, Hq.at I.D.O.C వనపర్తి గారి ఎదుట అభ్యర్థనలు చేసుకోవచ్చును.

సం/- ప్రత్యేక ఉప కలెక్టరు, భూసేకరణ ఆర్.ఎల్.ఐ.ఎస్.పి., యూనిట్-2, పెబ్బేర్ — సం/- అదనపు కలెక్టర్, వనపర్తి — సం/-జిల్లా కలెక్టర్ వనపర్తి

DIPR.NO: 172/LA/PP/Advt/Pub/2024-25


# స్కిల్ యూనివర్సిటీతో కలిసి పనిచేసేందుకు పోటీపడుతున్న అంతర్జాతీయ వర్సిటీలు

## వరల్డ్ తెలుగు ఐటి కౌన్సిల్ చైర్మన్ సందీప్ మఖ్తాల

### అంతర్జాతీయ అంగీకార పత్రాలను మంత్రి శ్రీధర్‌బాబుకు అందించిన చైర్మన్



అంతర్జాతీయ వర్సిటీల అంగీకార పత్రాలను మంత్రి శ్రీధర్‌బాబుకు అందించిన వరల్డ్ తెలుగు ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ కౌన్సిల్ చైర్మన్ సందీప్ మఖ్తాల తదితరులు

**హైదరాబాద్, ఆగస్టు 2, ప్రభాతవార్త:** రాష్ట్రంలో స్కిల్ యూనవర్సిటీతో కలిసి పనిచేసేందుకు అంతర్జా తీయ స్థాయి యూనివర్సిటీలు పోటీపడుతు న్నాయని వరల్డ్ తెలుగు ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ కౌన్సిల్ చైర్మన్ సందీప్ మఖ్తాల అన్నారు. గురువారం అంతర్జాతీయ యూనివర్సిటీల అంగీకార పత్రాలను మంత్రి శ్రీధర్‌బాబుకు అందించి మాట్లాడారు. స్కిల్స్ యూనివర్సిటీ ద్వారా యువతలో నైపుణ్యాలు వృద్ధి చెందుతా యన్నారు. టి కన్సల్ వేదికగా యూనివర్సిటీ ఆఫ్ టెక్సాస్ ఎట్ డల్లాస్, డర్బన్ యూనివర్సిటీ ఆఫ్ టెక్నా లజీ, సిలికాన్ ఆంధ్రా యూనివర్సిటీ, కేఫ్ పెనివస్యూలా యూనివర్సిటీ ఆఫ్ టెక్నాలజీ, సుల్తాన్ ఖబూస్ యూనివర్సిటీ, యూనివర్సిటీ ఆఫ్ షార్జా, మలేషియా యూనివర్సిటీ ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీలు స్కిల్స్ యూనివర్సిటీతో ఒప్పందం చేసుకుంటున్నా యన్నారు. గ్లోబల్ క్యాంపస్‌లో తెలంగాణ విద్యార్థులు అభ్యసించేందుకు యంగ్ ఇండియా స్కిల్ వర్సిటీ ఎంతో ఉపకరి స్తుందన్నారు. నైపుణ్యాలు వృద్ధి చెందిన తరువాత సునాయా సంగా యువతకు ఉద్యోగ అవకాశాలు వస్తాయ న్నారు. అనంతరం మంత్రి శ్రీధర్‌బాబు యూనివర్సిటీ ఆఫ్ టెక్సాస్ ఎట్ డల్లాస్ డైరక్టర్ డా.జెతో ఫోన్‌లో మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం స్కిల్స్ యూనివర్సిటీకి తమ సహకారం అందిస్తామని డా.జె తెలిపారు. మంత్రిని అమెరికాలోని తమ వర్సిటీకి రావాలని ఆహ్వానించారు. టీటీ, డబ్ల్యుటిఐటిసితో కలిసి ప్రభుత్వం చేపడుతున్న ఏఐ ఇంటర్నేషనల్ ఇంటర్న్‌షిప్ ప్రోగ్రా గురించి డా.జెకి మంత్రి వివరించారు. మంత్రి కలిసిన వారిలో డబ్ల్యుటిఐటిసి హెచ్‌టిఐటిసి హెచ్ఆర్ కౌన్సిల్ చైర్మన్ మద్దెల రాంచందర్, ఈశ్వర్ కొండుకూరి, శివప్రసాద్ ఉన్నారు.

# అప్పు చెల్లించమని అడిగిన వృద్ధురాలి హత్య

**నార్కట్‌పల్లి, ఆగస్టు 2, ప్రభాతవార్త :** అప్పును ఇచ్చి తిరిగి ఇవ్వమని అడిగిన పాపానికి ఓ వృద్ధురాలు దారుణ హత్యకు గురైన ఘటన నల్లగొండ జిల్లా నార్కట్‌పల్లి మండలంలోని బ్రాహ్మణపల్లెంల గ్రామంలో గురువారం రాత్రి చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. ఆ గ్రామానికి చెందిన వృద్ధురాలు జానకమ్మకు చౌటుప్పల్‌కు చెందిన రెబ్బ సత్తయ్యతో వివాహం జరిగింది. ఆమెకు సంతానం లేకపోవడంతో ఆయన మరో వివాహం చేసుకోవడంతో ఆమె సుమారు 30 ఏళ్ల క్రితం పుట్టింటికి వచ్చి ఇక్కడే ఉంటుంది.

తల్లిదండ్రులు కూడా మెటీ చెందటంతో ఆమె ఒంటరిగా నివసిస్తోంది. అదే గ్రామానికి చెందిన కొలను రంగమ్మకు రూ. లక్ష అప్పుగా ఇచ్చింది. తిరిగి ఇవ్వాలని పలుమార్లు అడిగింది. దీంతో అప్పు తీసుకున్న రంగమ్మ తన కుమారుడు కొలను కార్తీక్‌కు ఈ విషయం చెప్పింది దీంతో కార్తీక్ శుక్రవారం తెల్లవారుజామున వృద్ధురాలు జానకమ్మ ఇంటికి వెళ్లి ఆమెను గొంతును నులిమి హత్యచేశారు. తెల్లవారినా కూడా జానకమ్మ లేకపోవడంతో చుట్టు ప్రక్కల వారు వెళ్లి చూసేసరికి కార్తీక్ ఇంటి నుండి పరిగెత్తడం గమనించారు. వెంటనే లోపలికి వెళ్లి చూసేసరికి అప్పటికే జానకమ్మ మృతి చెందింది.

దుండగుడు జానకమ్మను హత్యచేసి, ఆమె మెడలోని బంగారు ఆభరణాలు సైతం దోచుకెళ్లినట్లు స్థానికులు పోలీసులకు సమాచారం అందించారు. వెంటనే ఘటనా స్థలాన్ని డిఎస్పీ శివరాంరెడ్డి సీఐ నాగరాజుతో కలిసి పరిశీలించారు. మృతురాలి సపత్ని కుమారుడు రెబ్బ యాదగిరి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ క్రాంతి కుమార్ తెలిపారు.

# ధరణి, నగర అభివృద్ధిపై మాట్లాడే అవకాశం ఇవ్వలేదు

## కామారెడ్డి ఎమ్మెల్యేవెంకటరమణారెడ్డి

**హైదరాబాద్, ఆగస్టు 2, ప్రభాతవార్త:** ధరణి ,హైద రాబాద్ నగర అభివృద్ధిపై అసెంబ్లీలో జరిగిన షార్ట్ డిస్కర్షన్‌లో కాంగ్రెస్ ఎమ్మెల్యేలు 7మందికి మాట్లాడే అవకాశం ఇస్తే తమపార్టీకి కేవలం ఒక్కరికే అవకాశం ఇచ్చారని కామారెడ్డి ఎమ్మెల్యే కాటిపల్లి వెంకటరమణారెడ్డి అన్నారు. అసెంబ్లీ మీడియా పాయింట్ వద్ద మామాట్లాడుతూ పైలెట్ ప్రాజెక్ట్ లేకుండా చేసిన ప్రాజెక్ట్ కాబట్టి ధరణి విఫలమైందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం దానికి ఏపేరు పెట్టినా పర్వాలేదు కానీ రైతులకు న్యాయం జరిగే విధంగా ఉండాలన్నారు. కెసిఆర్ ధరణిలో తీసేసిన కబ్జా కాలమ్‌ను ఖచ్చితంగా ఉంచాలన్నారు. అలాగే విఆర్‌వో, విఆర్ఏ వ్యవస్థను తిరిగి తీసుకురావాలన్నారు. అలాగే నిజాం నవాబును సిఎం రేవంత్‌రెడ్డి పొగడటాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. నిబంధనలకు విరుద్ధంగా మెట్రో స్టేషన్లపై హోర్డింగ్‌లు పెడుతున్నారని ఇది ఐదువందల కోట్ల స్కాం అన్నారు. దీనిపై చర్యలు అవసరమన్నారు. ఇలా రంధ్రాలు పెట్టి బ్రిడ్జికి హోర్డింగ్‌లు పెడితే అంది ఉంటుందా అని ప్రశ్నించారు. దీనివల్ల జిహెచ్ఎంసికి లాభం లేదని దాన్ని తీసే యాలన్నారు.

# ఎస్పీడిసిఎల్ సిఎండి పొలం బాట

## విద్యుత్ సమస్యలపై రైతులతో ముఖాముఖి

**హైదరాబాద్, ఆగస్టు 2, ప్రభాతవార్త:** క్షేత్ర స్థాయిలో ఎదుర్కొంటున్న విద్యుత్ సమస్యలను గుర్చి ఉత్తర తెలంగాణ విద్యుత్ పంపిణీ సంస్థ (ఎన్పీడీసీఎల్) సిఎండి వరుణ్‌రెడ్డి రైతులతో ముఖాముచ నిర్వహించారు. దీనికి సంబంధించి పొలం బాట కార్యక్రమం కింద వరుణ్‌రెడ్డి రైతులలో ముచ్చటించారు.

విద్యుత్ సరఫరా వ్యవసాయ మోటార్లకు సంబంధించిన స్థితిగతులను గుర్చి రైతులను అడిగి తెలుసుకున్నారు. వారి నుండి విద్యుత్ సరఫరా, వోల్టేజీ తదితర వివరాలను తీసుకున్నారు. లూజ్ లైన్స్, మిడిల్ పోల్స్ తదితర సమస్యాత్మక విషయాలను గూరించి ఆరా తీశారు. అలాగే విద్యుత్ లైన్ల, ట్రాన్స్ఫార్మర్లలో లోపాలను సరిచేసే అంశాలను ప్రస్తా వించారు. వంగిపోయిన విద్యుత్ స్తంభాలు, లూజు లైన్లను మరమ్మ తులు చేస్తున్న విద్యుత్ సిబ్బందికి సహకరించాలని రైతులకు విజ్ఞప్తి చేశారు.

### మంత్రుల మార్ఫింగ్ వీడియోపై కేసు నమోదు

**హైదరాబాద్, ఆగస్టు 2, ప్రభాతవార్త:** మంత్రులు సీతక్క, పొన్నం ప్రభాకర్‌ల వీడియోలను గుర్తు తెలియని వ్యక్తులు మార్ఫింగ్ చేసి సోషల్ మీడి యాలో పోస్టు చేయడంపై హైదరాబాద్ సైబర్‌క్రైం పోలీసు స్టేషన్‌లో కేసు నమోదయింది. మంత్రులు సీతక్క, పొన్నం ప్రభాకర్‌ల తరపున వారి న్యాయవాదులు ఈ ఫిర్యాదు చేయ గా దీనిపై సైబర్ క్రైం పోలీసులు కేసు నమోదు చేసుకుని విచారణ చేబట్టారు. గురువారం నాడు అసెంబ్లీలో మంత్రులు సీతక్క, పొన్నం ప్రభాకర్ మాట్లాడు తున్న దృశ్యాలను కొందరు మార్ఫింగ్ చేసి సోషల్ మీడియాలో అసభ్యకరంగా పోస్టు చేశారు. దీనిపై మీమ్స్ పెట్టి ఇష్టానుసారం ట్రోలింగ్ చేయ సాగారు. ఈ ఘటనపై మంత్రు లు సీతక్క, పొన్నం ప్రభాకర్ అసెంబ్లీలో స్పీకర్ గడ్డం ప్రసాద రావుకు ఫిర్యాదు చేశారు. సిఎం రేవంత్ రెడ్డి కూడా ఈ ఘటనపై తీవ్రంగా ఆగ్రహం వ్యక్తం చేశారు.

# స్థానిక సంస్థల విలీన ప్రక్రియను వ్యతిరేకిస్తున్నాం

## బిజెపి మాజీ ఎమ్మెల్యే ఎన్‌విఎస్ఎస్ ప్రభాకర్

**హైదరాబాద్, ఆగస్టు 2, ప్రభాతవార్త:** ప్రజాభిప్రాయానికి భిన్నంగా, అధికారాన్ని కేంద్రీకృతం చేయాలనే యావతో కాంగ్రెస్ ప్రభుత్వం కసరత్తు చేస్తున్న స్థానిక సంస్థల విలీన ప్రక్రియను వ్యతిరేకిస్తున్నట్లు బిజెపి మాజీ ఎమ్మెల్యే ఎన్‌విఎస్ఎస్ ప్రభాకర్ అన్నారు. శుక్రవారం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడారు. నిపుణుల సూచనలు తీసుకోకుండా సంబంధిత ప్రజాప్రతినిధులతో చర్చించకుండా జిహెచ్ఎంసి పరిధిని విస్తరించేలా రాష్ట్ర ప్రభుత్వం ఏకపక్షంగా వ్యవహరించడాన్ని తప్పుపట్టారు. 15 సంవత్సరాల క్రితం శివారుల్లో ఉన్న ఉప్పల్, కాప్రా, కుత్బుల్లాపూర్ లాంటి మున్సిపాలిటీలను విలీనం చేసినా, ఇప్పటికీ ఈ ప్రాంతాలలో అసమర్థ పాలతో అభివృద్ధి కుంటుపడిందన్నారు. మరోవైపు హైదరాబాద్ మహానగరంలో మ్యాన్‌హోల్ మరణాలకు, కుంగిన నాలాలకు, కూలుతున్న భవనాలకు, కాలుతున్న భవనాలకు, ట్రాఫిక్ జాంలకు, కాలుష్య కోరలకు కేరాఫ్‌గా మిగిలిందన్నారు. రాష్ట్రంలో గత ప్రభుత్వాలతో పాటు ప్రస్తుతం కాంగ్రెస్ సర్కార్ నిజాం నాటి భూగర్భ డ్రైనేజీని ఆధునీకరించలేదన్నారు. స్థానిక సంస్థల విలీనానికి ముందు స్థానిక ప్రజల నుంచి ప్రజాభిప్రాయం తీసుకోవాలని సంబంధిత పార్లమెంటు సభ్యులు, స్థానిక పురపాలక సంఘాల చైర్మన్‌లు, కౌన్సిలర్లతో, కార్పోరేషన్ల మేయర్లు, కార్పోరేటర్లతో విస్తృతస్థాయి చర్చలు జరపాలన్నారు. లేకపోతే కాంగ్రెస్ ప్రభుత్వ వైఖరికి వ్యతిరేకంగా పౌరులకు నిర్ణయాలకు అనుగుణంగా బిజెపి తగిన కార్యాచరణతో ముందుకెళ్తుందన్నారు.


**The Singareni Collieries Company Limited**
(A Government Company)
Regd. Office: KOTHAGUDEM- 507101, Telangana.
**E-PROCUREMENT TENDER NOTICE**

Tenders have been published for the following Services/Material Procurement through e-procurement platform. For details, please visit https://tender.telangana.gov.in-or- https://www.scclmines.com

**NIT/Enquiry No. - Description / Subject - Last date and time for Submission of bid(s).**

**EST24O0044 Date: 23.07.2024** - Procurement of 230V, 30W well glass LED Luminary to STPP, Jaipur, Mancherial, Telangana - **16.08.2024 - 12:01 P.M.**

**EST24O0045 Date: 24.07.2024** - Procurement of ABB Make motor protection and feeder protection numerical relays and its spares to STPP, Jaipur, Mancherial, Telangana - **16.08.2024 - 12:01 P.M.** **ED(Head of Plant), STPP**

**E1724O0143** - Procurement of HP make Plotter Cartridges & Print heads for HP Plotters on Rate Contract basis for a period of 2 years - **17.08.2024 - 17:00 Hrs.**

**E0224O0145**- Procurement of Tooth points and Adapters for Tata-Hitachi EX2600, EX1900 & EX1200 Hydraulic Shovels under Rate Contract for a period of 1 year - **17.08.2024 - 17:00 Hrs.**

**E0324O0139**- Procurement of Medical and Dental X-Ray films for use at SCCL Hospitals on Rate Contract basis for a period of 2 years - 19.08.2024 - 17:00 Hrs.

**E2124O0147**- Design, Manufacture, Supply, Erection, Testing & Commissioning of Eight Passenger Gearless with Machine Room Elevator for 3 stops, 3 levels & 3 openings along with 3 Years CMC at Epi-center Building Corporate, Kothagudem. - **20.08.2024 - 17:00 Hrs.**

**C0324O0146** - Empanelment of agencies for supply of medicines to officers and staff of SCCL, Singareni Bhavan, Red hills, Hyderabad for a period of two years - **17.08.2024 - 10:30 Hrs.** **GM (MP)**

**NIT/Enquiry No. - Description / Subject / Estimated Contract Value - Last date and time.**

**RG2/CVL/ET-67/2024-25** - Dismantling of old RCC slab & re-roofing with pre-painted sheets including misc. connected works to blasting section at Krushibhavan, OCP-III, RG-I1 area Godavarikhani, Dist: Peddapalli, TS. **Rs.35,11,462/- - 08.08.2024 - 04.30 P.M.**

**RG2/CVL/ET-69/2024-25** - Maintenance and repair works to filter bed and repairs to water supply lines for the year 2024-25 and 2025-26 (2years) at Krushibhavan at OCP-III, RG-II area, Godavarikhani, Dist: Peddapalli, TS. **Rs.31,72,845/- - 08.08.2024 - 04.30 P.M.** **Dy. GM (Civil), RG 2**

PR/2024-25/ADVT/STPP/MP/RG2/30

**DIPR.No.2373-PP/CL/Advt/1/2024-25, Dt: 02.08.2024**

వార్త

బలమైన విశ్వాసం గల వ్యక్తి హృదయాన్ని కష్టనష్టాలేవీ ప్రభావితం చేయలేవు. బలహీనమైన నమ్మకం గల వ్యక్తి ఏ చిన్న కష్టం వచ్చినా చలించిపోతాడు.

-రామకృష్ణ పరమహంస

# ప్రభుత్వ విద్యకు తగ్గుతున్న ఆదరణ

ఒకనాడు ఎంతో పవిత్రంగా భావించి ఆరాధించి, పూజించిన విద్య రానురాను అంగడి సరుకుగా మారిపోతున్నది. ప్రస్తుతం విద్య ఒక వ్యాపారంగా రూపుదాల్చింది. విద్యనే కాదు విద్యార్థులతోసహా ఏకంగా విద్యాసంస్థలను అమ్ముకునే దురదృష్టపు రోజులు దాపురించాయి. విద్యాశాఖ అసమర్థతకు నిదర్శనంగా విద్యావ్యాపారం తెలుగు రాష్ట్రాల్లోనేకాదు ఆ మాటకొస్తే దేశవ్యాప్తంగా రోజురోజుకు విస్తరించిపోతున్నది. ప్రైవేట్ రంగంలో విద్యావ్యాపారం వెర్రితలలు వేస్తున్నది. లాభసాటిగా ఉన్నఈ వ్యాపారంలో గతంలో ఇతర వ్యాపారాలు చేసేవారు, కాంట్రాక్టర్లు, అన్నింటికంటే ముఖ్యంగా రాజకీయనాయకులు నేరుగా భాగస్వాములు అవుతున్నారు. విద్యాశాఖలో పటిష్టమైన చట్టాలున్నా అమలు చేయగలిగిన సామర్థ్యం గల అధికారగణం ఉన్నా పరిస్థితి రానురాను అగమ్యగోచరంగా మారుతున్నది. వాస్తవంగా చూస్తే ఒకనాడు ప్రభుత్వ పాఠశాలలే తప్ప ప్రైవేట్ బడులు లేవు. ఎక్కడో పట్టణాల్లో, నగరాల్లో నడిచేవి. వాటిల్లో కూడా వ్యాపార ధోరణులు కన్పించేవి కావు. లాభనష్టాలతో సంబంధం లేకుండా కేవలం సేవాదృక్పథంతో విద్యా సంస్థలు సేవలు అందించేవి. నిర్వాహకులు సామాజిక బాధ్యతగా భావించి ఆ బడులు నడిపేవారు. అందువల్ల ఆనాటి ప్రైవేట్ పాఠశాలలను అరికట్టే అవసరం లేకుండా పోయింది. అందుకే చట్టాల అవసరం తలెత్తలేదు. ఇక ప్రభుత్వరంగంలో కూడా ఆనాడు అంతోఇంతో పటిష్టంగా నడిచేవి. కానీ పరిస్థితులు మారిపోయాయి. పాలకుల అశ్రద్ధ, అరకొర నిధులు, అవినీతి, వీటన్నింటిని మించిన రాజకీయ జోక్యంతో విద్యాప్రమాణాలు నానాటికీ దిగజారిపోతున్నాయి. రాబోయే రోజుల్లో పరిస్థితి ఎలా ఉంటుందోననే ఆందోళనలు వ్యక్తమవుతున్నాయి. బీదాబిక్కి జనం కూడా నాణ్యమైన విద్య ప్రైవేట్ పాఠశాలల్లోనే దొరుకుతుందనే నమ్మకంతో ఆవైపే మొగ్గుచూపుతున్నారు. ఏ మాత్రం ఆర్థిక వసతి లేనివారు మరో దారిలేనివారు విధిలేని పరిస్థితుల్లో ప్రభుత్వ పాఠశాలల బాటపడుతున్నారు. గ్రామాలకు కూడా ఈ ప్రైవేట్ విద్యావ్యాపారం విస్తరిస్తున్నది. ఇక రానురాను ప్రభుత్వ పాఠశాలల పరిస్థితి ఏమిటనేది ప్రశ్నార్థకంగా కన్పిస్తున్నది. ఇటీవల కాలంలో యేడాదియేడాదికి ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థుల సంఖ్య తగ్గిపోతుంటే ప్రైవేట్ రంగంలో పెరిగిపోతున్నారు. ఇది సాక్ష్యాత్తు మొన్న తెలంగాణ ప్రభుత్వం పాఠశాలల విద్యకు సంబంధించిన పద్దును సోమవారం అసెంబ్లీలో ప్రవేశపెట్టినప్పుడు విస్తుపోయే విషయాలు వెలుగుచూశాయి. 2021-22 విద్యాసంవత్సరంలో ప్రభుత్వ బడులలో విద్యార్థులు ముప్ఫైలక్షల డెబ్భైఎనిమిదివేల నూట ఎనభైతొమ్మిది మంది ఉండగా, ప్రైవేట్ బడుల్లో ఇరవైఎనిమిది లక్షల అరవైఏడువేల ఐదువందల తొంభైఏడు మంది ఉన్నారు. అయితే 2022-23 విద్యాసంవత్సరం నాటికి ప్రభుత్వ స్కూళ్ల విద్యార్థుల సంఖ్య తగ్గి ప్రైవేట్ స్కూళ్లలో పెరిగిపోయింది. సర్కారు బడుల కంటే ప్రైవేట్ స్కూళ్లల్లో దాదాపు రెండు లక్షల మందికి పైగా విద్యార్థులు అదనంగా అడ్మిషన్లు తీసుకున్నారు. 2023-24 సంవత్సరంలో ప్రభుత్వ స్కూళ్లల్లో చేరేవారి సంఖ్య మరింతగా తగ్గిపోయింది. సర్కారు బడుల్లో ఇరవైఆరులక్షల ముప్ఫైఆరువేల ఆరువందల ముప్ఫైకి పరిమితం కాగా, ప్రైవేట్ బడులలో ముప్ఫైనాలుగు లక్షలకుపైగా ప్రవేశాలు పెరిగిపోయాయి. అంటే దాదాపు ప్రభుత్వ స్కూళ్ల కంటే ప్రైవేట్‌స్కూళ్లల్లో ఏడు లక్షలకుపైగా ఎక్కువ మంది చేరారు. ఇదే పరిస్థితి కొనసాగితే ప్రభుత్వ పాఠశాలల పరిస్థితి ఎటువైపు దారితీస్తుందో. ఎందుకు ఈ పరిస్థితి దాపురిస్తున్నది. కారకులు ఎవరు?కారణాలుఏమిటి? అనేది అటు అధికార వర్గాలకు కానీ, ఇటు పాలకులకు కానీ తెలియందికాదు. ప్రభుత్వ పథకాలు, ఆశయాలు, కాగితాల వరకు బాగానే ఉంటున్నాయి. ఆచరణకు వచ్చే సరికి అసలు సమస్యలే కారణాలవుతున్నాయి. తెలుగు రాష్ట్రాల్లో యేటా వేలాదికోట్ల రూపాయలు వెచ్చిస్తున్నారు. ప్రభుత్వాలు బడిబాట అంటూ పాఠశాలల్లో చేర్పించేందుకు ఎన్నో ప్రోత్సాహకాలు ప్రకటించే ప్రయత్నం చేస్తున్నా ఆశించిన మేరకు ఫలితాలు కన్పించడం లేదు. అన్నిటి కంటే ముఖ్యంగా పాఠశాలల్లో కనీస వసతుల కొరత తీవ్రంగా కన్పిస్తున్నది. తెలంగాణ రాష్ట్రంలోనే పరిశీలించినా వేలాది ఉపాధ్యాయ పోస్టులు ఖాళీగా ఉన్నట్లు అంచనా. ఇక ప్రభుత్వ పాఠశాలల్లో మంచినీరు, మరుగుదొడ్లు వంటి కనీస వసతులు లేకపోవడంతో బాలికలుపడుతున్న ఇబ్బందులు అన్నీఇన్నీకావు. ఏడున్నర దశాబ్దాలు దాటిపోయినా అందరికి విద్య అందించాలన్న లక్ష్యం కనుచూపుమేరలో కన్పించడం లేదు. దేశాభివృద్ధికే కాదు మానవజాతి అభ్యున్నతికి విద్య పునాది అనేది నిర్వివాదాంశం. ఆరేళ్ల నుంచి పద్నాలుగేళ్ల బాలబాలికలందరికీ ఉచిత విద్య అందించాలనే కార్యక్రమం పదేళ్లలో పూర్తి చేయాలని స్వాతంత్ర్యం రాగానే పెద్దలు నిర్ణయించారు. ఆ సంకల్పం కాగితాల్లోనే కన్నుమూసింది. ఇక డిపెప్, ఎపెప్ సర్వశిక్ష అభియాన్ వంటి కార్యక్రమాలు చేపట్టి దేశవ్యాప్తంగా లక్షలాది కోట్ల రూపాయలు వెచ్చించారు, వెచ్చిస్తున్నారు. కానీ లక్ష్యాన్ని చేరుకోలేకపోతున్నారు. ఇప్పటికైనా పాలకులు కళ్లు తెరవాలి. బాలబాలికలను భావిపౌరులుగా తీర్చిదిద్దాల్సిన ప్రభుత్వరంగంలోని విద్యా వ్యవస్థను ఇంతటి దారుణ పరిస్థితుల్లోకి నెట్టడం సమంజసంకాదు. ఇప్పటికైనా విద్యావ్యాపారాన్ని ఆపకపోతే భవిష్యత్తులో ఎలాంటి విపరీత ధోరణులు చోటుచేసుకుంటాయో ఊహిస్తేనే భయాందోళనలు కలుగుతాయి. విద్యను వ్యాపారంగా మార్చేవారిపై ఉక్కుపాదం మోపాలి. అలాగే ప్రభుత్వ రంగంలో విద్యా ప్రమాణాలను పెంచేందుకు అవసరమైన అన్ని చర్యలు చేపట్టాలి.

బలీయమైన విశ్వాసాలకు, నైతిక సూత్రాలకు కట్టుబడని వారు ఏ పార్టీలో ఉన్నా వారికి ఆ పార్టీకి కూడా క్షేమం కలగదు.



అండర్సన్

మీలో మార్పు రావడం అన్నది ఎంత కఠినమైన విషయమో తెలుసుకోండి. అప్పుడు ఇతరుల్ని మార్చడం అన్నది ఎంత కష్టమైనదో తెలుస్తుంది.



జాకబ్ బ్రౌడే

# మాటలకు అందని మహా విషాదం

**థర్మల్ విద్యుత్ కేంద్రాలు, పరిశ్రమలు నదీలోయ ప్రాజెక్టుల కోసం యధేచ్ఛగా అడవులను నరికివేస్తున్నారు. పర్యావరణానికి జరుగుతున్న నష్టంతో ఉష్ణోగ్రత పెరిగి ప్రపంచంలోని తీరప్రాంతాలు, దీవులతోసహా అనేక దేశాలు ముంపునకు గురయ్యేప్రమాదం ఉందని ఏనాడో పర్యావరణ శాస్త్రవేత్తలు హెచ్చరించారు. ప్రకృతితో ఇలా మనిషి ఆటలాడుకుంటుంటే అందుకు ప్రతీగా ప్రకృతి తీవ్రంగానే స్పందిస్తున్నది. పర్యావరణ సమతుల్యం దెబ్బతిన్నకారణంగా సకాలంలో వర్షం కురవకపోవడం, కురిస్తే ఒకేసారి, ఒకే ప్రాంతంలో కుంభవృష్టి కురవడం ఇటీవల కాలంలో పెరిగిపోతున్నది. అంతేకాదు వరదలు, తుఫాన్‌లతోపాటు భూకంపాలు లాంటి ఉపద్రవాలు చోటుచేసుకుంటున్నాయి.**

దామెర్ల సాయిబాబ

తమలపాకుతో నువ్వట్లంటే తలుపు చెక్కతో నేనిట్లంటా అన్నట్లుగా వ్యవహరిస్తుంది మానవాళితో ప్రకృతి. విశ్వవ్యాప్తంగా మానవ తప్పిదాల వల్లనే ఉపద్రవాలు ఒకదాని వెంట ఒకటి తోసుకువస్తున్నాయి. అపార ప్రాణ,ఆస్తి నష్టాలకు కారణాలవుతున్నాయి. పర్యావరణానికి మానవుడు తలపెట్టిన హాని అంతకు రెట్టింపుస్థాయిలో మానవజీవనంపై పడుతున్నది. ఇందుకు ప్రధానంగా తప్పుపట్టాల్సింది, నిందించాల్సింది మానవుడినే. మానవుని పర్యావరణ విధ్వంస చర్యలే ఈ బీభత్సానికి, విపత్తులకు కారణాలవుతున్నాయని ఎన్నో అధ్యయనాలు స్పష్టం చేస్తున్నాయి. పర్యావరణాన్ని కాపాడుకోలేకపోతే మానవుడి మనుగడే భవిష్యత్తులో ప్రశ్నార్థకంగా మారుతుందని ఎందరో పర్యావరణ శాస్త్రవేత్తలు, ప్రేమికులు దశాబ్దాల తరబడి పదేపదే ఆందోళనలు వెలిబుచ్చుతున్నా పట్టించుకునే నాథుడే లేకుండాపోతున్నారు. తాజాగా కేరళ రాష్ట్ర వయనాడ్ జిల్లాలో ప్రకృతి సృష్టించిన జలప్రళయం అంతులేని విషాదాన్ని మిగిల్చింది. భారీ వర్షాలకు కొండచరియలు విరిగిపడి ఊళ్లకు ఊళ్లనే శవాల దిబ్బలుగా మార్చేసింది. దేవతలు నడయాడిన దేవభూమిగాచెప్పుకుంటున్న కేరళరాష్ట్రంలో మొన్నసోమవారం అర్ధరాత్రిప్రకృతి చేసిన విలయతాండవానికి మూడువందల మందికిపైగా కొండరాళ్లు, బురదమట్టి కింద సజీవసమాధిఅయిపోయారు. మరెందరో గల్లంతయ్యారు. ఇంకా ఇప్పటికీ ఇతిమిద్ధంగా స్పష్టంగా ప్రాణనష్టాన్ని గూర్చి అంచనా వేయలేకపోతున్నారు. ఇళ్లు నామరూపాలు లేకుండాపోయాయి. చెట్టుకొకరు, పుట్టకొకరు చెల్లాచెదురుకాగా మిగిలి ఉన్నవారిని చూసిన కళ్లన్నీ చెమ్మగిల్లుతున్నాయి. మొత్తం ఆ గ్రామాలు మృత్యువు దిబ్బలుగా మారిపోయాయని చెప్పొచ్చు. కుటుంబ సభ్యులను పోగొట్టుకున్న మిగిలి ఉన్నవారి పరిస్థితి వేదనాభరితంగా ఉంది. చురాల్‌మాల్ పట్టణానికి చెందిన జయన్ అనే వ్యక్తి సోమవారం రాత్రి నిద్రిస్తున్న సమయంలో ఒక్కసారిగా వరద వస్తున్న శబ్దం వినిపించడంతో ఇంటి నుంచి బయటకు వచ్చారు. అప్పుడే ప్రజలంతా పెద్దగా అరుస్తూ భవనాలపై ఎక్కుతూ కన్పించడం, విద్యుత్ సరఫరా నిలిచిపోవడం, చీకటిలో దిక్కుతోచని స్థితిలో ఆయన ప్రాణాలు కాపాడుకునేందుకు ఒక భవనంపైకి ఎక్కాడు. మరుక్షణం ఒక్కసారిగా ఆ ప్రాంతాన్ని వరద ముంచెత్తింది. ఆ సంఘటనలో ఆయన భార్యతోపాటు దాదాపు పదకొండు మంది కుటుంబ సభ్యులు ఆచూకి లేకుండాపోయింది. మరొకచోట ఇంటిముందు ఉన్న ఆవు పెద్దగా అరుస్తుండడంతో బయటకు వచ్చిన యజమాని వరదను చూసి కుటుంబ సభ్యులను లేపి ఎత్తుప్రదేశాలకు వెళ్లిపోయారు. కానీ ఆయన ఆ తొందరలో కట్టేసి ఉన్న ఆవును విడిచిపెట్టడం మరిచిపోయాడు. వరద తగ్గిన తర్వాత చూసే సరికి ఆయన ఇల్లు, ఆవుతోసహా నామరూపాలు లేకుండా పోయాయి. తమ ప్రాణాలు కాపాడిన ఆవు మృతదేహమైనా దొరుకుతుందేమోనని ఆయన విలపిస్తూ వెతుకుతుండడం అందరి హృదయాలను కలచివేస్తున్నది. ఇలాంటి హృదయవిదారక సంఘటనలు ఎన్నో వినిపిస్తున్నాయి, కనిపిస్తున్నాయి. కేరళకు ఇలాంటి విపత్తులు రావడం ఇది మొదటిసారి కాదు చివరిది కూడా కాకపోవచ్చు. ముఖ్యంగా జూన్‌నుంచి సెప్టెంబర్ వరకు వచ్చేవర్షాలు, వరదలు వారికి మృత్యుపాశాలవుతున్నాయి. భారతదేశ పటంలో పడమటివైపున గుజరాత్ నుంచి మొదలై మహారాష్ట్ర, కర్ణాటక, గోవా, కేరళ మీదుగా తమిళనాడులోని కన్యాకుమారి దాకా దాదాపు పదహారు వందల కిలోమీటర్ల పొడవున పశ్చిమకనుమలు ఒక పచ్చటి గీతలాగా విస్తరించి ఉన్నాయి. దాదాపు ఇరవైఐదు కోట్ల జనాభావరకు నీటివనరులు అందించే జలప్రదాత ఈపశ్చిమ కనుమలు కృష్ణా, గోదావరి, కావేరి వంటి ప్రధాన నదులకు తుంగ, భద్ర, బీమా, మలప్రభ, ఘటప్రభ, హేమావతి, కాబిని వంటి ఉపనదులకు పుట్టినిల్లు. దాదాపు మూడువందల

## ఒక్క మాట

ఇరవైఐదుకుపైగా జీవజాతులు ఈ పశ్చిమ కనుమల ఆధారంగా జీవనం సాగిస్తున్నాయి. ఇంతటి జీవవైవిధ్యానికి, పర్యావరణ అద్భుతాలకు ఆటపట్టు అయిన పశ్చిమ కనుమలపై మానవుడు చేస్తున్న విధ్వంసం అంతాఇంతా కాదు. పర్యావరణాన్ని కాపాడడం అటుంచి తూట్లుపొడవడం దురదృష్టకరం. ఆప్రాంతంలో జరుగుతున్న విధ్వంసంతో జరుగుతున్న నష్టాన్ని దృష్టిలోఉంచుకొని పశ్చిమకనుమల స్థితిగతులపై అంచనావేయడానికి 2010మార్చిలో అప్పటి కేంద్ర పర్యావరణశాఖ మాధవ గాడ్గిల్ అధ్యక్షతన పద్నాలుగు మంది సభ్యులతో కమిటీని ఏర్పాటు చేశారు. అధ్యయనం అనంతరం అద్భుతమైన జీవావరణానికి అంతరించిపోయే ముప్పును ఎదుర్కొంటున్న జీవజాతులకు ఆలవాలమైన పశ్చిమ కనుమలను పర్యావరణపరంగా అత్యంత సున్నితమైన మూడు జోన్లుగా విభజించి చర్యలు తీసుకోవాలంటూ ఆ కమిషన్ 2011ఆగస్టు 31న కేంద్రానికి నివేదిక సమర్పించింది. దేశ పడమటి తీరాన గుజరాత్ నుంచి తమిళనాడు దాకా ఆరు రాష్ట్రాలపరిధిలో విస్తరించి ఉన్న పశ్చిమ కనుమలు దాదాపు డెబ్భైశాతం ప్రాంతంలో ఎలాంటి వాణిజ్య కార్యక్రమాలకు, మైనింగ్‌కు, అభివృద్ధి పనులకు, నిర్మాణాలకు అనుమతి ఇవ్వకూడదనే లాంటి ఎన్నోసూచనలు కమిషన్ నివేదికలో స్పష్టంచేసింది. 75శాతం ప్రాంతాన్ని పర్యావరణంగా, అతిసున్నితమైన ప్రాంతంగా ప్రకటించాలని ప్రతిపాదించింది. ఆ సూచనలో ఏదో నామమాత్రంగా కొన్నింటిని అమలు చేసినట్లు కన్పించినా క్షేత్రస్థాయిలో ఆచరణకు నోచుకోలేదనే చెప్పొచ్చు. ప్రస్తుతం వయనాడ్‌ను వణికించిన విలయం మానవుల పాపఫలితమేనని గాడ్గిల్ వెల్లడించారు. అక్కడే కాదు హిమాచల్‌ప్రదేశ్‌తో పాటు ఎన్నో రాష్ట్రాల్లో ఈ కొండచరియలు విరిగిపడ్డాయి. ఆకస్మిక వరదలతో ఊళ్లకు ఊళ్లే కొట్టుకుపోవడం సర్వసాధారణమైంది. అభివృద్ధి పేరుతో ప్రభుత్వాలు చేపడుతున్న కొన్నికార్యక్రమాలు పర్యావరణానికి చేటు తెస్తున్నాయి. ఐక్య రాజ్యసమితి నివేదిక ప్రకారం మరోపదేళ్లలో భారతదేశ జనాభా 145 కోట్లకుపైగా చేరుకుంటుందని, అందుకు తగినట్లుగా దేశంలోని సహజ వనరులపై ఒత్తిడి పెరుగుతుందని ప్రధానంగా అటవీసంపద వేగంగా హరించుకుపోతుందని స్పష్టం చేసింది. భారత్‌లో రోజుకు మూడువందల ముప్ఫైఎకరాలకుపైగా అటవీ భూమి అదృశ్యమైపోతుందని ఐక్యరాజ్యసమితి నివేదికలో వెల్లడించింది. థర్మల్ విద్యుత్ కేంద్రాలు, పరిశ్రమలు నదీలోయ ప్రాజెక్టుల కోసం యధేచ్ఛగా అడవులను నరికివేస్తున్నారు. పర్యావరణానికి జరుగుతున్న నష్టంతో ఉష్ణోగ్రత పెరిగి ప్రపంచంలోని తీరప్రాంతాలు, దీవులతోసహా అనేక దేశాలు ముంపునకు గురయ్యేప్రమాదం ఉందని ఏనాడో పర్యావరణ శాస్త్రవేత్తలు హెచ్చరించారు. ప్రకృతితో ఇలా మనిషి ఆటలాడుకుంటుంటే అందుకు ప్రతీగా ప్రకృతి తీవ్రంగానే స్పందిస్తున్నది. పర్యావరణ సమతుల్యం దెబ్బతిన్నకారణంగా సకాలంలో వర్షం కురవకపోవడం, కురిస్తే ఒకేసారి, ఒకే ప్రాంతంలో కుంభవృష్టి కురవడం ఇటీవల కాలంలో పెరిగిపోతున్నది. అంతేకాదు వరదలు, తుఫాన్‌లతోపాటు భూకంపాలు లాంటి ఉపద్రవాలు చోటుచేసుకుంటున్నాయి. యేటా దాదాపుమూడు వందల ఎనభైకిపైగా ప్రపంచవ్యాప్తంగా ఉపద్రవాలు సంభవిస్తున్నట్లుఅధికార రికార్డులే వెల్లడిస్తుంటే కోట్లసంఖ్యలో బాధితులుగా మారుతున్నారు. లక్షలాదిమంది ప్రాణాలు పోతున్నాయి. ఆస్తుల నష్టం గూర్చి చెప్పాల్సిన పనిలేదు. సాంకేతిక పరిజ్ఞానం ఎంత సంపాదించినా ప్రకృతి ముందు తలవంచని పరిస్థితుల నుంచి మానవుడు ఇంకా బయటపడలేకపోతున్నాడు. మూడేళ్ల క్రితం చైనాలో ప్రకృతి సృష్టించిన విలయం ఇందుకు సజీవసాక్ష్యంగా చెప్పొచ్చు. ఆర్థికంగానో, సాంకేతికంగానో ఎన్నో రంగాల్లో సాటిలేని అభివృద్ధి సాధించామని విర్రవీగే చైనీయులు కూడా ప్రకృతి ముందు తలవంచక తప్పలేదు. ఇంతకుముందు వెయ్యి సంవత్సరాల చరిత్రలో ఎన్నడూలేని విధంగా చైనాలో సెంట్రల్ వానన్ ప్రావెన్సీలో ఒక్కరోజే ఏకంగా 457.5 మిల్లీమీటర్ల కుంభవృష్టి కురిసింది. ఎల్లోనది ఉగ్రరూపం దాల్చి ఆ ప్రాంతాన్ని అంతా ముంచెత్తింది. ప్రజాజీవనం అస్తవ్యస్తమైంది. భారత్‌లో పరిస్థితి మరింత దారుణంగా ఉంది. చిన్నాచితక వానలకు దేశంలోని అనేక నగరాల పరిస్థితి అస్తవ్యస్తంగా మారుతున్నది. ప్రతి వర్షాకాలంలో దేశంలో ఎన్నో నగరాలు వరద ముంపు నుంచి తప్పించుకోలేకపోతున్నాయి. మరోపక్క తుఫాన్‌లు కూడా తీర ప్రాంతాన్ని అతలాకుతలం చేస్తున్నాయి. దివిసీమలో సంభవించిన తుఫాన్ సిరిధాన్యాలతో తులతూగే ఆ ప్రాంతాన్ని శవాల సీమగా మార్చేసింది. ఇప్పటికీ ఆ బీభత్సం గురించి కథలుకథలుగా చెప్పుకుంటారు. 1993లో మహారాష్ట్రలోని లాతూర్‌లో వచ్చిన భూకంపం ఎన్నో కుటుంబాలను చిదిమేసింది. ఇక ఉత్తరాఖండ్ పరిస్థితి అంచనాలకే అందదు. వరదలు ఎప్పుడు ఏ రూపంలో వస్తాయో చెప్పలేని పరిస్థితి. ఏదిఏమైనా ఈ ఉపద్రవాలను నియంత్రించేందుకు పర్యావరణాన్ని కాపాడాల్సిన అవసరం ఎంతైనా ఉంది. ఇంకా ఇలానే నిర్లక్ష్యం చేస్తే భవిష్యత్తులో ప్రకృతి ప్రళయాలకు భారీ మూల్యం చెల్లించక తప్పదు. •

# శాంతిస్థాపన ప్రక్రియలో భారత్ కీలకం

కనుమ ఎల్లారెడ్డి

రష్యా, ఉక్రెయిన్ యుద్ధంలో భారత్ కీలకమని ఆస్ట్రియా ఛాన్సెలర్ నెహామర్ వ్యాఖ్యానించారు. ఆస్ట్రియా ఐరోపాలోనే ఉన్న దేశం. యుద్ధం జరగకూడదు అని భారత్‌తోకలిసి సంయుక్త ప్రకటన చేసింది. ఆస్ట్రియా రాజధాని వియన్నా. ఈ దేశంలో ప్రవహించేనది డాన్యూబ్, ఇక్కడి ప్రజలు జర్మన్ భాష మాట్లాడు తారు. ఎగుమతులలో కలప, యంత్రసామాగ్రి, ఇనుము, ఉక్కు ఉత్పత్తులు ఎగుమతి చేస్తారు. దిగుమతులలో ఆహార పదార్థా లు, ముడిపదార్థాలు మొదలైనవి. ఇప్పుడిప్పుడే వేగంగా అభి వృద్ధి చెందుతోంది. భారత ప్రధానిమోడీ రష్యా పర్యటన ముగించుకుని, ఆస్ట్రియా దేశం వెళ్లడం ప్రాధాన్యతను సంత రించుకుంది. ముఖ్యంగా రష్యా, ఉక్రెయిన్ దేశాల మధ్య కొన సాగుతున్న నేపథ్యంలో ఇరువురు నేతలు తమ అభిప్రాయాలు వెల్లడించారు. ఈ సందర్భంగా మోడీ మాట్లాడుతూ 'ఎటు వంటి జటిల సమస్య అయినా చర్చల తోనే పరిష్కరించుకోవాలని స్పష్టం చేశారు. ఇదే విషయాన్ని ఆస్ట్రియా ఛాన్సెలర్‌తో కూడా చెప్పడం గమనార్హం. 1983 తర్వాత అంటే దాదాపు నలభైఒక్క యేళ్ల తరువాత ఆస్ట్రియా వెళ్లడం ఇదే ప్రథమం. మోడీకి ఆస్ట్రియాలో ఆదేశ విదేశాంగ మంత్రి అలెగ్జాండర్ స్కాలెన్ బర్గ్ స్వాగతం పలికారు. ఇరు దేశాల నడుమ పటి ష్టమైన సంబంధాలు ఉండాలని కోరుకున్నారు. ఇరువురు కూడా విశ్వవ్యాప్తంగా నెలకొన్న వివాదాలు చర్చించారు. ఓ సంయుక్త ప్రకటన విడుదల చేస్తూ 'యుద్ధం అన్నింటికి ప్రధాన శత్రువు, అభివృద్ధి కుంటుపడుతుంది, పౌరులలో ప్రభుత్వం పట్ల వ్యతిరేక భావం ఏర్పడుతుంది. అంతేకాక యుద్ధంలో అమాయకులు ప్రాణాలు కోల్పోవడం మాకు సమ్మతం కాదు అని ఇరువురు నేతలు స్పష్టం చేశారు. రష్యా, ఉక్రెయిన్ దేశాల మధ్యశాంతి పూయాలనే మా అభిమతం అని, మా సహకారం ఉంటుందని పేర్కొన్నారు. నెహామర్ మాట్లాడుతూ రష్యా, ఉక్రెయిన్ దేశాలు పంతాలకు పోకుండా చర్యలు ఫలవంతం చేయాలని, శాంతి కోసం భారత్ తన వంతు కృషి చేస్తుందని నెహామర్ ఆశాభావం వ్యక్తపరిచారు. రష్యా, ఉక్రెయిన్ దేశాల మధ్య చర్చలకు ఆస్ట్రియా ఎప్పుడూ ముందు ఉంటుందని చర్చలు తమ దేశంలో సాగడానికి అను వైన ప్రదేశమని పేర్కొన్నారు. ఇక ఆస్ట్రియా, భారత్ విషయా నికి వస్తే కలసి పనిచేసి బలోపేతం కావాలని అంగీకారం కుది రింది. భారత్‌లో పెట్టుబడులకు ఆస్ట్రియా దేశంలోని కంపెనీ లను మోడీ ఆహ్వానించారు. దానికి ఆస్ట్రియా తన సమ్మతిని తెలియచేసింది. ఆస్ట్రియాతో మాకు ఇచ్చిపుచ్చుకునే ధోరణి ఉందని మోడీచెప్పడం గమనార్హం. మోడీకి అన్నివిధాలమేము అండగా ఉంటామని, ముఖ్యంగా రష్యా, ఉక్రెయిన్ దేశాల మధ్య శాంతి పరిధి ఉండాలని శాంతి స్థాపనకు తమ సమ్మతి నూటికి నూరుపాళ్లు ఉంటుందని శాంతి స్థాపనకు భారతే అత్యంత కీలకమని, ఈ విషయంలో భారత్ శాంతికి ప్రయ త్నాలలో ఆస్ట్రియా తనవంతు సహకారం ఇస్తుందని నెహామర్ ప్రకటించారు. భారత్, ఆస్ట్రియా దేశాల కృషి ఫలించాలి. •

# ప్రజావాక్కు



## అవినీతి అంతం కావాలంటే..

నేడు దేశమంతా అవినీతి అల్లుకుపోవడంతో అన్ని రంగాలలోనూఅవినీతి జలగలు పాతుకుపోయాయి. సామాన్యుడు ప్రభుత్వ కార్యాలయాలకు పనుల కోసం వెళ్లినప్పుడు అక్కడ అవినీతిపరులతో తీవ్ర ఇబ్బందులకు గురవడం చూస్తున్నాం. వారి చేయి తడపకపోతే ఏదొక సమస్యను సృష్టించి, వారిపనిని వాయిదా వేస్తుంటారు. నాయకులు అవినీతిని అంతంచేస్తామని చెబుతారేకాని, ఇలాంటి అవినీతి పరుల ఆగడాలను అదుపు చేయలేకపోతున్నారు. ప్రజలు చేసేదిలేక వారు అడిగినంత ఇచ్చి తమ పనులను చేయించుకోవడానికి అలవాటుపడిపోయారు. ఈ అవినీతి భూతాన్ని అంతంచేయడానికి ఒకబలమైన స్వయం ప్రతిపత్తిగల చట్టం రావాలి. ఆ చట్టాన్ని చిత్తశుద్ధితో అమలు పరిచేవారు కావాలి. అవినీతి లేని సమాజాన్ని చూడాలంటే ప్రతి ఒక్కరూ నీతి నిజాయితీగా ఉండాలి. వృత్తిపరంగా అవినీతిని ఎంతవరకు నిరోధిస్తున్నామన్నది ఎవరికి వారే ఆత్మపరిశీలన చేసుకోవాలి.

-కాయల నాగేంద్ర, హైదరాబాద్

## జాతీయ విపత్తుగా ప్రకటించాలి

కేరళలో విలయతాండవం జరిగింది. ప్రకృతి ప్రకోపించింది. వరద ఉధృతికి వయనాడ్ విలవిల్లాడింది. ఈ విలయానికి దాదాపు మూడు వందల మంది ప్రాణాలు కోల్పోయారు. కేంద్రం హెచ్చరిక జారీ చేసింది అని అమిత్‌షా తెలిపారు. కానీ అది నిజం కాదని ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి పేర్కొనడం గమనార్హం. ఇది ముమ్మాటికీ మానవకల్పితం అని అధికారులు తెలిపారు. విపరీతంగా మైనింగ్ చేపట్టడంవల్ల కూడా ఈ విపరీతానికి కారణంగా చెప్పుకోవచ్చు. దీన్ని జాతీయ విపత్తుగాప్రకటించాలి. కేంద్రం కేరళను అన్ని విధాల ఆదుకోవాలి.

-శ్రిష్టిశేషగిరి, సికింద్రాబాద్

## ఆదర్శపాఠశాలల సమస్యలు పరిష్కరించండి

ఆదర్శపాఠశాలలు164పై ప్రభుత్వందృష్టిపెట్టాలి. ఆదర్శ పాఠశాలలు ప్రారంభం 2013నుండి శాశ్వత సిబ్బందికు సర్వీసు నిబంధనలు లేకపోవడం వలన అనేక న్యాయమైన హక్కులను, ఆర్థికప్రయోజనాలను కోల్పోతున్నారు. ప్రభుత్వం, మంత్రిమండలిలో విద్యావ్యవస్థకు సంబంధించిన అంశాలలో ఆంధ్రప్రదేశ్ ఆదర్శ పాఠశాలల అంశాన్ని కూడా చేర్చి సమస్యలకు పరిష్కారం చూపించాలి.

-బి. సురేష్, నాగర్ కర్నూల్‌జిల్లా

## రైతులకు తోడ్పాటు కీలకం

రాష్ట్రంలో ఎగువరాష్ట్రాల్లో సమృద్ధిగా వర్షాలు పడటంతో, జలాశయాలు నిండుకుండల్లా మారడంతో వ్యవసాయరంగం ఆశావహంగామారింది. అయితే రైతాంగానికి ఏపంటలు వేసుకోవాలి, విత్తనాలు, ఎరువులు అందుబాటులో ఉంచడం, పెట్టుబడులకు రుణసౌకర్యం కల్పించడం, సాగునీరు సక్రమంగా పారేలా చర్యలు తీసుకోవడంపై ప్రభుత్వం శ్రద్ధ చూపాలి. వ్యవసాయశాఖ, జలవనరుల శాఖ సమన్వయంతో పనిచేస్తూ, రైతులకు అందుబాటులోఉండాలి. మరోవైపు గ్రామాల్లో రహదారులు, వాగులు, వంకలు, చెక్‌డ్యాంలు, ఎత్తిపోతల పథకాలు గతపాలకుల నిర్వాకంతో శిథిలావస్థలో ఉన్నాయి. ఇటువంటి క్లిష్టపరిస్థితుల్లో రైతులకు ప్రభుత్వం వెన్నుదన్నుగా నిలవాలి. అప్పుడే గ్రామీణ, రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ మెరుగుపడతాయి.

-గరిమెళ్ల రామకృష్ణ, ముస్తాబాద, కృష్ణాజిల్లా

## ధాన్యం సొమ్ముకోసం ఎదురుచూపు

ఎన్నో ఆశలతో గత రబీ పంటను రైతు భరోసా కేంద్రాలకు తరలించిన రైతులకుఎదురుచూపులు తప్పడంలేదు. ఈ నగదు కోసం సుమారు 75రోజులుగా 25వేల మంది రైతులు ఎదురు చూపులు చూస్తున్నారు. ప్రభుత్వాలు, పాలకులు మారినా రైతుల పరిస్థితి రోజురోజుకి మరింత దయనీయంగా మారుతుంది. ప్రతియేడాది సాగులోకష్టనష్టాలను ఎదుర్కొని ముందుకు సాగిన రైతుకు ధాన్యం సొమ్ముసకాలంలో అందక విసుగు చెందుతున్నారు. ఒకపక్క కష్టపడి పండించిన ధాన్యానికి గిట్టుబాటు ధరలేక సతమతమవుతుంటే మరోపక్క ధాన్యం అమ్మి రెండున్నర నెలలుకావస్తున్నా పూర్తిస్థాయిలో సొమ్ములు అందకపోవడంతో రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కావున ఈ విషయంలో పౌరసరఫరాల శాఖ మంత్రి చర్యలు తీసుకోవాలి.

-దాసం వెంకటరెడ్డి, ఉరదాళ్లపాలెం, ప.గోజిల్లా

## పర్యావరణానికి ప్లాస్టిక్ ముప్పు

పర్యావరణానికి హాని కలిగించే ప్లాస్టిక్ కవర్‌ల వినియోగం అసలు తగ్గడం లేదు. ప్లాస్టిక్ కవర్ల వల్ల పర్యావరణానికి చాలా ముప్పు ఉన్నప్పటికీ వాటినే యధేచ్ఛగా వాడుతున్నారు. ఈ ప్లాస్టిక్ కవర్లను తిన్న మూగజీవాలు మృత్యువాతపడుతున్నాయి. ప్లాస్టిక్ కవర్ల స్థానంలో బట్టసంచులు, జూట్ బ్యాగులు, పేపర్ కవర్లను వినియోగించే అలవాటు చేసుకోవాలి. ఈ తరహా బ్యాగుల వినియోగంపై ప్రజల్లో అవగాహన కల్పించేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి.

-షేక్ అస్లాం షరీఫ్, శాంతినగర్

**ఎడిట్ పేజీకి..**


ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail: editpage@vaartha.com

# అభివృద్ధి, సంక్షేమానికి తొలిపద్దు



డాక్టర్
తిరునహరి శేషు

ప్రభుత్వాలు అభివృద్ధిని, సంక్షేమాన్ని రెండు కళ్లుగా భావిస్తుంటాయి. తమ విధానాలను రూపొందించుకునే సమయంలో బడ్జెట్‌లను ప్రతిపాదించే సందర్భంలో అటు సంక్షేమానికి ఇటు అభివృద్ధికిపెద్దపీట వేస్తున్నాయనే చెప్పాలి. గత కొంత కాలంగా ప్రభుత్వాలు అభివృద్ధి సంక్షేమ వ్యూహాన్ని ఫలితాలు సాధించే ఫార్ములాగా భావిస్తున్నాయి. తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం ఏర్పాటైన ఒక దశాబ్దం తర్వాత తెలంగాణ రాష్ట్రంలో రేవంత్‌రెడ్డి నేతృత్వంలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్‌పార్టీ కూడా తన మొదటి పూర్తిస్థాయి బడ్జెట్‌లో అభివృద్ధి, సంక్షేమానికి ప్రాధాన్యతా ఫార్ములాకి అనుగుణంగానే బడ్జెట్‌ని రూపొందించిందనే చెప్పాలి. మా ప్రభుత్వానికి బడ్జెట్ అంటే అంకెల సమాహారం కాదు, అది విలువలు ఆశల వ్యక్తీకరణ అని తన బడ్జెట్ ప్రసంగాన్ని ప్రారంభించిన తెలంగాణ రాష్ట్ర ఆర్థిక మంత్రి భట్టి విక్రమార్క అభివృద్ధి సంక్షేమం ప్రాతిపదికగానే బడ్జెట్ ప్రాధాన్యతలు లక్ష్యాలు నిర్ణయించుకున్నట్లుగా కేటాయింపులు జరిపినట్లుగా కనిపిస్తుంది. రాష్ట్ర అభివృద్ధికి కీలకరంగాలైన వ్యవసాయం దాని అనుబంధ రంగాలకి, నీటిపారుదల, పంచాయతీరాజ్ గ్రామీణ అభివృద్ధికి, విద్యుత్, విద్యారంగాలతోపాటు వివిధ సామాజిక వర్గాల సంక్షేమానికి, సంక్షేమ పథకాలకి, ఆరు గ్యారెంటీలకి నిధులు కేటాయింపులో ప్రాధాన్యత దక్కిందనే చెప్పాలి. ఆర్థిక మంత్రి చెప్పినట్లుగా తెలంగాణ రాష్ట్రంలో 47.3 శాతం ప్రజలు ఆధారపడి ఉన్న వ్యవసాయం దాని అనుబంధ రంగాలకి 72,659 కోట్ల రూపాయల కేటాయింపుతో బడ్జెట్‌లో 25 శాతంతో సింహభాగం దక్కిందనే చెప్పాలి. ఇటీవల కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన యూనియన్ బడ్జెట్‌లో వ్యవసాయం దాని అనుబంధ రంగాలకి దక్కిన 1.52 లక్షల కోట్ల రూపాయలతో పోల్చితే తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కేటాయింపులు వ్యవసాయం దాని అనుబంధ రంగాలకు ఘనంగా ఉన్నాయనేది వాస్తవం. వ్యవసాయరంగానికి బడ్జెట్ కేటాయింపుల సందర్భంగా రైతు, రైతుకూలీల సంక్షేమానికి కూడా పెద్దపీట వేస్తూ రైతు భరోసాకి 15వేల కోట్లు, రైతు కూలీలకు 1200 కోట్ల రుణమాఫీకి 26వేల కోట్ల రూపాయలను, రైతు బీమా, పంటల బీమాకి 2889 కోట్ల రూపాయలను కేటాయించింది. బడ్జెట్‌లో మూడుకీలక రంగాలైన వ్యవసాయం అనుబంధ రంగాలకి, నీటిపారుదల, గ్రామీణ అభివృద్ధి రంగాలకి దరిదాపు 1.29 లక్షల కోట్ల రూపాయలు కేటాయించారంటే వ్యవసాయ అభివృద్ధికి, గ్రామీణ అభివృద్ధికి, రైతు సంక్షేమానికి బడ్జెట్‌లో పెద్దపీట వేశారనే చెప్పాలి. ఈ మూడు రంగాలపై కేటాయింపులు రాష్ట్రంలోని మెజార్టీ ప్రజల ప్రయోజనాలను కాపాడగలుగుతుందనే విషయాన్ని కూడా గమనించాలి. వ్యవసాయ




అనుబంధ రంగాల తర్వాత బడ్జెట్‌లో ప్రభుత్వ సంక్షేమ రంగానికి పెద్దపీట వేసింది. తెలంగాణ రాష్ట్ర సామాజిక వర్గాల వెనుకబాటు నేపథ్యం దృష్ట్యా సంక్షేమానికి, సంక్షేమ పథకాలకి ఈ బడ్జెట్‌లో పెద్దఎత్తున నిధులు కేటాయించారు. ఎస్సీ, ఎస్టీ, బిసి, మైనార్టీలు, స్త్రీ శిశుసంక్షేమానికి మొత్తం బడ్జెట్‌లో 65,118 కోట్ల రూపాయలను కేటాయించారు. ఎస్సీ, ఎస్టీల ప్రత్యేక అభివృద్ధినిధికి (ఎస్.డి.ఎఫ్)ఈ బడ్జెట్‌లో 50,180 కోట్ల రూపాయలను కేటాయించారు. అయితే ఎస్సీ, ఎస్టీల అభివృద్ధికి కేటాయించే ప్రత్యేక నిధులను పూర్తిగా ఖర్చుచేయడం లేదనే ఆరోపణలు వస్తున్నాయి. గత బడ్జెట్‌లో 51,982 కోట్ల రూపాయలలో కేవలం 48శాతం అంటే 25048 కోట్ల రూపాయలను మాత్రమే ఖర్చు చేశారు. ఇక కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మక పథకమైన అభయ హస్తం ఆరు గ్యారెంటీల సంక్షేమ పథకాలకు బడ్జెట్‌లో 47,166 కోట్ల రూపాయలను కేటాయించారు. మరొక సంక్షేమ పథకం కల్యాణలక్ష్మి షాదీ ముబారక్ కూడా 3585 కోట్ల రూపాయలను కేటాయించింది. ఇందిరమ్మ ఇళ్ల పథకం కింద 4.50 లక్షల ఇళ్ల నిర్మాణం చేయాలనే లక్ష్యం కూడా ఆహ్వానించదగినదే. బడ్జెట్‌లో మానవాభివృద్ధికి దోహదపడే మరొక కీలక రంగమైన విద్యకు కూడా 21,292 కోట్ల రూపాయల కేటాయింపుతో మంచి ప్రాధాన్యత దక్కిందనే చెప్పాలి. గత బడ్జెట్‌తో పోలిస్తే 2199 కోట్ల రూపాయలను అదనంగా విద్యారంగానికి ఈ బడ్జెట్‌లో కేటాయించారు. కానీమొత్తం బడ్జెట్‌లో కనీసం 10 శాతమైన విద్యారంగానికి కేటాయిస్తారని ఆశించారు. కానీ 7.3 శాతం కేటాయించడం కొంత నిరాశ కలిగించింది. ఢిల్లీ, బీహార్, రాజస్థాన్ ప్రభుత్వాలు తమ బడ్జెట్‌లో సగటున విద్యారంగంపై 20 శాతం నిధులు కేటాయిస్తున్నారు. కేటాయింపుల పరంగా బడ్జెట్ కొంతమేరకు ఆశాజనకంగా కనిపించినా వనరుల సమీకరణలో పన్నుల ద్వారా రుణాల ద్వారా రెండు లక్షల కోట్లరూపాయలు సమీకరించటడమంటే అది ప్రజలపై రాష్ట్రంపై భవిష్యత్తులో పెరిగే భారంగానే పరిగణించాలి. ఇప్పటికే రాష్ట్రంలో పన్నులభారం, అప్పుల భారం ప్రజలపై ఎక్కువగానే ఉన్నది. తలసరి అప్పు 1.76లక్షల రూపాయలుగా ఉన్నదని తెలంగాణ సోషియో, ఎకనామిక్ అవుట్‌లుక్ తన నివేదికలో వెల్లడి చేసింది. చేస్తున్న అప్పుల కంటే చెల్లింపులు పెరిగిపోవడం ఆందోళన కలిగించే విషయమే. హైదరాబాద్ రంగారెడ్డి మేడ్చల్ మూడు జిల్లాలు రాష్ట్రఆదాయంలో 43శాతం వాటాను కలిగి ఉన్నాయి. కాబట్టి రాష్ట్ర ప్రభుత్వం వ్యూహాత్మకంగా హైదరాబాద్ అభివృద్ధికి పదివేల కోట్ల రూపాయలను బడ్జెట్‌లో కేటాయించింది. రాష్ట్ర ఆదాయాన్ని పెంచుకోవడానికి హైదరాబాద్‌ని ఒక వనరుగారాష్ట్ర ప్రభుత్వం భావిస్తుంది. కానీ ప్రాంతీయ అంతరాలు కూడా అదే స్థాయిలోఉన్నాయి. రంగారెడ్డి జిల్లా తలసరి ఆదాయం తొమ్మిది లక్షల రూపాయలుగా ఉంటే అత్యంత వెనుకబడిన జిల్లా వికారాబాద్ తలసరి ఆదాయం రెండు లక్షల రూపాయల కంటే తక్కువగానే ఉన్నది. కాబట్టి తెలంగాణ రాష్ట్రంలోని ప్రాంతాల మధ్య అంతరాలు పెరగకుండా ప్రభుత్వం చర్యలు చేపట్టాల్సిన అవసరం కూడా ఉంది. ప్రభుత్వాలు బడ్జెట్‌లో వివిధ రంగాలకు కేటాయింపులు ఘనంగానే చేస్తున్నప్పటికీ వాటిని ఖర్చు చేయడంలో మాత్రం అంతే చొరవ చూపడంలేదు. వాస్తవిక లక్ష్యాలను చేరుకోలేకపోతున్నాం. ప్రభుత్వ విధానాలు బడ్జెట్ కేటాయింపులు సమ్మిళిత వృద్ధి, సుస్థిరాభివృద్ధి లక్ష్యాలను సాధించేలాఉండాలని ప్రభుత్వాలు ఆవిధమైన ఆలోచన ధోరణితో పనిచేయాలని ఆశిద్దాం. •

# పాపులారిటీలో ప్రధాని మోడీ నం.1

## గతం కంటే 7% తగ్గి మళ్లీ వరించిన టాప్ ర్యాంక్



**న్యూఢిల్లీ,ఆగస్టు 2:** ప్రపంచంలో అతిపెద్ద ప్రజాస్వామ్యదేశమైన భారత్‌లో వరుసగా మూడోసారి ప్రధాని నరేంద్ర మోడీ నేతృత్వంలోని బిజెపి కూటమి అధికారంలోకి వచ్చిన సంగతి తెలిసిందే. ప్రతిపక్ష పార్టీలన్నీ ఏకమై ఇండియా కూటమి పేరుపై పోటీ చేసినప్పటికీ బిజెపి సీట్లు తగ్గించారే కానీ అధికారంలోకి రాకుండా అడ్డుకోలేకపోయారు. మరోవైపు ప్రధానిమోడీ అంతర్జాతీయ పరిణామాలపై కూడా తనదైన ముద్ర వేస్తున్నారు. ఏకకాలంలో ఇటు రష్యాతోపాటు అటు అమెరికాతో స్నేహసంబంధాలు కొనసాగిస్తున్నారు. ప్రస్తుతం ఇజ్రాయెల్ హమాస్, ఉక్రెయిన్, రష్యా యుద్ధాలు జరుగుతున్న సమయంలో విడుదలైన గ్లోబల్ లీడర్స్ అప్రూవల్ రేటింగ్స్‌లో ప్రజాదరణ పరంగాను ప్రధాని నరేంద్రమోడీకి ఎదురులేదని మరోసారి నిరూపితమైంది. తాజాగా విడుదలయిన జాబితాలో ప్రపంచ దేశాధినేతల్లో మోడీ తొలిస్థానంలో నిలిచారు. నరేంద్ర మోడీ మరోసారి 69శాతం ఆమోదం రేటింగ్‌లతో అత్యంతప్రజాదరణ పొందిన గ్లోబల్ లీడర్‌గా అవతరించారని మార్నింగ్ కన్సల్ట్ ఇటీవలి సర్వేలో తేల్చింది. ప్రపంచ వ్యాప్తంగా అత్యంత ప్రముఖ నేతగా మోడీ కొనసాగారని, గతంతో పోలిస్తే కొంత అంటే ఏడు శాతం ఆమోదిత రేటింగ్ తగ్గిందని వెల్లడించింది. అత్యధికంగా ఫ్రెంచ్ అధ్యక్షుడు ఇమ్మాన్యుయేల్ మాక్రాన్ 20శాతం, అమెరికా అధ్యక్షుడు జోబైడెన్ 39శాం, కెనడా ప్రధాని జస్టిన్ ట్రూడో 29శాతం ఆమోదిత రేటింగ్ దారుణంగా క్షీణిస్తున్నట్లు సర్వే వెల్లడించింది. ఇక యుకె ప్రధాని కీర్ స్టార్మర్, మాజీ ప్రధాని రిషిసునాక్ స్థానంలోప్రపంచ ప్రముఖ నేతల జాబితాలో టాప్ పదిమందిలో చోటు దక్కింది. జులై 2024లో ఉన్న ఆమోద రేటింగ్‌తో ఈ జాబితాను వెలువరించింది. ప్రపంచ వ్యాప్తంగా టాప్ పదిమంది నేతల్లో మొదటి వ్యక్తిభారతప్రధాని నరేంద్రమోడీ కాగా మెక్సికో అధ్యక్షుడు ఆండ్రెస్ మాన్యువల్ లోపెజ్ ఒబ్రెడార్‌రెండోస్థానంలోను, అర్జెంటీనా అధ్యక్షుడు జేవియర్ మిలీ, స్విట్జర్లాండ్ ఫెడరల్ కౌన్సెలర్ వియోలా అమ్హెర్డ్, ఐర్లాండ్ మంత్రి సైమన్ హారిస్, యుకెప్రధాని కీర్ స్టార్మర్,పోలండ్ మాజీ ప్రధాని డోనాల్డ్ టస్క్, ఆస్ట్రేలియా ప్రధానమంత్రి ఆంథోనీ అల్బనీస్, స్పెయిన్‌ప్రధానమంత్రి పెడ్రో సాంచెజ్, ఇటలీప్రధాని జార్జియా మెలోనీలు టాప్ పది మంది జాబితాలో నిలిచారు.

# సుదీర్ఘ లైంగికబంధాన్ని అత్యాచారంగా భావించలేం!

### కేసును కొట్టివేసిన బాంబే హైకోర్టు



**ముంబయి,ఆగస్టు 2:** ఇరువురి మధ్య పరస్పర అంగీకారంతోనే జరిగిన లైంగిక బంధాన్ని అత్యాచారంగా చూడలేమని 1987 నుంచి ఇప్పటివరకూ జరిగిన ఈ బంధం అత్యాచారంకిందకు రానేరాదని బాంబే హైకోర్టు ఒక మహిళ దాఖలుచేసిన కేసును కొట్టివేసింది. 73ఏళ్ల వ్యక్తి ఒకరు తనను 1987 నుంచి అత్యాచారం చేస్తున్నారంటూ కేసులు నమోదు చేసింది. దీనిపై విచారణ చేసిన బాంబే హైకోర్టు డివిజన్ బెంచ్ జస్టిస్ ఎఎస్ గడ్కరీ, నీలా గోఖలేలు ఈ తీర్పు పాఠం చదువుతూ పోలీసులు నమోదు చేసిన ఎఫ్ఐఆర్‌లో ఇద్దరి మధ్య ఏకాభిప్రాయంతో జరిగిన సంబంధంగా సూచించారని స్పష్టం చేసారు. 2018లో ఈ ఎఫ్ఐఆర్‌ను దాఖలు చేసారని, ఇందుకు సంబంధించి జాప్యానికి కూడా గల కారణాలు చెప్పలేదని అన్నారు. 31 ఏళ్లుగా ఈ జంట లైంగిక సంబంధంతో గడుపుతున్నట్లు తేలిందని, ఫిర్యాది తన సంబంధానికి సంబంధించి ఈ 31 ఏళ్లలో ఎప్పుడూ అభ్యంతరం చెప్పినట్లుగా లేదని అన్నారు. ఇరువురిమధ్య సంబంధం తెగిపోయినప్పుడే పార్టీలు ఇలా ఫిర్యాదులు చేస్తున్నారని, పోలీసు ఫిర్యాదులుచేసి కోర్టుల వరకూ వస్తున్నట్లు న్యాయమూర్తులు అభిప్రాయపడ్డారు. 1987లో ఈ వ్యక్తి కంపెనీలో ఆ మహిళ చేరిందని, ఆసమయంలోనే నిందితుడు తనను బలవంతంగా లైంగికంగా లోబరుచుకున్నాడని ఆమె చెపుతోంది. ఆ తర్వాత 1987 జులై నుంచి 2017 వరకూ 30ఏళ్లపాటు నిందితుడు ఆమెను అత్యాచారంచేస్తూ వచ్చాడని, ఇందుకోసం కల్యాన్, భివాండి మరికొన్ని ఇతర ప్రాంతాల్లోని హోటళ్లను వాడుకున్నట్లు ఆమె ఫిర్యాదులో వివరించింది. కేసు వివరాలను పరిశీలిస్తే ఆతడు ఆమెను వివాహం చేసుకుంటానని నమ్మించాడని, ఆమె మెడలో ఒక మంగళసూత్రం కూడా 1993లో ధరింప చేసినట్లు ఆమె చెపుతోంది. ఆమెను తన రెండో భార్యగా స్వీకరిస్తున్నట్లు చెప్పాడని పోలీసుల ఎఫ్ఐఆర్‌లో పేర్కొన్నారు. అయితే మరొకరినెవ్వరినీ ఆమె వివాహం చేసుకోనీయలేదు. 1996లో నిందితుడికి గుండెపోటు వచ్చిందని అప్పటినుంచి కంపెనీ వ్యవహారాలు ఆమె చక్కబెడుతుండేదన్నారు. 2017 సెప్టెంబరులో ఆమె తల్లి కేన్సర్‌తో బాధపడిందని, అందువల్ల ఉద్యోగం వీడాల్సి వచ్చిందని ఆమె తన ఫిర్యాదులో వివరించింది. తిరిగి మళ్లీ సర్వీసులో చేరేందుకు వస్తే ఆమె ఆఫీసు మూసివేసి ఉన్నట్లు,గేటు తాళం వేసి ఉందని వివరించింది. తనను లోబరుచుకున్న వ్యక్తిని మళ్లీ కలిస్తే ఆమెను వివాహం చేసుకునేందుకే తిరస్కరించాడని, బ్యాంకింగ్, ఆదాయపు పన్ను,మెడికల్‌షాపు, బంగారపు మంగళ సూత్రం వంటి వాటిని ఆమెకు ఇచ్చేందుకు కూడా నిరాకరించాడు. తనను కలిసేందుకు సైతం నిరాకరించాడని ఆమె వాపోయింది. అయితే కేసు విచారణలో ఎఫ్ఐఆర్‌ను పరిశీలించిన జడ్జిలు నిందితుడికిగతంలోనే పెళ్లయిందని బాధితురాలికి తెలుసునని అయితే హామీలు ఇచ్చాడని చెపుతున్నట్లు గుర్తించారు. ఈ 31 ఏళ్లలో తమ బంధం వీడి ఫిర్యాదులు చేసే అవకాశం బాధితురాలికి ఎన్నోసార్లు వచ్చినా అలా చేయలేదని న్యాయమూర్తులు అభిప్రాయపడ్డారు. ఏకాభిప్రాయంతో కూడిన లైంగిక బంధాన్ని అత్యాచారంగా పరిగణించలేమని కేసును కొట్టివేసారు.



## డెయిఫ్‌ను చంపేశాం: ఇజ్రాయెల్ ప్రకటన!

**జెరూసలెం, ఆగస్టు 2 :** హమాస్‌కు దెబ్బ మీద దెబ్బ పడుతోంది. ఇరాన్‌లో అగ్రనేత ఇస్మాయిల్ హనియా హత్య నుంచి ఇంకా ఆ మిలిటెంట్ సంస్థ తేరుకోకముందే ఇజ్రాయెల్ హమాస్ సైనిక విభాగాధిపతి మహమ్మద్ డెయిఫ్ (58) హతమార్చినట్లు ప్రకటించింది. దక్షిణ గాజాలోని ఖాన్ యూనిస్ నగరంపై గత నెల 13న తాము చేసిన దాడిలో డెయిఫ్ మరణించినట్లు తెలిపింది. ఆ దాడిలో 90 మందికి పైగా పాలస్తీనియన్లు మరణించినట్లు గాజా ఆరోగ్యమంత్రిత్వశాఖ అప్పట్లో పేర్కొంది. ఇజ్రాయెల్ మాత్రం డెయిఫ్ సహా హమాస్ కీలక నేతలు ఆ ప్రాంతంలో ఉన్నారని అందుకే దాడి చేసినట్లు తెలిపింది. ఆ దాడి తర్వాత డెయిఫ్ మరణించాడా లేదా అనే విషయాన్ని ధ్రువీకరించుకోవడానికి తమకు సమయం పట్టిందని ఇజ్రాయెల్ సైనిక వర్గాలు పేర్కొన్నాయి. గతేడాది అక్టోబర్ 7న ఇజ్రాయెల్ హమాస్ మిలిటెంట్లు జరిపి దాడి వెనుక కీలకసూత్రధారుల్లో డెయిఫ్ ఒకరు. ఈ దాడిలో దాదాపు 1,200 మంది ప్రాణాలు కోల్పోయారు. దీంతోనే గాజా ఇజ్రాయెల్ గాలిస్తోంది. హమాస్ కీలక సైనిక విభాగం అల్ కస్సామ్ బ్రిగేడ్ వ్యవస్థాపకుడు డెయిఫ్ ఒకరు. గాజాలోని సొరంగ మార్గాల నిర్మాణం వెనుక కూడా ఈయన పాత్ర ఉంది. ఇజ్రాయెల్‌లో జరిగిన అనేక ఆత్మాహుతి దాడుల్లో ప్రధాన నిందితుడు డెయిఫ్‌ను అంతమొందించడానికి ఇజ్రాయెల్ గూఢచర్య సంస్థ మొస్సాద్ ఏడు ఆపరేషన్లు చేపట్టింది. ప్రతీ సారి వెంట్రుకవాసిలో తప్పించుకున్నారు. ఈ క్రమంలో ఒక కన్ను, కాలును కూడా పోగొట్టుకున్నారు. 2014లో ఇజ్రాయెల్‌లో జరిపినదాడిలో ఆయన భార్య,పిల్లలలు ప్రాణాలు కోల్పోయారు. డెయిఫ్ మృతిపై హమాస్ ఇంకా స్పందించలేదు.

# 2 నెలల ముందే బాంబు పెట్టి..

# పక్కా ప్లాన్‌తో హమాస్ చీఫ్ హత్య!



**టెహ్రాన్,ఆగస్టు 2 :** హమాస్ ఛీఫ్ ఇస్మాయిల్ హనియా హత్యకు పక్కా ప్రణాళికతో చేసినట్లు తెలుస్తోంది. ఇందుకోసం రెండు నెలల ముందే గెస్ట్ హౌస్‌లోకి రహస్యంగా బాంబులు తరలించినట్లు సమాచారం. అగ్రనేత ఇస్మాయిల్ హనియా (62)ను ఇటీవల ఇరాన్‌లో హత్యకు గురైన సంగతి తెలిసిందే. టెహ్రాన్‌లో అతడు ఉంటున్న ఇంటిపై ఇజ్రాయెల్ క్షిపణులతో దాడి చేసినట్లు తొలుత వార్తలు వచ్చాయి. అయితే, బాంబు పేలుడులో హనియా మృతి చెందినట్లు తాజాగా బయటికొచ్చింది. పక్కాప్లాన్‌తో అతడి హత్యజరిగిందని, ఇందుకోసం రెండు నెలల ముందే ఆ ఇంట్లో బాంబును అమర్చినట్లు తెలుస్తోంది. ఈ మేరకు విశ్వసనీయ వర్గాలను ఉటంకిస్తూ ది న్యూయార్క్ టైమ్స్ సంచలన కథనం ప్రచురించింది. టెహ్రాన్‌లోని విలాసవంతమైన ప్రాంతంలో ఉన్న ఓ గెస్ట్ హౌస్‌లో హనియా హత్యకు గురయ్యారు. ఈ అతిథి గృహం ఇస్లామిక్ రెవల్యూషనరీ గార్డ్స్‌కు చెందిన ఓ పెద్ద భవన సముదాయంలో ఉంది. దీన్ని ఐఆర్‌జీసీ తమ రహస్య సమావేశాలకు, ముఖ్యమైన నేతలకు ఆతిథ్యం ఇచ్చేందుకు ఉపయోగిస్తుంది. ఇక్కడ నిత్యం ఐఆర్‌జీసీ బలగాలను పహారా కాస్తుంటాయి. అత్యంత భద్రత నడుమ ఉంటే ఈ గెస్ట్‌హౌస్‌కు హనియా వస్తాడని తెలుసుకుని దాదాపు రెండు నెలల క్రిందటే ఓ బాంబును రహస్యంగా తీసుకొచ్చి దాచిపెట్టినట్లు వెల్లడైంది. అప్పటి నుంచి సరైన సమయంలో కోసం హంతకులు వేచి చూసినట్లు పేర్కొంది. హనియా ఆ గెస్ట్‌హౌస్‌లోని తన గదిలో ఉన్నట్లు పూర్తిగా నిర్ధారించుకున్న తర్వాతే హంతకులు రిమోట్‌లో బాంబు పేల్చినట్ల సదరు కథనం తెలిపింది. పేలుడులో భవనం తీవ్రంగా ధ్వంసమైందట. కిటికీ పూర్తిగా పగిలిపోయి గోడలు కొంతభాగం కూలినట్లు తెలుస్తోంది. ఈ పేలుడు హనియాతోపాటు అతని వ్యక్తిగత సహాయకుడు కూడా మృతి చెందినట్లు టెహ్రాన్ వెల్లడించింది. హనియా హత్యతో పశ్చిమాసియా మళ్లీ యుద్ధ మేఘాలు కమ్ముకున్నాయి. ఈ దాడిని ఇజ్రాయిల్ చేయించిందని హమాస్ ఆరోపించింది. ఈ క్రమంలో టెల్ అవీవ్‌పై ప్రత్యక్షదాడికి ఇరాన్ సుప్రీం నేత అలా ఖమేనీ ఆదేశించినట్లు సమాచారం. అటు హమాస్ మరో కీలక నేత డెయిఫ్‌ను హతమార్చినట్లు ఇజ్రాయెల్ ప్రకటించింది. ఈ వరుస పరిణామాల తర్వాత హమాస్, ఇరాన్ నుంచి ముప్పు పొంచి వున్న నేపథ్యంలో ఐడీఎఫ్ హై అలర్ట్ ప్రకటించింది, మైరోవైపు, అమెరికా జో బైడెన్.. ఇజ్రాయెల్ ప్రధాని బెంజిమిన్ నేతన్యాహూతో మాట్లాడారు. ఇరాన్ ముప్పు నుంచి టెల్ అవీవ్‌కు భద్రత కల్పిస్తామని అగ్రరాజ్యాధినే హామీ ఇచ్చినట్లు వైట్ హౌస్ వెల్లడించింది.

# పశ్చిమాసియాలో కొనసాగుతున్న ఉద్రిక్తతలు..

## ఇజ్రాయెల్ పైకి హిజ్‌బొల్లా రాకెట్లు




**టెల్ అవీవ్, ఆగస్టు 2 :** పశ్చిమాసియా లో ఉద్రిక్తతలు కొనసాగుతున్నాయి. ఇజ్రాయెల్ హమాస్ యుద్ధం, మధ్యలో హెజ్‌బొల్లా జోక్యంతో పరిస్థితులు రోజురోజుకీ ఆందోళనకరంగా మారుస్తున్నాయి. ఇజ్రాయెల్ భూభాగ దిశగా లెబనాన్ పలు రాకెట్లను ప్రయోగించింది. 'ఇజ్రాయెల్ రక్షణ దళం' ప్రకటించింది. వీటిలో కేవలం ఐదు మాత్రమే తమ భూభాగంలోకి ప్రవేశించగలిగాయని పేర్కొంది.

దీనివల్ల ఎలాంటి ఆస్తి, ప్రాణ నష్టం జరగలేదని తెలిపింది. ఈ దాడులు చేసినంది తామేని హెజ్‌బొల్లాప్రకటించింది. తమ అత్యంత సీనియర్ మిలిటరీ కమాండర్ ఫాద్ షుక్ర్ మృతి చెందారని ధ్రువీకరించిన 48 గం.వ్యవధిలో ఈ దాడులు జరగడం గమ నార్హం. బీరుట్ ఇజ్రాయెల్ జరిపిన దాడిలో ఆయన ప్రాణాలు కోల్పోయారని హెజ్‌బొల్లా వెల్లడించిన విషయం తెలిసిందే. త్రికారం తప్పదని హెచ్చరించింది. లెబనాన్‌లోని చమా గ్రామంపై ఇజ్రాయెల్ దాడులకు ప్రతీ కారంగాను తాము రాకెట్లు ప్రయోగించినట్లు హెజ్‌బొల్ల ప్రకటించింది. ఇజ్రాయెల్ చేసిన దాడుల్లో నలుగురు సిరియావాసులు మృతిచెందినట్లు తెలిపింది. పలువురు పౌరులు తీవ్రంగా గాయ పడినట్లు వెల్లడించింది. మరోవపు హెజ్‌బొల్లా దాడులకు ప్రతీకారంగా తాముకూడా వెంటనే రాకెట్లు ప్రయోగించినట్లు ఐడీఎఫ్ తెలిపింది. యాతర్‌లోని వారి రాకెట్ల ప్రయోగ కేంద్రాన్ని ధ్వంసం చేసినట్లు పేర్కొంది.

## అక్బర్, సీత సింహాల పేర్లు మారాయి!

**కొల్‌కత్తా, ఆగస్టు 2 :** ఒకే ఎన్‌క్లోజర్‌లో ఉంచిన అక్బర్ సీత సింహాల పేర్లను సూరజ్, తాన్యాగా మార్చారు.పశ్చిమ బెంగాల్‌లోని శిలిగుడి సఫారీ పార్కులోని అక్బర్, సీత పేర్లు కలిగిన మగ, ఆడ సింహాలను ఒకే ఎన్‌క్లోజర్‌లో ఉంచడం తీవ్ర వివాదానికి దారి తీసిన విషయం విదితమే. తాజగా వాటి పేర్లు సూరజ్, తాన్యాగా మారుస్తున్నట్లు రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. రాష్ట్ర ప్రభుత్వం సింహాల పేర్లు మార్చడంతో ఈ కేసు వివాదం ఇంతటితో ముగిసినట్లు అదనపు అడ్వకేట్ జ్యోతి చౌదరి పేర్కొన్నారు. త్రిపుర నుంచి బెంగాల్‌కు అప్పగించే సమయంలో సింహాలు ఈ పేర్లు కలిగి వున్నాయని రుజువయ్యిందన్నారు. సింహాల పేర్లు మారడం విశ్వహిందుపరిషత్ హర్షం వ్యక్తం చేసింది.



# ఢిల్లీ హోంలో మిస్టరీ మరణాలు..

# 20 రోజుల్లో 14 మంది చిన్నారుల మృతి



**న్యూఢిల్లీ, ఆగస్టు 2:** దేశ రాజధానిలో ప్రభుత్వ ఆధ్వర్యంలో నడిచే ఓ ఆశ్రమంలో చిన్నారుల అనుమానాస్పద మరణాలు చర్చనీయాంశమయ్యాయి. గడిచిన 20 రోజుల్లోనే 14 మంది ప్రాణాలు కోల్పోవడం కలవరపెడుతోంది. అందులో ఎక్కువ మంది మానసిక వికలాంగులే కావడం కలచివేస్తోంది. మొత్తంగా ఈ యేడాది జనవరి నుంచి ఇప్పటివరకు 27 మంది చనిపోగా, మరణాలకు గల కారణాలు తెలియపకపోవడం సంచలనంగా మారింది. దీనిపై వార్తలు రావడం, విపక్షాలు ఆందోళనతో స్పందించిన ఆప్ ప్రభుత్వం పూర్తి స్థాయి దర్యాప్తుకు ఆదేశించింది. దేశ రాజధానిలో ఇటువంటి పరిణామం చోటుచేసుకోవడం షాక్‌కు గురిచేసిందని మంత్రి అతిశీ పేర్కొన్నారు. ఇటువంటి నిర్లక్ష్యాలను సహించేదిలేదని, పూర్తిస్థాయిలో దర్యాప్తు తర్వాత బాధ్యులపై చర్యలు తప్పవన్నారు. 48 గంటల్లోగా దీనిపై దర్యాప్తు జరిపి సమగ్ర నివేదిక ఇవ్వాలని ఉన్నతాధికారులను ఆదేశించారు. ఈ అంశాన్ని తీవ్రంగా పరిగణించిన జాతీయ మహిళా కమిషన్ ఛైర్‌పర్సన్ రేఖాశర్మ నిజనిర్ధారణ బృందాన్ని అక్కడికి పంపించినట్లు చెప్పారు. మరోవైపు ఈ ఘటనపై ఆందోళనకు దిగిన బిజెపి ఆశ్రమం ముందు ధర్నా చేపట్టింది. ప్రాంగణంలోకి చొచ్చుకుపోయేందుకు ప్రయత్నించింది. తమకు ఉన్న సమాచారం ప్రకారం పిల్లలకు మురికి నీరు అందుతోందని, ఆహారం, చికిత్స కూడా సరిగా ఇవ్వడం లేదని బిజెపి నేతలు ఆరోపించారు. ఇందుకు బాధ్యులైన అధికారులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఢిల్లీలోని రోహిణీ ప్రాంతంలో ఆశా కిరణ్ పేరుతో మానసిక వికాలంగుల ఆశ్రమం ఉంది. ప్రభుత్వ ఆధ్వర్యంలో నడిచే ఈ హోం సాంఘిక సంక్షేమ శాఖ కిందకు వస్తుంది. ఇటీవల ఆ విభాగాధిపతి రాజీనామా చేయడంతో అది ఖాళీగా మారింది. ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ తీహార్ జైల్లో ఉండటంతో ఆ శాఖ బాధ్యతలను వేరే మంత్రికి అప్పగించలేకపోయారు.



# పాకిస్థాన్‌లో వరదలకు 30 మంది మృతి

## లాహోర్‌లో రికార్డు స్థాయిలో వర్షపాతం

**ఇస్లామాబాద్, ఆగస్టు 2:** పొరుగు దేశమైన పాకిస్థాన్‌ను భారీ వర్షాలు ముంచెత్తాయి. కుండపోత వర్షాలకు వరదలు సంభవించాయి. వారం రోజులుగా కురుస్తున్న ఈ వర్షాలకు 30 మందికిపైగా మరణించారని అధికారులు శుక్రవారం తెలిపారు. రోడ్లు, వంతెనలు కొట్టుకుపోయాయి. వందలాది ఇళ్లు దెబ్బతిన్నాయి. దేశవ్యాప్తంగా జనజీవనం స్తంభించిపోయింది. ముఖ్యంగా ఆ దేశంలోని రెండో అతిపెద్ద నగరమైన లాహోర్ పూర్తిగా నీటమునిగింది. ఇక్కడ నాలుగు దశాబ్దాల రికార్డు బద్దలైంది. 44 యేళ్ల తర్వాత లాహోర్‌లో అత్యధిక వర్షపాతం నమోదైనట్లు అధికారులు వెల్లడించారు. లాహోర్‌లోన ఆరు మరణాలు నమోదైనట్లు తెలిపారు. ఇక ఖైబర్ ఫఖ్తుంక్వా ప్రావిన్స్‌లో గత మూడు రోజుల్లో రెండు డజన్ల మంది ప్రాణాలు కోల్పోయినట్లు విపత్తునిర్వహణ సంస్థ ప్రతినిధి అన్వర్ షెహజాద్ వెల్లడించారు. అందులో 12 మంది చిన్నారులు ఉన్నట్లు చెప్పారు. కాగా, 2022లోనూ పాకి స్థాన్‌ను వరదలు ముంచెత్తాయి. ఈ విధ్వంసానికి సుమారు 1,700 మందికిపైగా మరణించగా దాదాపు లక్షలాదిమంది నిరాశ్రయులయ్యారు.



# వయనాడ్‌లో 100 ఇళ్లు కట్టిస్తాం

## కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీ హామీ

**తిరువనంతపురం, ఆగస్టు 2:** కేరళలోని వయనాడ్ జిల్లాలో కొండచరియలు విరిగిపడి భారీఎత్తున ప్రాణనష్టం సంభవించింది. ప్రస్తుతం ప్రభావిత ప్రాంతాల్లో కాంగ్రెస్ అగ్రనేతలు వయనాడ్ మాజీ ఎంపి రాహుల్‌గాంధీ, ప్రియాంకాగాంధీ పర్యటిస్తున్నారు. ఈ సందర్భంగా రాహుల్ ఒక హామీ ఇచ్చారు. తమ పార్టీ తరఫున బాధితులకు 100కు పైగా ఇళ్లను కట్టిస్తామని తెలిపారు. స్థానిక అధికారులతో సమావేశం తర్వాత రాహుల్ మీడియాతో మాట్లాడారు. రాష్ట్రంలో ఒకే ప్రాంతంలో ఇంతటి భయానక విషాదాన్ని మునుపెన్నడూ చూడలేదని ఆవేదన వ్యక్తం చేశారు. మిగతా వాటి మాదిరిగా కాకుండా దీనిని భిన్నంగా చూడాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరతానని అన్నారు. అలాగే ఈ ఘటనను పార్లమెంట్‌లో లేవనెత్తుతామని చెప్పారు. ఈ సందర్భంగా 100 ఇళ్లకు హామీ ఇచ్చారు. ఆ ప్రాంతంలో జరిగిన ప్రాణ, ఆర్థిక నష్టం గురించి అధికారులు ఆయనకు వెల్లడించారు.

ఈ విషాదం జాతీయ విపత్తని రాహుల్ అభివర్ణించిన సంగతి తెలిసిందే. వెంటనే సమగ్ర కార్యాచరణ ప్రణాళికతో పునర్నిర్మాణం చేపట్టాలని కేంద్రాన్ని డిమాండ్ చేశారు. ఆయన తన సోదరి,కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి ప్రియాంకా గాంధీతో కలిసి గురువారం కొండ చరియలు విరిగిపడిన చురాల్‌మలలో పర్యటించారు. వీరిద్దరూ తాత్కాలికంగా చెక్కతో ఏర్పాటు చేసిన వంతెనను దాటి బురద పేరుకుపోయిన ప్రాంతాల్లో వర్షంలోనే తిరిగారు. శుక్రవారం కూడా వయనాడ్‌లోని ప్రభావిత ప్రాంతాల్లో పర్యటించారు.ఇదిలా ఉంటే.. ఈ విలయంలో సర్వం కోల్పోయిన వారికి మానసికంగా భరోసా కల్పించేందుకు కేరళ ప్రభుత్వం చర్యలు చేపట్టింది. 121మంది మానసిక నిపుణుల బృందాన్ని వయనాడ్ పంపినట్లు రాష్ట్ర ఆరోగ్యశాఖ మంత్రి వీణా జార్జ్ వెల్లడించారు.

# నాపై దాడులకు ఇడి సిద్ధమవుతోంది..

## రాహుల్ గాంధీ ఆరోపణ!

**న్యూఢిల్లీ, ఆగస్టు 2 :** లోక్‌సభలో తన చక్రవ్యూహ ప్రసంగం కొంతమందికి నచ్చలేదని రాహుల్ గాంధీ అన్నారు. ఈ నేపథ్యంలో త్వరలో తనపై ఈడీ దాడులు జరగొచ్చని కాంగ్రెస్ ఎంపీ, లోకసభలో ప్రతిపక్షనేత రాహుల్ గాంధీ అన్నారు.ఆ సంస్థలో పనిచేస్తున్న కొందరు విశ్వసనీయ వ్యక్తులు తనకు సమాచారం తెలియజేశారని వెల్లడించారు. 'సాధారణంగానే ప్రతి ఇద్దరిలో ఒకరికి నా 'చక్రవ్యూహం' ప్రసంగం నచ్చలేదు. నాపై సోదాలకు సిద్ధమవుతున్నట్లు ఈడీలో పని చేస్తున్న కొంతమంది వ్యక్తులు తెలిపారు. వారిని ఆహ్వానించేందుకు సిద్ధంగా వున్నా' అని రాహుల్ తన ఎక్స్ ఖాతాలో రాసుకొచ్చారు. కేంద్ర బడ్జెట్ 2024-25పై లోక్‌సభలో జరుగుతున్న చర్చలలో భాగంగా రాహుల్‌గాంధీ ప్రసంగించారు. ఆరుగురు వ్యక్తులు దేశం మొత్తాన్ని 'పద్మ వ్యూహం'లోకి నెట్టివేస్తున్నారని ధ్వజమెత్తారు. మహాభారతంలో కురుక్షేత్ర సంగ్రాహంలో కీలక ఘట్టమైన పద్మవ్యూహాన్ని, వీరమరణం పొందిన అభిమన్యుడిని ప్రస్తావిస్తూ ప్రధాని, మోడీ, కేంద్ర హోంమంత్రి అమిత్‌షా తదితరులపై విమర్శలు సంధించారు. అభిమన్యుడిని చక్రవ్యూహంలో ఎలా హత్యచేశారో.. ఇప్పుడు దేశాన్ని అదే చేయబోతున్నారన్నారు. దేశ సంపద మొత్తాన్ని కబళించాలని చూస్తున్న ఇద్దరు వ్యక్తులు మొదటి శక్తికాగా, దర్యాప్తు సంస్థలైన సీబీఐ, ఈడీ ఆదాయపన్నుశాఖ రెండోదని తెలిపారు. రాజకీయ కార్యనిర్వాహక వర్గాన్ని మూడో శక్తిగా అభివర్ణించారు ఇవి దేశాన్ని విధ్వంస చేస్తున్నాయని దుయ్యపట్టారు.


# పైరసీలతో యేటా రూ.20వేల కోట్ల నష్టం

## ఆప్ ఎంపి రాఘవ చద్దా



**న్యూఢిల్లీ, ఆగస్టు 2 :** పైరసీ రక్కసి రోజురోజుకూ విజృంభిస్తుండటంతో చిత్రపరిశ్రమ అనేక సవాళ్లు ఎదుర్కొంటోందని ఆమ్ ఆద్మీ పార్టీ ఎంపి రాఘవచద్దా పేర్కొన్నారు. ఒకప్పుడు చిత్ర పరిశ్రమకే పరిమితమైన పైరసీ ప్రస్తుతం అంటువ్యాధిలా ఒటిటిలకూ పాకిందని ఆవేదన వ్యక్తం చేశారు. దీని కారణంగా ఫిల్మ్ ఇండస్ట్రీకి యేడాదికి రూ.20వేల కోట్లు నష్టం వాటిల్లుతోందన్నారు. ఈ మేరకు శుక్రవారం రాజ్యసభలో ప్రశ్నోత్తరాల సమయంలో ఆయన మాట్లాడారు. కొవిడ్ మహమ్మారి తర్వాత ఒటిటిల పైరసీ 62 శాతం పెరిగిందని రాఘవ్ చద్దా వెల్లడించారు. ఇది కళాకారుల సృజనాత్మకను దెబ్బ తీయడంతోపాటు చిత్ర పరిశ్రమ ఆర్థిక స్థితిగతులు బలహీనం చేస్తోందన్నారు. గతేడాది సినిమాటోగ్రఫీకి సంబంధించి పాస్ చేసిన బిల్లులో థియేటర్లలో కెమెరా రికార్డింగ్ నిషేధంపై మాత్రమే దృష్టి సారించారు. ఆ బిల్లు ఇతర పైరసీలతో ఎదురయ్యే సవాళ్లను ఎదుర్కోలేదన్నారు. ఈ సమస్యను సమర్థంగా పరిష్కరించేందుకు కేంద్రం ప్రత్యేక చట్టాలు ప్రవేశపెట్టాలని కోరారు.

## ఢిల్లీ సివిల్స్ అభ్యర్థుల మృతి కేసుపై సిబిఐ విచారణకు హైకోర్టు ఆదేశం





**న్యూఢిల్లీ, ఆగస్టు 2:** దేశ రాజధాని ఢిల్లీలోని ఓల్డ్ రాజేందర్‌నగర్‌లో రావూస్ కోచింగ్ సెంటర్‌లో వరదల కారణంగా ఇటీవల ముగ్గురు సివిల్ సర్వీస్ అభ్యర్థులు మరణించిన ఘటన దేశవ్యాప్తంగా తీవ్ర దుమారం రేపింది. ఢిల్లీలోని కోచింగ్ సెంటర్‌లో సివిల్స్‌కు ప్రిపేరవుతున్న అభ్యర్థుల మృతి కేసులో కీలక పరిణామం చోటు చేసుకుంది. ఈ ఘటనపై సిబిఐ విచారణకు ఢిల్లీ హైకోర్టు ఆదేశించింది. ఈ ఘటన నేపథ్యంలో ఢిల్లీలోని కోచింగ్ సెంటర్ల పరిస్థితిపై అధికార యంత్రాంగం తనిఖీలు చేపట్టింది. అక్రమంగా బేస్‌మెంట్స్‌లో కొనసాగుతున్న కోచింగ్ సెంటర్లపై ప్రభుత్వం కొరడా ఝుళిపించింది. కాగా, ఢిల్లీలోని ఓల్డ్ రాజేందర్‌నగర్‌లో గల ఓ కోచింగ్ సెంటర్‌లోకి వరద నీరు ప్రవేశించి ముగ్గురు విద్యార్థులు మరణించిన విషయం తెలిసిందే. రావూస్ ఐఎఎస్ స్టడీ సర్కిల్‌లో జరిగిన ఘటన దేశవ్యాప్తంగా సంచలనం సృష్టిస్తోంది. రావూస్ స్టడీ సర్కిల్ బేస్‌మెంట్‌లోకి ఒక్కసారిగా వరద నీరు చేరింది. ఈ సమయంలో బేస్‌మెంట్‌లో ఉన్న లైబ్రరీలో దాదాపు 18 మంది విద్యార్థులు చదువుకుంటున్నారు. వీరిలో 15 మంది ఎలాగోలా బయటపడగా, ముగ్గురు మాత్రం నీటిలో మునిగిపోయారు. ఈ ఘటనపై సమాచారం అందుకున్న ఢిల్లీ అగ్నిమాపక శాఖ, ఎన్డీ ఆర్‌ఎఫ్ సిబ్బంది వచ్చి వారిని కాపాడేందుకు ప్రయత్నించినా ఫలితం లేకుండాపోయింది.



శుక్రవారం ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని కలిసిన గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి, చిత్రంలో ఎమ్మెల్యేలు సత్యనారాయణ, లక్ష్మణ్ తదితరులు

## సిఎం రేవంత్‌రెడ్డిని కలిసిన గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, ఆగస్టు 1:** గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు. మంత్రి జూపల్లి కృష్ణారావుతో కలిసి జూబ్లీహిల్స్‌లోని సిఎం నివాసానికి వెళ్లారు. సిఎంను కలిసిన వారిలో ఎమ్మెల్యేలు కవ్వంపల్లి సత్యనారాయణ, అడ్లూరి లక్ష్మణ్,మధుసూదన్‌రెడ్డి,మాజీ ఎమ్మెల్యే సంపత్‌కుమార్ తదితరులు ఉన్నారు. కృష్ణమోహన్‌రెడ్డి జులై 6న కాంగ్రెస్‌లో చేరారు. కానీ ఇటీవల బిఆర్ఎస్ కార్యనిర్వహక అధ్యక్షుడు కెటిఆర్‌తో భేటీ అయ్యారు. ఈ నేపథ్యంలో ఆయన మారతారనే ప్రచారం ఊపందుకుంది. దీంతో కాంగ్రెస్ పార్టీ రంగంలోకి దిగింది. ఈ మేరకు గురువారం మంత్రి జూపల్లి కృష్ణారావు, కృష్ణమోహన్‌రెడ్డి ఇంటికి వెళ్లి మాట్లాడారు. ఈ క్రమంలో శుక్రవారం ఆయన సిఎంను కలవడం ప్రాధాన్యత సంతరించుకుంది. గద్వాల నియోజకవర్గ అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉంటుందని మంత్రి కృష్ణారావు తెలిపారు. గద్వాల రైతులను అన్నివిధాలుగా ఆదుకుంటామని చెప్పారు.



ప్రజావాణికి వచ్చిన వారి నుంచి సమస్యలు తెలుసుకుంటున్న రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు చిన్నారెడ్డి, దివ్య

## సారూ.. మా సమస్యలు పరిష్కరించండి

### రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు చిన్నారెడ్డి హామీ

**హైదరాబాద్ (బేగంపేట) ఆగస్టు 2, ప్రభాతవార్త:** సారూ మా సమస్యలు పరిష్కరించి మాకు న్యాయం చేయండి అంటూ రాష్ట్రంలోని వివిధ జిల్లాలు, గ్రేటర్ హైదరాబాద్ నుంచి పెద్దఎత్తున తరలివచ్చిన ప్రజలు ప్రజాభవన్‌లో శుక్రవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో పాల్గొన్న రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు చిన్నారెడ్డి, ప్రజాపాలన ప్రత్యేక అధికారి దివ్యలకు విజ్ఞప్తి చేసారు. ఫిర్యాదుల (సమస్యల)ను తప్పకుండా పరిష్కరిస్తామంటూ వారు హామీ ఇచ్చారు. శుక్రవారం నాటి ప్రజావాణికి మొత్తం 472 దరఖాస్తులు అందాయి. వీటిలో రెవెన్యూ పరమైన సమస్యలకు సబంధించి 107దరఖాస్తులు, పౌర సరఫరాల శాఖకు సంబంధించి 64 దరఖాస్తులు, విద్యుత్ శాఖకు సంబంధించి 59 దరఖాస్తులు, సాంఘిక సంక్షేమానికి సంబంధించి 31 దరఖాస్తులు, మైనార్టీ వెల్ఫేర్‌కు సంబంధించి 26 దరఖాస్తులు, ఇతర శాఖలకు సంబంధించి 165 దరఖాస్తులు అందినట్లు అధికారులు తెలిపారు.

## యాదాద్రి థర్మల్‌లో అక్టోబరు నుండి విద్యుత్ ఉత్పత్తి

**హైదరాబాద్, ఆగస్టు 2, ప్రభాతవార్త:** యాదాద్రి థర్మల్ కేంద్రంలో త్వరలో విద్యుత్‌ను ఉత్పత్తి చేసేందుకు ఏర్పాట్లు చకచకా జరుగుతున్నాయి. ఇందులో భగంగా ఈ విద్యుత్ యూనిట్ నిర్మాణం పనులు స్పీడందుకున్నాయి. అక్టోబరు నెలకల్లా విద్యుత్ ఉత్పత్తి చేయాలనే పట్టుదలతో థర్మల్ యూనిట్ల నిర్మాణం పనులు యుద్ధప్రాతిపదికన చేస్తున్నారు. నల్లగొండ జిల్లా దామరచర్ల మండలంలో 4 వేల మెగా వాట్ల సామర్థ్యంతో నిర్మిస్తున్న ఈ ప్లాంటు పనులను భారత్ హెవీ ఎలక్ట్రికల్స్ లిమిటెడ్ నిర్వహిస్తోంది. 800 మెగావాట్ల సామర్థ్యం గల రెండు యూనిట్లు దాదాపు విద్యుత్ ఉత్పాదనకు సిద్ధమవడతో బాయిలర్ల లైటప్ ప్రక్రియ మే 15న విజయవంతంగా నిర్వహించారు. కీలకమైన బాయిలర్లు, చిమ్నీల నిర్మాణాలతో పాటు, యాష్ పాండ్ పనులు నిర్ణీ గడువులోగా పూర్తి చేసేందుకు వేగవంతం చేశారు. మిగిలిన మూడు యూనిట్ల నిర్మాణాలు కూడా వేగంగా కొనసాగుతున్నాయి. ఇప్పటికే 70 శాతం మేర పనులు జరగ్గా, వచ్చే మార్చి నెలాఖరుకు ముగుస్తాయని అంచనా వేస్తున్నారు.

## నేటితో ముగియనున్న దోస్త్ స్పెషల్ ఫేస్ వెబ్‌ఆప్షన్లు

### మూడో విడతలో 73,662 మందికి సీట్ల కేటాయింపు

**హైదరాబాద్, ఆగస్టు 2, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని ప్రభుత్వ, ప్రైవేటు డిగ్రీ కాలేజీల్లో మొదటి సంవత్సరంలో ప్రవేశాల కోసం నిర్వహించే డిగ్రీ ఆన్‌లైన్ సర్వీసెస్ తెలంగాణ(దోస్త్)-2024లో స్పెషల్ ఫేజ్‌లో వెబ్ ఆప్షన్లను ఇవ్వడానికి నేటి(శనివారం)తో గడువు ముగియనుంది. స్పెషల్ ఫేజ్‌లో జులై 25 నుంచి ఆగస్టు 2 వరకు దరఖాస్తులకి అవకాశం కల్పించారు. వెబ్ ఆప్షన్లను జులై 27 నుంచి నేటి(శనివారం) వరకు అవకాశం కల్పించారు. వెబ్ ఆప్షన్లు ఇచ్చిన వారికి ఈ నెల 6న సీట్ల కేటాయింపు చేయనున్నారు. సీటు పొందిన విద్యార్థులు ఈనెల 7 నుంచి 9 వరకు కాలేజీల్లో చేరడం కోసం సెల్ఫ్ రిపోర్ట్ చేయడానికి అవకాశం కల్పించారు. మూడో విడతలో 73,662 మంది విద్యార్థులకు సీట్ల కేటాయింపు చేసిన విషయం తెలిసిందే. దోస్త్ మూడో విడత రిజిస్ట్రేషన్‌లో భాగంగా 66,976 మంది రిజిస్ట్రేషన్ చేసుకున్నారు. మొదటి, రెండు, మూడో విడతలో దరఖాస్తు చేసుకున్న వారిలో కలపి 80,312 మంది వెబ్ ఆప్షన్లను ఇచ్చారు. ఆప్షన్లు ఇచ్చిన వారిలో 73,662 మందికి సీట్ల కేటాయింపు చేపట్టారు. రాష్ట్రంలో 886 కాలేజీల్లోన 3,84,748 సీట్లు ఉన్నాయి.

## జాబ్ క్యాలెండర్‌పై బిఆర్ఎస్ మోకాలు అడ్డు

### కాంగ్రెస్ 'ఎక్స్' వేదికపై ట్వీట్

**హైదరాబాద్, ఆగస్టు 2,ప్రభాతవార్త:** కాంగ్రెస్ ప్రభుత్వం జాబ్ క్యాలెండర్ ఉద్యోగాల సంఖ్య ప్రకటించకుండా నిరుద్యోగులను మోసం చేశారని గన్‌పార్క్ వద్ద బిఆర్ఎస్ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు నిరసన తెలిపారు. దీనిపై కాంగ్రెస్ పార్టీ అధికార "ఎక్స్"వేదికపై స్పందించింది. కెసిఆర్ నాడు యువత నడ్డి విరిచి ఉద్యోగాలు భర్తీ చేయకుండా నాటకాలు ఆడారని విమర్శించింది. నేడు ప్రజా ప్రభుత్వం జాబ్ కాలెండర్ విడుదల చేసి ఉద్యోగాలు భర్తీ చేస్తామంటే మోకాలు అడ్డుపెడుతున్నారని ఆరోపించారు. తెలంగాన యువత రాజకీయాలకు ఎలా వాడుకోవాలో,వారి జీవితాలను నాశనం చేసి నీ కాల్మోక్తా బాంచన్ అంటూ దొర దగ్గర బానిసలుగా ఎలా బ్రతుకాలో పక్కా ప్రణాళికలు బిఆర్ఎస్ రచిచంచిందని వెల్లడించారు. తెలంగాణ యువత మేలుకొని కేసిఆర్ కుట్రలను ఛేదించి ప్రజా ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసిందని పేర్కొంది . ఒక్క గ్రూప్ 1 ఉద్యోగం భర్తీ చేయకుండా ఒక్క ఉపాధ్యపోస్టు భర్తీచేయకుండా ప్రభుత్వాన్ని నడిపి వేసిన నోటిఫికేషన్ల ప్రశ్నా పత్రాలు అమ్ముకొని నిరుద్యోగుల ఆశలపై నిప్పు పెట్టిందని ఆరోపించారు.

# తెలుగు వర్సిటీకి సురవరం ప్రతాపరెడ్డి పేరు : సిఎం రేవంత్‌రెడ్డి

### పేరు పెట్టడం సంతోషకరం, స్వాగతిస్తాం

### మాజీమంత్రి, సిరిసిల్ల ఎమ్మెల్యే కెటిఆర్

**హైదరాబాద్, ఆగస్టు 2, ప్రభాతవార్త:** తెలుగు యూనివర్సిటీకి సురవరం ప్రతాపరెడ్డి పేరు పెట్టడానికి సభ్యులు సమ్మతిస్తే ఎలాంటి అభ్యంతరం లేదని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రకటించారు. నాంపల్లిలోని పొట్టిశ్రీరాములు తెలుగు యూనివర్సిటీకి పేరు మార్పును సభలో సిఎం రేవంత్‌రెడ్డి లేవ నెత్తారు. ఈ మేరకు తెలుగు విశ్వవిద్యాలయానికి సురవరం ప్రతాప్‌రెడ్డి పేరు పెట్టాలని ప్రతిపాదించారు. రాష్ట్ర విముక్తిలో సురవరం పాత్రను ప్రభుత్వం కీర్తిస్తుందని అన్నారు. అందరూ అంగీకరిస్తే తెలుగు విశ్వవిద్యాలయానికి సురవరం ప్రతాప్‌రెడ్డి పేరు పెట్టేందుకు ఎలాంటి అభ్యంతరం లేదన్నారు. సురవరం ప్రతాపరెడ్డి పేరు పెట్టాలని గత ప్రభుత్వంలో కెసిఆర్ నిర్ణయం తీసుకొన్నారనని సిరిసిల్ల ఎమ్మెల్యే గుర్తు చేసుకుంటూ ఆయన పేరు విశ్వవిద్యాలయానికి పెట్టడాన్ని ఆహ్వానిస్తున్నామని అన్నారు. తెలుగు విశ్వ విద్యాలయం పదేళ్లపాటు పాటు విభజన జరగకపోవ దంతో పేరు పెట్టడానికి అవకాశం లేకుండా పోయిందని అన్నారు. ఇప్పుడు విభజన జరిగిపోయిందని కాబట్టి తెలుగు



యూనివర్సిటీకి సురవరం ప్రతాపరెడ్డి పేరు పెడితే స్వాగతిస్తామని కెటిఆర్ స్పష్టం చేశారు. పొట్టి శ్రీరాములు తెలుగు యూనివర్సిటీ పేరును మార్పుచేసి సురవరం ప్రతాపరెడ్డి పేరు పెట్టేందుకు ఏలాంటి భేషజాలు తమకు లేవు అని సిం రేవంత్‌రెడ్డి ప్రకటించడంతో కెటిఆర్ మాట్లాడుతూ పదేళ్లలో విభజన జరగకపోవడంతో పేరు పెట్టలేకపోయామని కెటిఆర్ సభ దృష్టికి తెచ్చారు. సురవరం పేరుతో 394 మంది కవులతో గోలకొండ కవులు సంచిక తెచ్చామని కెటిఆర్ గతంను మననం చేసుకున్నారు. తెలంగాణ మహానుభావులు ఏ రాజకీయపార్టీకి చెందినవారైన వారిని సముచిత స్థానంలో గౌరవించామని కాక వెంకటస్వామి విగ్రహం ట్యాంకుబండ్‌పై పెట్టామని తెలిపారు. ఈశ్వరీభాయి జయంతి నిర్వహించామని కాళోజి పేరు మీద హెల్త్ యూనివర్సిటీ,పివి నర్సింహారావు పేరు మీద వెటర్నరీ యూనివర్సిటీ,కొండ లక్ష్మణ్ బాపూజీ పేరు మీద హార్టికల్చర్‌వర్సిటీ, జయశంకర్ సర్‌పేరుతో అగ్రికల్చర్ యూనివర్సిటీ బాబుజగ్జీవన్‌రామ్ పేరుతో వ్యవసాయ కళాశాల ఏర్పాటుచేసకున్నామని జాబితాను కెటిఆర్ విప్పారు. బషీర్‌బాగ్‌లో దేశోద్ధారకభవన్ (ప్రెస్‌క్లబ్)లో రూ.5 కోట్లుతో సురవరం ప్రతాపరెడ్డి పేరు మీద ఉన్న ఆడిటోరియంను అత్యాధునికంగా తీరి దిద్దామని మహానుభావులను రాజకీయాలకు అతీతంగా గౌరవిం చుకునే సంస్కృతి తెలంగాణలో ఉందని అదే ఒరవడి కొనసాగించాలని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని కోరుతున్నాని ఆయన అన్నారు.ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తీసుకొచ్చిన స్పోర్ట్ పాలసీని కూడా స్వాగతిస్తామని ఆయన తెలిపారు.

**శాసనసభ్యులకు క్రీడా, సాంస్కృతిక పోటీలు : సిఎం**

శాసనసభ్యులకు కూడా క్రీడా, సాంస్కృతికపోటీలు నిర్వహించాలని సిఎం రేవంత్‌రెడ్డి స్పీకర్‌ను కోరారు. గతంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో అలాంటి స్ఫూర్తి దాయకమైన పోటీలు ఉండేవని గత పదేళ్లుగా అవి లేవని ఆయన అన్నారు. స్పీకర్ గారు శాసనసభ్యులకు పోటీలు నిర్వహించాలని సూచించారు. అదేవిధంగా నాటకాలు పాటల పోటీలు వంటి కూడా నిర్వహించాలని ఆయన అన్నారు. దీనివల్ల క్రీడాస్ఫూర్తి పెరుగుతుందని మానసికంగా అందరం దగ్గరయ్యే భావన ఉంటుందని ఆయన తెలిపారు.

**షాదీఖానాలుగా మారిన స్టేడియంలు : మల్‌రెడ్డి రంగారెడ్డి**

సరూర్‌నగర్‌లోని స్టేడియం షాదీఖానాగా మార్చినారని అక్కడ క్రీడాకారులకు వసతలు కల్పించకపోగా వారు ఆడుకొనే వాతావర్ణంను పూర్తిగా దూరం చేశారని మేం న్యాయస్థానం వెళ్లి అక్కడ క్రీడాయేతర వినియోగం అడ్డుకు న్నామని ఎమ్మెల్యే మల్‌రెడ్డిరంగారెడ్డి తెలిపారు. తెలంగాణలో రాష్ట్రవ్యాప్తంగా స్టేడియంలను క్రీడాయేత అంశాలకు వినియోగించకూడదని ఆయన సూచించారు. క్రీడాపాలసీ తీసుకురావడం ఔత్సాహిక క్రీడాకారులకు గొప్ప వరమని ఆయన తెలిపారు. మక్తల్ ఎమ్మెల్యే వాకాటి శ్రీహరి మాట్లాడుతూ గ్రామీణ క్రీడాకారులకు డైట్ ఇవ్వడంలో కూడా ప్రాధాన్యత ఇవ్వాలని కోరారు. ఎమ్మెల్యేలు నాగరాజు, శంకరయ్యలు కూడా అభినందించారు.

## ధరణి నాలుగు గోడల మధ్య పుట్టిందనడం తగదు

### జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి

**హైదరాబాద్, ఆగస్టు 2, ప్రభాతవార్త:** రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు ప్రతిష్టాత్మకంగా తీసుకొచ్చిన ధరణి పోర్టల్ పేరును నాలుగు గోడల మధ్య పుట్టిందని అనడం తగదని, ఎంతోమందితో మేథోమధనం చేసి అందరి సమక్షంలోనే భూముల రికార్డుల ప్రక్షాళనకు ధరణి పేరుతో నిర్ణయిం చారని, అందులో ఈనాటి మంత్రి ఆనాడు మా పార్టీలో ఉంటూ ఆయన కూడా పాల్గొన్నారని ఇది పొంగులేటి శ్రీనివాసరెడ్డికి కూడా తెలుసని బిఆర్ఎస్ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి అన్నారు. రెవెన్యూ చట్టాలను మార్చేందుకు నిర్వహించిన పలు సమావేశాల్లో పొంగులేటి శ్రీనివాసరెడ్డి నాటి సిఎంతో కూడా ఉన్నారని పల్లా రాజేశ్వర్‌రెడ్డి గుర్తుచేశారు. మంత్రి పొంగులేటి శ్రీని వాస్‌రెడ్డి కెసిఆర్ పట్ల చేసిన అభ్యంతరకర వ్యాఖ్యలను వారి విజ్ఞతకే వదిలివేస్తున్నానని అన్నారు. ఆ వ్యాఖ్యలను ఖండిస్తున్నాని పల్లా రాజేశ్వర్‌రెడినడ పేర్కొన్నారు. ధరణి పేరు బాగా లేదని భూమాత అని పెట్టుకోవడం కేవలం కేసిఆర్ ఆనవాలు కూడా ఆ సంస్కరణలో కనపడకుండా చేయడమే అని అన్నారు. 2017లో ఎల్ఆర్‌యుపి తీసుకొన్నాం, 584 మండలాల్లో 10,828 గ్రామాల్లో 15,700 బృందాలు భూ రికార్డులను పరిశీలించాయి. ఇందుకోసం 10,809 రెవెన్యూ ఉద్యోగులు 24వేల విఆర్ఏలు 535 సర్వేయర్లు కలిసి గ్రామాల్లో రికార్డులు పరిశీలించి సమాచారం తీసుకున్న తర్వాత పార్ట్-ఏ పార్ట్-బి అని పెట్టారు. పార్ట్-ఏ లో 90శాతం భూములు రికార్డు అయ్యాయి. ఇలాంటి చరిత్రాక నిర్ణయం ఏ ముఖ్యమంత్రి కూడా తీసుకోలేదని రాజేశ్వర్‌రెడ్డి సభకు వివరించారు. ధరణి బాగలేకపోతే అదే ఎందుకు వాడుతున్నారని అన్నారు. 82 లక్షల ఎకరాల భూమి ప్రభుత్వానికి సంబంధించిన గ్రామ కంఠాలు ఫారెస్ట్ ఇతర సంస్థలదిగా నిర్ధారణ చేశామని తెలిపారు. ప్రభుత్వభూమిని ప్రొహిబిటెడ్‌లో పెట్టామని తెలిపారు.



పురస్కారాలను ప్రదానం చేసిన దృశ్యం

## అద్భుతంగా రాణిస్తోన్న భారతీయ వివాహ వ్యవస్థ

### హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ రాధారాణి

**హైదరాబాద్ (చిక్కడపల్లి), ఆగస్టు 2, ప్రభాతవార్త:** దాంపత్య జీవితంలో ఒడిదుడుకులను ఎదుర్కొంటూ ముందుకు సాగడం వల్ల నేడు భారతీయ వివాహ వ్యవస్థ అద్భుతంగా రాణిస్తోందని హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ రాధారాణి అన్నారు. శుక్రవారం రాత్రి ఆరాధన కల్చరల్ అసోసియేషన్ అధినేత లోకం కృష్ణయ్య ఆధ్వర్యంలో 'విజయంలో భార్యాభర్తల భాగస్వామ్యం' పేరుతో ఉత్తమ దంపతులకు పురస్కారాల ప్రదానోత్సవ సభ గంగోత్రి గోనిలయం చైర్మన్ జి.హనుమంతరావు అధ్యక్షతన జరిగింది. ముఖ్యఅతిథిగా జస్టిస్ రాధారాణి, మాజీ రాష్ట్ర ట్రాన్స్‌పోర్టు సంయుక్త కమిషనర్ సిఎల్ఎన్ హాజరై పురస్కారాలను ఉమర్‌ఖాన్ దంపతులు (సేవారంగం), డాక్టర్ పద్మజ-డాక్టర్ శ్రీనివాసరాజు(వైద్యం), టీవీ.రంగయ్య మాస్టారు (నాటకం), జి.శ్రీని వాసన్-ములుగు శివజ్యోతి(పంచాంగకర్తలు), తిరుమల గుదిమెళ్ల యతీంద్ర ప్రవణాచార్యులు-రంగనాయకి(ఆధ్యాత్మిక), రమేశ్-పార్వతి(సేవ) అందించి గౌరవించారు. నృత్యగురువు నిర్మల ప్రభాకర్, స్వర్ణగిరి దేవస్థానాచార్యులు, ప్రధాన అర్చకులు దిట్టకవి శ్రవణ్‌స్వామి- భార్గవి ఆదర్శ ఫౌండేషన్ జివిఆర్ ఆరాధన కల్చరల్ ఫౌండేషన్ అధినేత గుదిబండి వెంకటరెడ్డి, యువకళావాహిని అధ్యక్షుడు లంక లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# ధరణి కారణంగానే బిఆర్ఎస్ ఓటమి

### భూసంస్కరణలు ఏ రూపంలో జరిగినా ముస్లింలు భూములు కోల్పోయారు

### అసెంబ్లీలో అక్బరుద్దీన్ ఒవైసి

**హైదరాబాద్, ఆగస్టు 2,ప్రభాతవార్త:** అసెంబ్లీ ఎన్నికలలో బిఆర్ఎస్ ఓటమికి ప్రధాన కారణాల్లో ఒకటి ధరణి పోర్టల్ కూడా అని అసెంబ్లీలో అక్బరుద్దీన్ ఒవైసి అన్నారు. ఇప్పటికైనా బిఆర్ఎస్ మిత్రులు అంగీకరించాలని సూచిం చారు. ధరణి కారణంగా ప్రజలు అనేక ఇబ్బందులు పడ్డారని గుర్తు చేసుకు న్నారు. వీలైనంత త్వరలో ధరణి పోర్టల్ మార్చాలని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని అక్బరుద్దీన్ కోరారు. ధరణి వచ్చాక ఎవరిపై ఎన్ని భూములు రిజిస్ట్రేషన్ అయ్యాయో తాను వివరాలతో సహా వివరిస్తాను అని కీలక వ్యాఖ్యలు చేశారు. ఇప్పటికే రాష్ట్ర ప్రభుత్వం ధరణిపేరును భూమాతగా మార్చిందని ఆయన తెలిపారు. నైజాం స్టేట్ బ్రిటీష్ ఇండియాలో విలీనం



అయిననాటి నుంచి ముస్లింలు భూములు పలు దఫాలుగా కోల్పోతూ నిర్వాసితులవుతూనే ఉన్నారని ఆయన ఆవేదన చెందారు. ప్రపంచ ప్రఖ్యాత మల్టినేషన్ కంపెనీ లకు ఇచ్చి భూములు కూడా ముస్లింలకు చెందిన వేల ఎకరాలే అని ఆయన అన్నారు. చంద్రబాబుశంషాబాద్ ఏయిర్‌పోర్టుకు ఎన్టీఆర్‌పేరు పెట్టుకుంటారని కాంగ్రెస్ రాజీవ్‌గాంధీ పేరు పెట్టుకుంటారని కానీ ఆ భూమి అక్కడ ప్రముఖ దర్గాకు చెందిన భూములు తీసుకొని వాటిని నిర్మించారని పేరు మాత్రం సం బంధంలేని వ్యక్తులది పెట్టారని ఆవేదన చెందారు. లాంకో హిల్స్ వక్ఫ్‌బోర్డు భూముల విషయంలో ఏపార్టీ కూడా చొరవ తీసుకొని న్యాయం చేయలేదని దుయ్యబట్టారు. ఉదయం శాసనసభ ఎజెండాను అర్ధరాత్రి ఇవ్వడం పట్ల ప్రతిపక్షనేతలతోపాటు అక్బరుద్దిన్ ఒవైసి నిరసన వ్యక్తం చేశారు.

**ధరణిని సిబిఐకి అప్పగించండి: బిజెపిఎల్‌పి లీడర్ మహేశ్వర్‌రెడ్డి**

ధరణి పోర్టల్ కేసును సిబిఐకి అప్పగించాలని బిజెపి ఎల్‌పి లీడర్ మహేశ్వర్‌రెడ్డి అన్నారు. కాకి లెక్కలు చెప్పిన కాంగ్రెస్ తప్పించుకొం టున్నదని 2,40లక్షల ఎకరాలభూమిని అన్యాక్రాంతం చేసి అనుయాయులపేరుతో రిజిష్టర్ చేయించుకున్న బిఆర్ఎస్ పార్టీ నాయకులను ఎందుకు జైలుకు పంపరని ఆయన ప్రశ్నించారు.సిబిఐకి ధరణి కేసు అప్పగించానలి ఆయన డిమాండ్ చేశారు.

## కోదండరామ్‌ను ఎమ్మెల్సీగా నియమించొద్దు

### గవర్నర్ జిష్ణుదేవ్‌కు దాసోజు శ్రవణ్ లేఖ

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, ఆగస్టు 2:** తెలంగాణకు గవర్నర్‌లు మారుతున్నా గవర్నర్ కోటా ఎమ్మెల్సీల నియామక వివాదం కొనసాగుతూనే ఉంది. టిజిఎస్ నేత కోదండరామ్,మీర్ అలీఖాన్‌లను గవర్నర్ కోటాలో ఎమ్మెల్సీలుగా నియమించవద్దని కొత్త గవర్నర్ జిష్ణుదేవ్ వర్మను బిఆర్ఎస్ నేతలు దాసోజు శ్రవణ్,కుర్ర సత్యనారాయణలు కోరారు. ఈ మేరకు జిష్ణుదేవ్‌శర్మకు శుక్రవారం(ఆగస్టు 2) వారు ఒక లేఖ రాశారు. ఎమ్మెల్సీల నియామకం విషయమై సుప్రీంకోర్టులో కేసు పెండింగ్‌లో ఉన్నందున తుది నిర్ణయం తీసుకోవద్దని లేఖలో కోరారు. కేసు పెండింగ్‌లో ఉన్న నేపథ్యంలో తాజాగా తెలంగాణ కేబినెట్ ఆమోదం తెలిపిన కోదండరామ్,అలీఖాన్ పేర్లపై గవర్నర్ ఏ నిర్ణయం తీసుకుంటారనేది ఉత్కంఠగా మారింది.

## సుప్రీంకోర్టు ఎస్సీ వర్గీకరణ తీర్పుపై మండలిలో చర్చ

### తీర్పును స్వాగతించిన సభ్యులు

**హైదరాబాద్, ఆగస్టు 2, ప్రభాతవార్త:** ఎస్సీ వర్గీకరణపై సుప్రీం కోర్టు ఇచ్చిన తీర్పుపై తెలంగాణ శాసనమండలిలో శుక్రవారం చర్చ జరిగింది. శాసనమండలి సమావేశాలు శుక్రవారం ఉదయం 10 గంటలకి ప్రారంభం కాగానే పిటిషన్లు, ప్రత్యేక ప్రస్తావనలకి అవకాశం ఇస్తున్నట్టు మండలి ఛైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి ప్రకటించారు. దీంతో కాంగ్రెస్ సభ్యులు టి జీవన్ రెడ్డి, తీన్మార్ మల్లన్న, బల్మూరి వెంకట్, బీఆర్ఎస్ సభ్యులు వాణి దేవి, ఉపా ధ్యాయ ఎమ్మెల్సీలు అలుగుబెల్లి నర్సిరెడ్డి, ఏవీఎన్ రెడ్డి, కూర రఘోత్తమ్‌లు తమ పిటిషన్లు, ప్రత్యేక ప్రస్తావనలను ప్రవేశ పెట్టారు. అనంతరం ఎస్సీ వర్గీకరపై సుప్రీంకోర్టు ఇచ్చిన చారిత్రక తీర్పుపై మండలిలో సుప్రీం ధర్మాసనం ఇచ్చిన తీర్పును ఆహ్వానిస్తూ, అభినందిస్తూ చర్చ చేపడుతున్నట్టు మండలి ఛైర్మన్ సుఖేందర్ రెడ్డి ప్రకటించారు. ఇందుకు మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి మాట్లాడుతూ తీర్పును స్వాగతిస్తున్నామని.. తీర్పు అమలుకి త్వరలోనే ఆర్డినెన్స్‌ను తీసుకురావడానికి ప్రయత్నిస్తున్నట్టు తెలిపారు. బీఆర్ఎస్ పక్ష నాయకుడు మధుసూదనాచారి మాట్లాడుతూ సుప్రీం తీర్పును స్వాగతిస్తున్నట్టు తెలిపారు. సుదీర్ఘకాలం ఉద్యమం సాగిందని.. ఈ తీర్పు ఉద్యమంలో అమరులైన వారికి అంకితమన్నారు. జీవన్‌రెడ్డి స్వాగతిస్తున్నట్టు తెలిపారు. బీఆర్ఎస్ సభ్యుడు గోరేటి వెంకన్న మాట్లాడుతూ తీర్పున స్వాగతిస్తూనే.. తీర్పు అమలుపై ఆర్డినెన్స్‌ను తీసుకురావడంపై రాష్ట్ర ప్రభుత్వం ఎందుకు తొందరపడుతుందో అర్థం కావడం లేదన్నారు. మాలలకి జనాభా మేరకు రిజర్వేషన్లను అమలు చేయాలన్నారు. ఎంఐఎం మండలి నాయకుడు రియాజుల్ హాసన్ ఎఫెండీ, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఏ నర్సిరెడ్డి, బీజేపీ సభ్యుడు ఏవీఎన్ రెడ్డి తీర్పును స్వాగతిస్తున్నట్టు, మద్దతు తెలుపుతున్నట్టు ప్రకటించారు.

## 24 వ్యవసాయ మార్కెట్లకు కొత్త పాలకవర్గాలు

### వ్యవసాయ మంత్రి తుమ్మల

**హైదరాబాద్, అగస్టు 2, ప్రభాతవార్త:** రాష్ట్ర వ్యాప్తంగా ఇప్పటి వరకూ 22 వ్యవసాయ మార్కెట్ యార్డులతో పాటు, తాజాగా మరో రెండు యార్డులకు నూతనంగా పాలకవర్గాలను నియమించినట్లు వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరావు తెలిపారు. ఈ మేరకు శుక్రవారం ఒక ప్రకటనలో ఖమ్మం జిల్లాలోని సత్తుపల్లి, కల్లూరు వ్యవసాయ మార్కెట్ యార్డులక కొత్త కమిటీలను నియమించడం జరిగిందన్నారు. సత్తుపల్లి వ్యవసాయ మార్కెట్‌కు ఛైర్‌పర్సన్‌గా దోమ ఆనంద్‌బాబు, వైస్ ఛైర్‌పర్సన్‌గా వెంటప్పరెడ్డి, కల్లూరు వ్యవసాయ మార్కెట్ యార్డుకు ఛైర్‌పర్సన్‌గా బాగం నీరజ, వైస్ ఛైర్‌పర్సన్‌గా రాజబోయిన కోటేశ్వరావులను నియమించినట్లు తెలిపారు. వీరితో పాటు, సంబంధిత యార్డులకు మిగిలిన కమిటీ సభ్యులను పూర్తి స్థాయిలో నియామకం చేసినట్లు పేర్కొన్నారు. వీటికి సంబంధించిన ఉత్తర్వులను విడుదల చేసినట్లు చెప్పారు.




సమావేశంలో మాట్లాడుతున్న జి.చెన్నయ్య

## సుప్రీం తీర్పునకు వ్యతిరేకంగా 8, 9, 10 తేదీల్లో ఢిల్లీలో భారీ ధర్నాలు

### మాల మహానాడు జాతీయ అధ్యక్షుడు జి.చెన్నయ్య హెచ్చరిక

**హైదరాబాద్ (సైఫాబాద్), ఆగస్టు 2, ప్రభాతవార్త:** ఎస్సీ, ఎస్టీ రిజర్వేషన్‌లపై సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు రాజ్యాంగ విరుద్ధమైనదని, ఆర్టికల్ 341కు విరుద్ధంగా రాజకీయ ప్రయోజనాల కోసం, రాజ్యాంగ స్ఫూర్తిని దెబ్బతీసేలా ఉం దని మాలమహానాడు జాతీయ అధ్యక్షుడు, మాల ప్రజాసంఘాల జెఎసి ఛైర్మన్ జి.చెన్నయ్య ఆరోపించారు. న్యాయ నిపుణులతో చర్చించి త్వరలో సర్వోన్నత న్యాయస్థానాన్ని ఆశ్రయిస్తామని ఆయన హెచ్చరించారు. శుక్రవారం ఎన్ఎస్ఎస్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ సుప్రీంకోర్టు తీర్పుకు వ్యతిరేకంగా ఈ నెల 8, 9, 10 తేదీల్లో ఢిల్లీలోని జంతర్‌మంతర్ ఎదుట భారీగా ధర్నా చేస్తామన్నారు.

**29న చలో సచివాలయం, సిఎం నివాసం ముట్టడి**

**హైదరాబాద్ (సైఫాబాద్), ఆగస్టు 2, ప్రభాతవార్త:** ఎస్సీ, ఎస్టీ రిజర్వేషన్‌లను రాష్ట్రాల వారీగా వర్గీకరణ చేసుకోవచ్చునని సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు ప్రతులను దగ్ధం చేస్తామని మాలమహానాడు జాతీయ కమిటీ, దళిత బహుజన పార్టీ హెచ్చరించాయి. శుక్రవారం హిమాయత్‌నగర్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాలమహానాడు జాతీయ అధ్యక్షుడు ప్రొ. వి.ఎల్. రాజు, దళిత బహుజన పార్టీ జాతీయ అధ్యక్షుడు వడ్లమూరి కృష్ణస్వరూప్ మాట్లాడుతూ సుప్రీం తీర్పునకు వ్యతిరేకంగా న్యాయపోరాటం చేస్తామని హెచ్చరించారు. రేవంత్‌రెడ్డి వ్యాఖ్యలు, కోర్టు తీర్పుకు వ్యతిరేకంగా ఈ నెల 29న 'చలో సచివాలయం ప్రదర్శన', సిఎం నివాసం ఎదుట నిరసన చేపడతామని, అలాగే ఏపిలో సిఎం చంద్రబాబు ఇంటిని కూడా ముట్టడిస్తామని వారు హెచ్చరించారు.

## సీలింగ్ యాక్ట్ తీసుకొస్తాం.. భూ పంపిణీ చేస్తాం

### అసెంబ్లీలో మంత్రి సీతక్క



**హైదరాబాద్, ఆగస్టు 2, ప్రభాతవార్త:** అద్భుతమైన సిలింగ్ యాక్ట్‌ను తీసుకొస్తాం ఫాం హౌజ్‌లపేరుతో వందల ఎకరాలను పోగేసుకున్న తీరును కట్టడి చేస్తాం అంటూ సీతక్క పల్లారాజ్వేర్‌రెడ్డికి ధీటుగా సమాధానం ఇచ్చారు. పల్లరాజేశ్వర్‌రెడ్డి ధరణి పోర్టల్‌తో గొప్పగా ఏదో చేశామని చెప్పుకొం టున్నారు ధరణి పోర్టల్ వచ్చాక కూడా ఇప్పటికీ మల్లంపల్లి ఏరియాలో 16వేల ఎకరాలభూమి ఎప్పుడో నైజాంకాలంలో పనిచేసిన ఉమర్‌ఖాన్ అనే కలెక్టర్‌పేరుతోనే భూములరికార్డులు వస్తున్నాయని ఎద్దేవా చేశారు. ఇందిరాగాంధీ భూ సంస్కరణలు చేపట్టి భూకేంద్రీకరణను నిరోధించారని ఇప్పుడు ధరణిపేరుతో సాధాబైనామాల్లో రాసుకున్న భూములు మళ్ళీ భూస్వాములకు దఖలు చేసేందుకు వీలుగా పోర్టల్ తీసుకొచ్చారని ఆమె ఆగ్రహం వ్యక్తంచేశారు. ములుగు జిల్లాలో ధరణి వల్ల జరిగిన అనర్థాల కారణంగా ఎంతో మంది ఆత్మహత్యలు చేసుకోవాల్సి వచ్చిందని ఆమె అన్నారు. కాంగ్రెస్ పార్టీ దున్నేవాడికి భూమి ఇవ్వాలనే ఉద్దేశంతో జాగిర్థాలను రద్దుచేశారు. ఇనాంభూములను స్వాధీనం చేసుకొని పేదలకు పంచారు. వినోభాభావే రూపంలో భూముల పంపిణీచేశారు. ఉమ్మడి రాష్ట్రంలో భూ సంస్కరణలు పెద్దఎత్తునజరిగాయని అన్నారు.వి ఆర్ వో వ్యవస్థ తీసేసి రికార్డులు మాయం చేశారని దుయయబట్టారు. మంచి అద్భుతమైన భూసంస్కరణలు జరిగేలా భూమాతను సంస్కరించాలని అన్నారు.ధరణి ఎప్పుడు మారుస్తారు అని ప్రజలు కూడా అడుగుతున్నారు .పాత పేపర్ల పేరుతో ఇప్పుడు పట్టా మా పేరు మీద ఉంది అని వస్తున్నారని మండిపడ్డారు. కాస్తుకాలమే లేకుండా చేశారు మీరని ఆగ్రహం వ్యక్తం చేశారు. విఆర్‌వోలు తప్పులు చేస్తున్నారని తీసేశారని మరి సెట్ చేశారా అని ప్రశ్నించారు. ఇందిరమ్మ ఇచ్చిన భూములు కూడా లాక్కొన్నారు సీలింగ్ యాక్ట్‌ను తుంగలోతొక్కారు అన్నారు. రైతుబంధు ఒకరికి దున్నేటోరు మరొకరు అన్నారు అని తెలిపారు. ములుగులో నేనే సాక్ష్యం అంటూ సీతక్క అన్నారు.

## సిఎం రేవంత్‌రెడ్డితో యుఎస్ కాన్సుల్ జనరల్ జెన్నిఫర్ లారెన్స్



**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, ఆగస్టు 2:** ముఖ్య మంత్రి రేవంత్‌రెడ్డిని యుఎస్ కాన్సుల్ జనరల్ జెన్నిఫర్ లార్సన్ కలిశారు. శుక్రవారం సిఎంను జూబ్లీహిల్స్‌లోని ఆయన నివాసంలో మర్యాద పూర్వకంగా కలిశారు.

# జాబ్ క్యాలెండర్ ద్వారా తీరనున్న పోలీసు శాఖ కష్టాలు

## ఇక ప్రతి యేడాది భర్తీలు.. 2025 భర్తీలపై ఖాళీల చిట్టా తయారుచేయనున్న అధికారులు

**హైదరాబాద్, ఆగస్టు 2, ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రభుత్వం శుక్రవారం నాడు అసెంబ్లీలో విడుదల చేసిన జాబ్ క్యాలెండర్ నిరుద్యోగులకు వరంగా మారగా పోలీసు శాఖ సుధీర్ఘ కాలంగా ఎదుర్కొంటున్న కష్టాలను గట్టెక్కించింది. పోలీసు శాఖలో 1990 దశకం వరకు ప్రతీ ఏడాది భర్తీలు వుండేవి. అప్పట్లో ప్రభుత్వంలో ఏ విభాగంలో భర్తీలు జరిగినా జరగకున్నా పోలీసు శాఖలో జూన్ నెలలో కచ్చితంగా ఎంపికలు జరిగేవి. అయితే రాష్ట్రంలో వరుసగా ప్రభుత్వాలు మారిన తరువాత పోలీసు సెలక్షన్ మూడేళ్లకు ఒకసారి లేదా ఐదేళ్లకు ఒకసారి జరగడం మొదలయ్యింది. తెలంగాణ రాష్ట్రం ఏర్పాటైన తరువాత గడచిన పదేళ్లలో ఇప్పటి వరకు కేవలం నాలుగుసార్లు మా త్రమే పోలీసు భర్తీలు జరిగాయి. పోలీసు శాఖలో భర్తీలు సవ్యంగా జరగక పోవడం వల్ల ఖాళీలు పెరిగిపోతుండడం ఒక సమస్య అయితే వున్న వారిపై పనిభారం ఎ క్కువవుతుండడం మరో సమస్యగా మారింది. ఈ విషయమై ఉన్నతాధికారులు గతంలో సిఎం మొదలుకుని ఇతర మంత్రుల దృష్టికి అనేకమార్లు తీసుకువచ్చినా ప్రయో జనం లేకుండా పోయింది. అయితే రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలో వచ్చాక తొలిసారిగా జాబ్ క్యాలెండర్ విడుదలయ్యింది. దీని ప్రకారం వచ్చే ఏడాది నుంచి ప్రతీ ఏప్రిల్ నెలలో ఎస్ఐ, కానిస్టేబుల్స్ ఖాళీల భర్తీల ప్రక్రియ మొదలై ఆగస్టులో రాత పరీక్షతో ముగుస్తుంది.

ఈ లెక్కన సెప్టెంబర్ లేదా అక్టోబర్‌లో ఎంపికైన వారికి శిక్షణ మొదలుతుంది. వీరంతా ఆ తరువాతి ఏడాది మే లేదా జూన్ నెలలో విధుల్లో చేరతారు.

పోలీసు శాఖ సర్కారు గుండెకాయ వండిదనేది అందరికి తెలిసిందే. శాంతి భద్రతల పరిరక్షణతో పాటు నేరాల నివారణ, ట్రాఫిక్ క్రమబద్ధీకరణ, ప్రముఖులకు భద్రత ఏర్పాటు తదితర అంశాలలో నిత్యం బిజీగా వుండే పోలీసు శాఖకు గతంలో ఏ ప్రభుత్వం అయినా అధిక ప్రాధాన్యం ఇచ్చేది. ఈ క్రమంలోనే ప్రతీ ఏడాది జూన్ నెల లో ఖాళీల భర్తీలు జరిగేవి. జూన్ నెలలోనే భర్తీలు ఎందుకంటే నిజాం కాలం నుంచి జూన్ నెలలో పోలీసు శాఖలో పదవీ విరమణ చేసేవారి సంఖ్య ఎక్కువగా వుం దేది. ఇది ఇప్పటికీ వుండడం గమనార్హం. అయితే అనేక కారణాల వల్ల మూడున్నర దశాబ్దాలుగా పోలీసు శాఖలో భర్తీలు అప్పుడప్పుడు మాత్రమే జరగసాగింది. పద వీ విరమణ వల్ల ఏటా పది శాతం ఖాళీలు ఏర్పడుతున్నాయి. రాష్ట్రంలో పోలీసుల సంఖ్య 80 వేల వరకు వుండగా ఇందులో 20 శాతం వరకు ఖాళీలు వున్నాయ ని చెబుతున్నారు. ఈ లెక్కన 16 వేల పోస్టులు ఖాళీగా వున్నాయి. ఇదే సమయంలో 20 వేల మంది వరకు హోంగార్డులు పోలీసులకు చేదోడువాదోడుగా విధులు ని ర్వహిస్తున్నారు. హోంగార్డుల విభాగంలోనూ ఖాళీలుండడం గమనార్హం. ప్రస్తుతం ఒక బ్యాచ్ పోలీసు సిబ్బంది సుమారు 14 వేల మంది నాలుగు నెలల క్రితమే శిక్షణ కు వెళ్లగా మరో ఐదారు నెలల్లో వీరు శిక్షణను పూర్తి చేసుకుని విధుల్లో చేరతారు. అయితే వీరు విధుల్లో చేరేసరికి పదవీ విరమణ వారితో కలుపుకుంటే ఖాళీలు 20 శాతం వరకు చేరతాయి. విదేశాల్లో పోలీసు భర్తీలు ప్రతీ ఏడాది జరుగుతుంటాయి. అది కూడా పదవీ విరమణ చేసేవారితో కలుపుకుని వుంటాయి.

అనేక దేశాల్లో పో లీసు ఖాళీలు రెండు శాతం కూడా వుండవంటే అతిశయోక్తి కాదు. ఇంతకు మించితే ప్రత్యేక భర్తీలు నిర్వహించి కొత్తవారి నియామకం చేబడతారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పాటైన కొత్తలో పోలీసు శాఖలో ప్రతీ ఏడాది భర్తీలు నిర్వహించేలా చూస్తామని ఉన్నతాధికారులు చెప్పినా అనేక కారణాల వల్ల అది సాధ్యం కాలేదు. అయితే చాలా కాలం తరువాత వచ్చే ఏడాది నుంచి క్రమం తప్పకుండా పోలీసు శాఖలో ఎస్ఐ, కానిస్టేబుల్స్ పోస్టుల భర్తీలు చేబట్టనున్నారు. రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన జాబ్ క్యాలెండర్‌లో ఈ విషయం పేర్కొనబడింది. ఈ లెక్కన వచ్చే ఏప్రిల్ నెలలో పోలీసు శాఖలో ఖాళీగా వున్న ఎస్ఐ, కానిస్టేబుల్స్ పోస్టులు సుమారు 20 వేల వరకు భర్తీ అయ్యే వీలుంది. దీంతో పాటు రెండు లేదా మూడు వేల హోంగార్డుల ఖాళీలు కూడా భర్తీ అయ్యే వీలుంది. పోలీసు భర్తీ ప్రక్రియ ఏప్రిల్ నెలలో మొదలై ఆగ స్టులో పూర్తయ్యే వీలుంది. ఇందుకోసం సర్కారు ఆదేశాల మేరకు పోలీసు శాఖ వారం పది రోజుల్లోనే కసరత్తులు మొదలుపెట్టనుందని తెలుస్తోంది. ఉమ్మడి జిల్లాల వారిగా శాంతి భద్రతలు, సాయుధ బలగం ఖాళీల ఎంపికకు సంబంధించి కసరత్తులు మొదలుకానున్నాయి. దీంతో పాటు తెలంగాణ స్పెషల్ పోలీసు. స్పెషల్ ప్రొటె క్షన్ ఫోర్స్ తదితర విభాగాలల్లో ఖాళీలు సైతం భర్తీ కానున్నాయి.

తెలంగాణ స్పెషల్ పోలీసు విభాగంలో బెటాలియన్లలో 15 శాతానికి పైగా ఖాళీలున్నాయి. వీటిని వెంటనే భర్తీ చేసే వీలుంది. అన్నీ అనుకున్నట్లుగా జరిగితే వచ్చే ఏడాది నుంచి క్రమం తప్పకుండా పోలీసు శాఖలో క్షేత్రస్థాయి భర్తీలు క్రమం తప్పకుండా జరిగే వీలుం ది. దీనివల్ల పోలీసు శాఖలో ముఖ్యంగా సాయుధ బలగం, స్పెషల్ పోలీసు విభాగంలో యువకుల సంఖ్య బ్యాలెన్స్‌గా వుంటుందని నిపుణులు అంటున్నారు.

## అసెంబ్లీ మీడియా పాయింట్

## మా సభ్యత్వం కాదు.. మీ సభ్యత్వం ఉంటుందో లేదో చూసుకోండి

### సిఎం రేవంత్‌రెడ్డిపై బిఆర్ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డి

**హైదరాబాద్, ఆగస్టు 2, ప్రభాతవార్త:** బిఆర్ఎస్ ఎమ్మెల్యేల సభ్యత్వాల రద్దు సంగతి తర్వాత ..సిఎం రేవంత్‌రెడ్డి అమెరికా వెళ్ళి వచ్చేవరకు ఆయన సభ్యత్వం ఉంటుందో లేదో చూసుకోవాలని బిఆర్ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డి సిఎం రేవంత్‌రెడ్డిని ఉద్దేశించి అన్నారు. ఖమ్మం, నల్గొండ మంత్రులు ఆయన సభ్యత్వం రద్దు చేసేలా ఉన్నారంటూ సెటైర్లు వేశారు. ఈమేరకు శుక్రవారం అసెంబ్లీ మీడియా పాయింట్ వద్ద మాట్లాడిన కౌశిక్‌రెడ్డి ముఖ్యమంత్రి బెదిరిస్తే ఒక్కడ భయపడే వాళ్లు ఎవరూ లేరన్నారు. అసెంబ్లీలో మైక్ ఇవ్వడం లేదని ఆరోపించారు. సబితా ఇంద్రారెడ్డిని అవమానించినందుకు సిఎం క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. హుజూరాబాద్‌లో ప్రజలకు రెండో విడత దళితబంధు నిధులు విడుదల చేయాలని డిమాండ్ చేశారు. హుజూరాబాద్‌లో అగ్నిప్రమాదం జరిగితేప ప్రభుత్వం స్పందించలేదని తన జీతం నుంచి బాధితులకు 4లక్షలు ఇచ్చానని చెప్పారు.

**ఉద్యోగ క్యాలెండర్‌పై స్పష్టత లేదు: పాయల్ శంకర్, బిజెపి ఎమ్మెల్యే**

ఉద్యోగ క్యాలెండర్ స్పష్టంగా లేదని ఎన్ని పోస్టులకు నోటిఫికేషన్ ఇస్తారో ప్రభుత్వం చెప్పలదేని బిజెపి ఎమ్మెల్యే పాయల్ శంకర్ అన్నారు. అసెంబ్లీ మీడియా పాయింట్ వద్ద మాట్లాడిన ఆయన కాంగ్రెస్ మరోసారి తెలంగాణ యువతను మోసం చేసిందన్నారు. రాబోయే రోజుల్లో తెలంగాణ యువత కాంగ్రెస్‌కు బుద్దిచెబుతారన్నారు. సభలో ఎంఐఎంకి అధిక ప్రాధాన్యత ఇచ్చి తమ పార్టీ ఎమ్మెల్యేలకు ఇవ్వడం లేదన్నారు. అసెంబ్లీలో తమ గొంతు నొక్కవచ్చునేమో కానీ..ప్రజాక్షేత్రంలో నొక్కలేరన్నారు. ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చేవరకు ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తూనే ఉంటామని పాయల్ శంకర్ పేర్కొన్నారు.

## స్టోన్ క్రషింగ్ ఇండస్ట్రీని ఆదుకోండి

### సిఎంను కోరిన క్రషింగ్ ఓనర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు కమలాకర్‌రెడ్డి

**హైదరాబాద్, ఆగస్టు 2, ప్రభాతవార్త:** స్టోన్ క్రషింగ్ ఇండస్ట్రీకి ఆదుకుని మద్దతు ఇచ్చి ఆదుకోవాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని తెలంగాణ క్రషింగ్ ఓనర్స్ అసోసియేషన్ అధ్యక్షులు కోరారు. ఈమేరకు అసోసియేషన్ అద్యక్షులు కమలాకర్‌రెడ్డి లేఖ రాశారు. రాష్ట్ర వ్యాప్తంగా 300 నుంచి 400 స్టోన్ క్రషింగ్ యూనిట్‌ల ఉన్నాయన్నారు. ప్రత్యక్షంగా పరోక్షంగా 50లక్షల మంది ఉపాధి పోతుందన్నారు. జిరో పర్మిట్ సిస్టం ఫూల్ ప్రూర్ విధానాన్ని, రాయల్టీ విషయంలో ప్రభుత్వం చొరవ తీసుకోవాలన్నారు. ఇరిగేషన్‌తో పాటు అన్ని రకాల అభివృద్ధిలో క్రషింగ్ భాగస్వామ్యంగా మారిందని, ఈ నేపథ్యంలో తమకు మద్దతు ఇవ్వాలని లేఖలో పేర్కొన్నారు.

## జోన్లు, ప్రాజెక్టుల వారీగా రైల్వే నిధుల కేటాయింపు

### సాగుతున్న ప్రక్రియ : రైల్వే బోర్డు వర్గాలు

**గుంతకల్లు రైల్వే, ఆగస్టు 2, ప్రభాతవార్త:** ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో రైల్వే బడ్జెట్‌లో నిధుల కేటాయింపుల ప్రక్రియ కొనసాగుతుందని రైల్వే బోర్డు అధికార వర్గాలు తెలిపాయి. కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ 2024-25 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి జులై 23న పార్లమెంట్‌లో ప్రవేశ పెట్టిన పూర్తిస్థాయి బడ్జెట్‌లో రైల్వేశాఖకు రూ.2,62,200 లక్షల కోట్ల రూపాయలను కేటాయించిన విషయం విధితమే. భారతీయ రైల్వేమంత్రిత్వ శాఖ మాత్రం జోన్‌లు ఉత్పత్తి కర్మాగారాలు, విద్యుదీకరణ, డబ్లింగ్, ట్రిప్లింగ్, ఫోర్ వే రైలు మార్గాల నిర్మానాలు వంటి ప్రధానమైన ప్రాజెక్టు నిర్మాణాలు,ప్రయాణికుల సిబ్బంది సదుపాయాలు, సిగ్నలింగ్, రైలు మార్గాల పునర్నిర్మాణం, భద్రతా వంటి పనులను చేపట్టే విషయంలో ఏ మేరకు నిధులు కేటాయించవలసిన విషయంలో ప్రాజెక్టు నిర్మాణాలు, పనులను సమీక్షలో రైల్వే బోర్డు వర్గాలు నిమగ్నమైనట్లు అధికార వర్గాల సమాచారం. ఏది ఏమైనా నిధుల కేటాయింపుల ప్రక్రియ వచ్చే వారంలో ఓ కొలిక్కి వస్తుందని, కేంద్ర కేబినెట్ ఆమోదం అనంతరం వాటిని అమలులోకి తెస్తామని వారు తెలిపారు.

## పంచాయతీరాజ్ శాఖపై 95,230 అభ్యంతరాలు వ్యక్తం చేసిన కాగ్

**హైదరాబాద్, ఆగస్టు 2, ప్రభాతవార్త:** 2019-20 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి పంచాయతీరాజ్ సంస్థలలో రూ.66,816.36లక్షల విలువలగల 95,230 పనులపై కాగ్ అభ్యంతరం వ్యక్తం చేసింది. శుక్రవారం కాగ్ తన నివేదికలో పంచాయతీరాజ్ శాఖ నిర్లక్ష్యంగా వ్యవహరించిన వాటిపై అభ్యంతరాలు వ్యక్తం చేసింది. చాలా గ్రామపంచాయతీలలో బకాయిలను వసూలు చేయలేదని వెల్లడించింది. అదేవిధంగా జిల్లాపరిషత్, మండల పరిషత్‌కు సంబంధించిన అంశాలపై కాగ్ అభ్యంతరం వ్యక్తం చేసింది. జిల్లా పరిషత్‌లో జోగులాంబ గద్వాలలో కొత్తగా ఏర్పడిన జెడ్‌పిసి/ఎంపిపిలకు ఫర్నిచర్ కొనుగోలు కోసం తిరిగి చెల్లింపు ప్రాతిపదికపై మంజూరు మొత్తం రూ.5లక్షలను చెల్లించలేదని పేర్కొంది. 2019-20 సంవత్సరంలో ఇంద్రకరణ్ గ్రామపంచాయతీలో రూ.7,37,683 మొత్తాన్ని వైకుంఠధామాలు నిర్మాణం కోసం డ్రాచేశారు.

# ఆరోగ్య నిర్వహణలో అవకతవకలు

### బోధనా విభాగంలో ఖాళీలతో వైద్య విద్యపై తీవ్ర ప్రభావం

### నీతి ఆయోగ్ వార్షిక సూచీ ప్రకారం తెలంగాణ స్కోరు 67

### అసెంబ్లీలో కాగ్ నివేదిక ప్రవేశపెట్టిన ప్రభుత్వం

**హైదరాబాద్, ఆగస్టు 2, ప్రభాతవార్త :** 2016 17 నుంచి 2021 22 సంవత్సరానికి తెలంగాణ వైద్య ఆరోగ్య శాఖకు సంబంధించిన నివేదికను రాష్ట్ర ప్రభుత్వం అసెంబ్లీలో ప్రవేశపెట్టింది. శుక్రవారం అసెంబ్లీలో ప్రవేశపెట్టిన ఈ నివేదికలో తెలంగాణ రాష్ట్రంలో ప్రజారోగ్యానికి సంబంధించిన మౌలిక సదుపాయాలు, ఆరోగ్య సేవల నిర్వహణపై విర్వహించిన ఆడిట్ సమీక్షలో కనుగొన్న ప్రధాన అంశాలను ఈ నివేదికలో పొందుపరిచారు. మచ్చుకు చేసిన తనిఖీలలో భారతీయ ప్రజారోగ్య ప్రమాణాల నిబంధనల ప్రకారం ఆరోగ్య సంరక్షణ సదుపాయాల అవసరాన్ని తీర్చడానికి నిపుణులైన వైద్యులు వైద్యాధికారులు ఇతర వైద్య అనుబంధ సిబ్బంది నియామకం కోసం మానవ వనరుల విభాగాన్ని తయారు చేయడం జరిగింది. అయితే, దీనికి సంబంధించిన సంపూర్ణ నివేదికను రాష్ట్ర వైద్య, కుటుంబ సంక్షేమ శాఖ సమర్పించలేదని వెల్లడించింది.

ప్రపంచ ఆరోగ్య సంస్థ నిబంధనల ప్రకారం ప్రతీ 1000 మందికి ఒక వైద్యుడు అందుబాటులో ఉండాల్సి ఉండగా, తెలంగాణ రాష్ట్రంలో వైద్యుల అందుబాటు లభ్యత 2017 నుంచి 22 వరకు 1 : 881 నిష్పత్తిగా ఉంది. అలాగే, వైద్య,ఆరోగ్య శాఖలో మంజూరైన పోస్టులకు, ఆరోగ్య సదుపాయాలలో ఉన్న ఆరోగ్య సంరక్షణ సిబ్బంది వాస్తవ స్థితికి మధ్య భారీగా అంచనాలు ఉన్నట్లు కాగ్ నివేదిక వెల్లడించింది. మొత్తం ఖాళీలు 45 శాతంగా ఉన్నాయి. అసోసియేట్ ప్రొఫెసర్ల కేడర్‌లో 48 శాతం, అసిస్టెంట్ ప్రొఫెసర్లు, ట్యూటర్లు కేడర్‌లో 40 శాతం, ఖాళీలతో మొత్తం 9 వైద్య కళాశాలల్లో బోధనా సిబ్బందికి సంబంధించి తీవ్ర కొరతను గమనించినట్లు పేర్కొంది. అసోసియేట్ ప్రొఫెసర్లు, అసిస్టెంట్ ప్రొఫెసర్ల పోస్టులలో ఖాళీలు వైద్య విద్యార్థులకు అందించే వైద్య విద్య నాణ్యతపై ప్రభావం చూపుతాయని కాగ్ నివేదికలో వెల్లడించింది. అలాగే, ఎన్‌హెచ్ఎం కింద తెలంగానలో అన్ని కేంద్ర ప్రాయోజిత కార్యక్రమాలను రాష్ట్ర ప్రభుత్వం అమలు చేసినప్పటికీ కేంద్ర ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాల ప్రకారం క్షయ వ్యాధి కేసుల ప్రటకన ప్రజారోగ్య సంస్థలకు సంబంధించిన తగ్గుతున్న ధోరణిని చూపిందని వివరించింది. అలాగే, జాతీయ మలేరియా నిర్మూలన కార్యక్రమం కింద 2017 21 కాలంలో 8 జిల్లాల్లో వార్షిక రక్త పరీక్ష రేటు నిరంతరంగా 10 శాతం కంటే తక్కువగా ఉందని కాగ్ నివేదిక పేర్కొంది. నీతి ఆయోగ్ సూచిక ప్రకారం తెలంగాణ 67 స్కోరుతో ఉన్నప్పటికీ ప్రసూతి మరణాల రేటు, ఇమ్యునైజేషన్, నవజాత శిశువుల మరణాల రేటు, సంస్థాగత ప్రసవాలు వంటి అంశాలలో తెలంగాణ మంచి ప్రతిభ కనబరిచిందని పేర్కొంది అయినప్పటికీ నిర్దిష్ట సూచికలకు సంబంధించి అంటే 10000 జనాభాకు మొత్తం వైద్యులు, నర్సులు, ఆత్మహత్యల రమణాల రేటు, రోడ్డు ట్రాఫిక్ ప్రమాదాల కారణంగా మరణాల రేటు, సిజేరియన్ ప్రసవాలు మొదలైన వాటిలో ఇంకా మెరుగుదలకు అవకాశం ఉందని కాగ్ నివేదిక వివరించింది.



## 316కి పెరిగిన వయనాడు మృతులు

### ఇప్పటికీ 300 మంది ఆచూకీ గల్లంతు

**వయనాడు, ఆగస్టు 2:** వాయనాడులో సంభవించిన ప్రకృతి భీభత్సంలో మృతుల సంఖ్య రోజురోజుకూ పెరుగుతోంది. ఇప్పటివరకూ 316మంది మృతిచెందినట్లు కేరళప్రభుత్వం ప్రకటించింది. సహాయక బృందాలు మృతదేహాల అన్వేషణకోసం జాగిలాలు మరోపక్క అధునాతన రాడార్ వ్యవస్థలతో గాలింపుచేపట్టాయి. ఇప్పటికీ మరో 300 మందికిపైగా ఆచూకీ గల్లంతయిందని, మరణాల సంఖ్య మరింతగా పెరిగే అవకాశం ఉందని అధికారులు చెపుతున్నారు. కేరళ ఎడిజిపి ఎంఆర్ అజిత్‌కుమార్‌మాట్లాడుతూ సుమారుగా 300 మంది మిస్ అయ్యారని, కొండచరియలువిరిగిపడటం వల్లనే ఈ ఘోర ఉదంతం చోటుచేసుకుందన్నారు. ఎన్డీఆర్‌ఎఫ్, డిఎస్‌జి, కోస్టుగార్డ్, నేవి, ఎంఇజి బృందాలు స్థానికులు, అటవీశాఖ ఉద్యోగులు మొత్తం సహాయక కార్యక్రమాల్లో పాల్గొంటున్నారు. ఆరోగ్యశాఖ మంత్రి వీణాజార్జి మాట్లాడుతూ ఐసియులు సిద్ధంచేసామని, ప్రకృతి వైపరీత్యాల్లో బాధితులు విషమపరిస్థితులనుంచి కోలుకునేందుకు ఈ ఐసియులు పనిచేస్తాయన్నారు. మంజేరిమెడికల్‌కళాశాల,కోజికోడ్‌మెడికల్ కళాశాల వంటి వాటికి ఎయిర్‌లిఫ్టింగ్‌లో బాధితులను మృతదేహాలను చేరుస్తున్నట్లు తెలిపారు. ఇప్పటివరకూ 200 మృతదేహాలకు పోస్టుమార్టం పూర్తిచేసారని, మరో 130 మృతదేహాలకు డిఎన్ఎ నమూనాలుసేకరించినట్లు మంత్రి తెలిపారు.

## స్కిల్ వర్సిటీలో ఆటోమేటివ్ విభాగం అడాప్ట్

### సిఎం రేవంత్‌రెడ్డితో ఆనంద్ మహీంద్రా భేటీలో అంగీకారం

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, ఆగస్టు 2:** ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డితో మహీంద్రా గ్రూప్,మహీంద్రా అండ్ మహీంద్రా లిమిటెడ్,టెక్ మహీంద్రా లిమిటెడ్ చైర్మన్ ఆనంద్ మహీంద్రా మర్యాదపూర్వకంగా భేటీ అయ్యారు. శుక్రవారం సిఎంను జూబ్లిహిల్స్‌లోని ఆయన నివాసంలో కలిశారు. రాష్ట్రంలో మహీంద్రా గ్రూప్ పెట్టుబడులు,ఇతర అంశాలపై చర్చ చేశారు. యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీలో ఆటోమోటీవ్ విభాగాన్ని అడాప్ట్ చేసుకునేందుకు ఆనంద్ మహీంద్రా అంగీకరించారు.

# హైదరాబాద్‌లో అక్రమాల నివారణకే హైడ్రా

### ఇంటి నంబర్లు మార్చాల్సిన అవసరం ఉంది

### అసెంబ్లీలో హైడ్రాపై చర్చకు సిఎం రేవంత్ సమాధానం



**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, ఆగస్టు 2:** హైదరాబాద్‌లో అక్రమాల నివారణకే హైడ్రా తెస్తున్నామని,దీని పరిది 2వేల కిలోమీటర్లకు విస్తరించామని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తెలి పారు. హైడ్రా(హైదరాబాద్ డిజాస్టర్ రెస్పాన్స్ అండ్ అసెట్ ప్రొటెక్షన్ ఏజెన్సీ)పై అసెంబ్లీలో స్వల్పకాలిక చర్చ జరిగింది. ఈ సందర్భంగా సిఎం మాట్లాడుతూ... ఎస్‌వోటీ,గ్రేహౌండ్స్ తరహాలోనే తమ హయంలో హైడ్రాను తెస్తున్నా మని వివరించారు. హైదరాబాద్ బ్రాండ్ ఇమేజ్‌ను హైడ్రా కాపాడుతుందని, హైదరాబాద్ సిటీ అభివృద్ధి కోసం 2050 మెగాప్లాన్ రూపొందిసు న్నామన్నారు. రాబోయే వందేళ్ల అభివృద్ధిని దృష్టిలో పెట్టుకుని హైడ్రాను ఏర్పాటు చేస్తున్నామన్నారు.

గతంలో గంటకు 2 సెం.మీ. వర్షాన్ని దృష్టిలో పెట్టుకుని హైదరాబాద్‌లో డ్రైనేజీ వ్యవస్థ డిజైన్ చేశారని, వాతావరణ మార్పులతో కుంభవృష్టి కురుస్తే వరదలు వస్తున్నాయన్నారు. నాళాలు అక్రమణలు చేయాలంటే గుండెల్లో గుబులు పుట్టాలని, అలాంటి వ్యవస్థను తీసుకొస్తామన్నారు. హైదరాబాద్‌లో ఇంటి నెంబర్లు మార్చాల్సిన అవసరం ఉందని తెలిపారు. ప్రపంచంతో పోటీ పడేలా చేసేందుకే సంస్కరణలు తెస్తున్నామన్నారు. హైదరాబాద్ నగరానికి కాంగ్రెస్ 1965లో మంజీర జలాలు,1982లో సింగూరు జలాలు, 2004లో కృష్ణా ఫేజ్1,2008లో కృష్ణా ఫేజ్2 ద్వారా కాంగ్రెస్ తాగునీరు అందించిందన్నారు.

భిన్నాభిప్రాయాలు ఉన్నా చంద్రబాబు,వైఎస్ఆర్ నగరం అభివృద్ధికి కృషి చేశారన్నారు. వైఎస్ఆర్... ఓఆర్ఆర్ నిర్మిస్తే కొందరు దాన్ని తాకట్టు పెట్టారని, ఓఆర్ఆర్‌ను తాకట్టు పెట్టినవారు సభ నుంచి పారిపోయారని విమర్శించారు. హైదరాబాద్‌లో సరస్సులు మాయమవుతు న్నాయి. నాలాల కబ్జాలతో హైదరాబాద్ అతలాకుతలమవుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. మల్లన్నసాగర్ నుంచి ఉస్మాన్‌సాగర్‌కు జలాల తరలింపునకు ప్రణాళిక సిద్దం చేశామన్నారు. రూ.6వేల కోట్ల ప్రతిపాదనలు ప్రధాని,జలశక్తి శాఖ మంత్రికి ఇచ్చామన్నారు.

# తెలంగాణలో రాబడి కన్నా, రెవెన్యూ వ్యయం ఎక్కువ

### నిర్దేశించిన పరిమితి కన్నా 6 శాతం ఎక్కువ రుణాలు

### 2022-23 సంవత్సరానికి సంబంధించిన కాగ్ రిపోర్ట్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, ఆగస్టు 2:** తెలంగాణలో రెవెన్యూ రాబడి కన్నా రెవెన్యూ వ్యయం ఎక్కువగా ఉందని కాగ్ నివేదిక పేర్కొంది. 2023 మార్చితో ముగిసిన 2022-23 ఏడాదికి రాష్ట్ర ఆర్థిక స్థితిగతులపై శుక్రవారం అసెంబ్లీలో కాగ్ నివేదికను ఆర్థిక శాఖ మంత్రి మల్లు భట్టి విక్రమార్క ప్రవేశపెట్టారు. మిషన్ భగీరథ,కాళేశ్వరం ప్రాజెక్టులకు భారీగా ఖర్చు చేసినట్లు పేర్కొంది.తీసుకున్న రుణాలు చెల్లించడానికి ఎక్కువ ఖర్చులు చేసినట్లు పేర్కొంది. కార్పొరేషన్ల పేరుతో తీసుక్న రుణాలను మళ్లీ అప్పులు చెల్లించడానికి వినియోగించినట్లు తెలిపింది. గత ప్రభుత్వం 15వ ఆర్థిక సంఘం నిర్దేశించిన పరిమితి కన్నా 6శాతం ఎక్కువ రుణాలు తీసుకున్నదని తెలిపింది. గత సంవత్సరం బడ్జెట్‌లో పన్నేతర రాబడి అంచనాలు ఎక్కువగా వేశారని, ఎస్సీ అభివృద్దిలో 58శాతం, ఎస్టీ నిధుల్లో 38శాతం వినియోగం కాలేదన్నారు. ఖర్చు అయిన ఎస్సీ,ఎస్టీ ప్రత్యేక అభివృద్ధి నిధులను దారి మళ్లించారని కాగ్ నివేదికలో వెల్లడైంది. రెవెన్యూ రాబడుల వృద్ధి రేటు ఒక శాతం తగ్గిందని కాగ్ నివేదికలో వెల్లడించింది. 2022-23లో ప్రభు త్వం ఇచ్చిన రుణాలు,అడ్వాన్స్‌లు 150శాతం పెరిగాయని, సొంత రాబడి లేని సంస్థలకు ప్రభుత్వం రుణాలు ఏర్పాటు చేసిందని పేర్కొంది. 2022-23లో బడ్జెట్ వెలుపలి రుణాలు రూ.1,18,629 కోట్లుగా అంచనా వేసిందని, ఆయా రుణాలకు ప్రభుత్వం తదుపరి రుణాలుగా రూ.17,829 కోట్లు అందించిందన్నారు. రాష్ట్రాభివృద్ధి రుణాల వడ్డీపై ఖర్చు తక్కువగా అంచనా వేస్తున్నారని,కేంద్రం నుంచి వచ్చే గ్రాంట్లను భారీగా అంచనా వేస్తున్నారని కాగ్ పేర్కొంది.



## శ్రీలంక వర్సెస్ భారత్ వన్డే తొలిమ్యాచ్ డ్రా

**కొలంబో, ఆగస్టు 2:** భారత్ శ్రీలంక జట్లమధ్య మొదలయిన వన్డేసిరీస్ డ్రాతో మొదలయింది. శునరకవారం జరిగిన ఈమ్యాచ్‌లో రెండు జట్లు కూడా సరిగ్గా 230 పరుగులుచేసాయి. ఈమ్యాచ్‌కు సూపర్‌ఓవర్ లేకపోవడంతో మ్యాచ్ ఫలితం తేలకుండా డ్రాగా ముగిసింది. ఓదశలో ఈజీగా గెలిచేలా కనిపించిన భారత్‌చివరకు నిరాశాజనకమైన ఫలితం అందుకుంది. స్కోర్లు సమం అయిన తర్వాత అదే స్కోరువద్దరెండు వికెట్లుకోల్పోయి విజయం దూరంచేసుకుంది. 67పరుగులు చేయడంతోపాటు రెండు వికెట్లు తీసిన దునిత్ వెల్లలాగే ప్లేయర్ ఆఫ్‌ది మ్యాచ్‌గా నిలిచాడు. ఈ మ్యాచ్‌లో టాస్ గెలిచి బ్యాటింగ్‌చేసిన శ్రీలంక నిర్ణీత 50 ఓవర్లలో ఎనిమిది వికెట్ల నష్టానికి 230 పరుగులుచేసింది. శ్రీలంకపేరుచెబితేనే చెలరేగిపోయే టీమిండియా పేసర్‌మహ్మద్ సిరాజ్ ఇన్నింగ్స్ మూడో ఓవర్‌లోనే ఓపెనర్ అవిష్క ఫెర్నాండోను ఒకే ఒక్కపరుగు ఇచ్చి ఔట్‌చేసాడు. ఆ తర్వాత శివమ్‌దూబె అక్షర్‌పటేల్, కుల్దీప్‌యాదవ్‌లు కుశాల్ మెండిస్‌ను 14 పరుగులవద్ద, సమర విక్రమ 8 పరుగులవద్ద సమరవిక్రమ ఎనిమిది, అసలంకలను 14 రుగులకే పెవిలియన్ పంపించారు. దీనితో 101 పరుగులకే ఐదు వికెట్లు కోల్పోయిన శ్రీలంక కష్టాల్లోపడింది కానీ దునిత్ వెల్లలాగే 65 బంతుల్లో 67 పరుగులుచేస్తే ఓపెనర్ పథుమ్ నిసంక 75 బంతుల్లో 56 పరుగులు చేయడంతోపోరాడే స్కోరుచేసింది. భారత బౌలర్లలో అర్షదీప్‌సింగ్ రెండు, అక్షర్‌పటేల్ రెండు వికెట్లు తీయగా మహ్మద్ సిరాజ్, శివమ్‌దూబె, కుల్దీప్ యాదవ్, వాషింగ్టన్ సుందర్‌లుఒక్కో వికెట్ తీసారు.

అనంతరం స్వల్ప లక్ష్యంతో బరిలోకి దిగిన బారత్‌కు ఓపెనర్లు మంచి ఆరంభం అందించారు. రోహిత్‌శర్మ 47 బంతుల్లో 58 పరుగులుచేయడంతో భారత్ 12.3 ఓవర్లలో 75 పరుగులుచేసింది. రోహిత్ ఔట్ అయ్యాక భారత్ బ్యాటింగ్ గతి తప్పింది. వరుసగా వికెట్లు నష్టపోయింది. చివరిలోస్కోర్లు సమమైననాటికి భారత్‌చేతిలో రెండు వికెట్లు ఉన్నాయి. అయితే అదే స్కోరువద్ద శివమ్‌దూబె, అర్షదీప్‌సింగ్ ఔట్ కావడంతో భారత్ 47.5 వోర్లలో 230 పరుగులకు ఆలౌట్ అయింది. దీనితో గెలిచేమ్యాచ్‌లో భారత్‌కు మ్యాచ్ డ్రా అయింది.

# హైటెక్స్‌లో ప్రారంభమైన క్రెడాయ్ ప్రాపర్టీ షో

## అందుబాటులో 200పైగా రియాల్టీ సంస్థల 800 ప్రాజెక్టులు



మాదాపూర్ హైటెక్స్‌లో క్రెడాయ్ ప్రదర్శనను ప్రారంభిస్తున్న దృశ్యం

**హైదరాబాద్ (సైబరాబాద్ ప్రతినిధి), ఆగస్టు 2, ప్రభాతవార్త:** కాన్‌ఫెడరేషన్ ఆఫ్ రియలెస్టేట్ డెవలపర్స్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా (క్రెడాయ్) ప్రాపర్టీషో శుక్రవారం మాదాపూర్‌లోని హైటెక్స్‌లో ఘనంగా ప్రారంభమైంది. దేశవ్యాప్తంగా పేరుగాంచిన వివిధ రియాలిటీ సంస్థలు ఈ ప్రదర్శనలో పాల్గొని తమ ప్రాజెక్టులను ప్రదర్శిస్తు న్నాయి. క్రెడాయబిలిటీ ప్రాపర్టీషో నేపథ్యంలో మొట్టమొదటిసారిగా నిర్వహిస్తున్న ఈ ప్రదర్శనను ఐజిబిసి నేషనల్ వైస్‌చైర్మన్ సి.రాజశేఖర్‌రెడ్డి, క్రెడాయ్ నేషనల్ సె క్రటరీ జి.రామ్‌రెడ్డి,ఇసి మెంబర్ సిహెచ్‌రాంచెంద్రారెడ్డిలతో కలిసి ప్రారంభించారు. దాదాపు 200లకు పైగా పేరొందిన రియాల్టీ సంస్థలు తమ ఆల్ట్రా లగ్జరీ అపార్టుమెంట్లు, విల్లాలు, వాణిజ్య సముదాయాలు, ఓపెన్ ప్లాట్లను ప్రదర్శనకు ఉంచారు.

దాదాపు 800ప్రాజెక్టులు ఈ ప్రదర్శనలో కొనుగోలుదారుల కోసం అందు బాటులో ఉంచారు. ఆయా ప్రాజెక్టులకు బ్యాంకు రుణాలు అందించేందుకు సైతం వివిధ బ్యాంకులు ఈ ప్రదర్శనలో పాల్గొన్నాయి. ఈసందర్భంగా క్రెడాయ్ హైదరాబాద్ అధ్యక్షుడు వి.రాజశేఖర్‌రెడ్డి మాట్లాడుతూ రియలెస్టేట్ రంగంలో నమ్మకం, పారదర్శకత ప్రాతిపదికగా నూతన ఆవిష్కరణలను పెట్టుబడిదారులకు అందుబాటులోకి తీసుకురావాలన్న లక్ష్యంతో క్రెడాయ్ ఇలాంటి ప్రదర్శనలను ఏర్పాటు చేస్తుందన్నారు. తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం ఏర్పాటైననాటినుంచి హైదరాబాద్ నగరం రియలెస్టేట్ రంగంలో అత్యంత వేగంగా దూసుకుపోతుందన్నారు.

ప్రపంచంలో అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న నగరాల్లో హైదరాబాద్ నాలుగవ స్థానంలో నిలవడం మనకెంతో గర్వకారణమన్నారు. ప్రస్తుత ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నేతృత్వంలో రియలెస్టేట్ రంగం మరింత వేగంగా వృద్ధిచెందుతోందని, 2023నవంబరు నుంచి 2024జూన్ వరకు 45,000 ఆస్తుల రిజిస్ట్రేషన్ జరిగిందని, ఈకాలంలోనే 8శాతం ధరల పెరుగుదలే ఇందుకు నిదర్శనమన్నారు.నగర ఆర్థిక వృద్ధిని మరింత వేగవంతం చేయడానికి అవసరమైన మౌలిక సదుపాయాలను పెంచేందుకు ప్రస్తుత ప్రభుత్వం ప్రత్యేక చొరవ చూపుతుందన్నారు. నగర సర్వతోముఖాభివృద్ధికోసం బడ్జెట్‌లో ప్రత్యేక కేటాయింపులు చేయడం ద్వారా హైదరాబాద్ నగరాన్ని ప్రపంచపటంలో ప్రత్యేకమైనదిగా తీర్చిదిద్దేందుకు ప్రాధాన్యతనిస్తున్నారని తెలిపారు. తాము ముఖ్యమంత్రితో సమావేశమైనప్పుడు ఆయన 2050కి సంబంధించిన విజన్‌ను తమ కళ్లకు కట్టినట్లుగా వివరించారని, తెలంగాణ అభివృద్ధిపట్ల ఆయనకున్న చిత్తశుద్ధి,పట్టుదల తమను ఆశ్చర్యానికి గురిచేసిందన్నారు.

రానున్న రోజుల్లో నగర రియలెస్టేట్ రంగం కొత్తపుంతలు తొక్కుతూ మరెన్నో రికార్డులను అదిగమించనుందని ఆశాభావం వ్యక్తంచేశారు. ఈనెల నాలుగవ తేదీవరకు కొనసాగనున్న ఈప్రదర్శనకు నగరంలోని పెట్టుబడిదారులు, కొనుగోలుదారులు పెద్దసంఖ్యలో హాజరవుతున్నారు. ఈకార్యక్రమంలో క్రెడాయ్ హైదరాబాద్ అధ్యక్షుడు ఎన్.జైదీప్‌రెడ్డి, కార్యదర్శి జగన్నాధరావు తదితర కర్యావర్గ సభ్యులు పాల్గొన్నారు.

# లవ్, ఫ్యామిలీ ఎమోషన్స్ 'అలనాటి రామచంద్రుడు'

యంగ్ అండ్ ట్యాలెంటెడ్ కృష్ణవంశీ, మోక్ష లీడ్‌రోల్స్‌లో నటిస్తున్న లవ్ ఎంటర్‌టైనర్ 'అలనాటిరామచంద్రుడు' చిలుకూరి ఆకాష్‌రెడ్డి దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రానికి హైనివా క్రియేషన్స్ బ్యానర్‌పై హైమావతి, శ్రీరామ్ జడపోలు నిర్మిస్తున్నారు. ఈ సినిమా ప్రమోషనల్ కంటెంట్‌కి చాలా మంచి రెస్పాన్స్ వచ్చింది. టాప్ ప్రొడక్షన్ అండ్ డిస్ట్రిబ్యూషన్ సంస్థ ఎస్‌విసి (శ్రీ వెంకటేశ్వర క్రియేషన్స్) ఈ చిత్రాన్ని ఆగస్ట్ 2న గ్రాండ్‌గా విడుదలైంది. ఈ నేపథ్యంలో హీరో కృష్ణ వంశీ విలేకరుల సమావేశంలో సినిమా విశేషాలు పంచుకున్నారు.



కృష్ణవంశీ

**మీకు సినిమాపై ఆసక్తి ఎప్పుడు ఏర్పడింది? మీ జర్నీ గురించి చెప్పండి?** మాది కడప. చిన్నప్పటి నుంచి సినిమాలంటే పిచ్చి,ఫాషన్. ముఖ్యంగా మాస్ సినిమా లంటే చాలా ఇష్టం. బాలయ్య, ఎన్టీఆర్, ప్రభాస్ సినిమాలు.. ఇలా మాస్ సినిమా ఏదున్నా ఫస్ట్‌డేనే చూసే వాడిని. కాలేజ్‌లో వున్నప్పుడు ఒక షార్ట్‌ఫిల్మ్‌లో నటించాను. ఇంజనీరింగ్ చేశాను. కోవిడ్ సమయంలో సత్యనంద్ దగ్గర నటలో శిక్షణ తీసుకున్నాను. హైదరాబాద్‌కు వచ్చి సినిమా ప్రయత్నాలు చేశాను. ఈ క్రమంలో డైరెక్టర్ ఆకాష్ అడిషన్ నచ్చి ఈ సినిమా చేయడం జరిగింది.

**'అలనాటి రామచంద్రుడు' కథలో మీకు నచ్చిన పాయింట్ ఏమిటి?** డైరెక్టర్ ఆకాష్ చాలా అద్భుతమైన కథ చెప్పారు. మ్యూజిక్, విజువల్స్ రెఫరెన్స్‌తో సహా చెప్పారు. ఆయన చెప్పినపుడే మంచి సినిమా చూసిన అనుభూతి కలిగింది. ఇందులో నా పాత్ర పేరు సిద్ధు. తనది ఇంట్రోవర్ట్ క్యారెక్టర్. చాలా కాంప్లెక్స్ క్యారెక్టర్.

**ఈ సినిమా కోసం మీరు చేసిన హోం వర్క్ ఏమిటి?** ఇందులో నాది ఇంట్రోవర్ట్ క్యారెక్టర్. హాలీవుడ్‌లో ఒరెండు సినిమాలు చూశాను. అవి చూసి కొన్ని నేర్చుకున్నాను. అలాగే ఈపాత్రకు చాలా దగ్గరైన నాఫ్రెండ్ వున్నాడు. వాడిని గుర్తు చేసుకున్నాను. తను నాకు మంచి రిఫరెన్స్‌గా యూజ్ అయ్యాడు.

**'అలనాటి రామచంద్రుడు' యూత్‌కి కనెక్ట్ అయ్యే సినిమానా?** యూత్ థౌసెండ్ పెర్సెంట్ కనెక్ట్ అవుతారు. అలాగే ఫ్యామిలీ కూడా కనెక్ట్ అవుతుంది.

**'అలనాటి రామచంద్రుడు' టైటిల్ జస్టిఫికేషన్ ఏమిటి?** ఇందులో సిదుధ పాత్ర నిజాయితీగా గల మనిషి. రాముడులాంటి మనిషి. ఒక్క అబద్ధం కూడా చెప్పడు. తనలో తనే ఘర్షణ పడుతుంటాడు. బ్యూటీఫుల్, పొయిటిక్‌గా వుంటుంది.

**ఇందులో డ్యాన్స్, ఫైట్స్ ఉన్నాయా?** వున్నాయి. డ్యాన్స్ చిన్నప్పటి నుంచి చేసేవాడిని. ఫైట్స్ చేయడం ఫస్ట్ టైం. ఎమోషన్‌కి తగ్గట్టే ఫైట్స్ వస్తాయి. కొన్ని స్టంట్స్ నేర్చుకున్నారు.

**హీరోయిన్ మోక్షతో వర్కింగ్ గురించి?** మోక్ష నా కంటే సీనియర్, ఇప్పటికే కొన్ని సినిమాలు చేసింది. అయినప్పటికీ తను చాలా డౌన్ టు ఎర్త్ వుంటుంది. మా పాత్రలకు తగ్గట్టు కెమిస్ట్రీ చాలా కుదిరింది. తను చాలా అద్భుతంగా పెర్ఫారెన్స్ చేశారు. డైరెక్టర్ ఆకాషన ఇంత గొప్ప అవకాశం ఎప్పటికీ రుణపడి ఉంటాను. అలాగే దిల్ రాజు సపోర్ట్ చేయడం ఎప్పటికీ మర్చిపోలేను.

**కొత్త కథలు విన్నారా?** 'అలనాటి రామచంద్రుడు' హీరోగా నా మొదటి మెట్టు. ప్రస్తుతం ఈ సినిమాపై నా దృష్టి ఉంది. కొన్ని కథలు విన్నాను.

# 'సరిపోదా శనివారం' పవర్ ప్యాక్డ్ యాక్షన్ పోస్టర్

నేచురల్ స్టార్ నాని, డైరెక్టర్ వివేక్ ఆత్రేయ మోస్ట్ ఎవైటెడ్ పాన్ ఇండియా ఫిల్మ్ 'సరిపోదా శనివారం' ప్రమోషన్స్ ఫుల్ స్వింగ్‌లో జరుగుతున్నాయి. పోస్టర్లు, గ్లింప్సెస్,సాంగ్స్, సినిమా నుండి వచ్చే ప్రతి అప్‌డేట్ హ్యూజ్ బజ్ క్రియేట్ చేస్తున్నాయి. రీసెంట్‌గా రిలీజైన నాట్ ఏ టీజర్ వీడియోకి ట్రెమండస్ రెస్పాన్స్ వచ్చింది. అలాగే సినిమాలోని ఇంపార్టెంట్ క్యారెక్టర్స్‌ని పరిచయం చేస్తూ రిలీజ్ పోస్టర్ సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. తాజాగా సరిపోదా శనివారం మేకర్స్ ఓ బ్రాండ్ న్యూ పోస్టర్ రిలీజైంది. ఈ పోస్టర్ నాని పవర్ ప్యాక్డ్ లుక్‌లో అదరగొట్టాడు. రగ్గడ్‌లో లుక్‌లో



చేతిలో వెపన్ పట్టుకుని పవర్‌ఫుల్ ఇంటెన్స్ యాక్షన్ మోడ్‌లో కనిపించారు. మూవీలో హై ఆక్టేవ్ యాక్షన్ వుండబోతోందని ఈ పోస్టర్ చూస్తే అర్థమౌతోంది. ఈ చిత్రాన్ని డివివి ఎంటర్‌టైన్‌మెంట్ బ్యానర్‌పై డివివి దానయ్య, కళ్యాణ్‌దాసరి హై బడ్జెట్, భారీ కాన్వాస్‌తో నిర్మిస్తున్నారు. ఈ పాన్ ఇండియా అడ్రినలిన్ ఫిల్డ్ యాక్షన్ - అడ్వెంచర్‌కు కార్తీక శ్రీనివాస్ ఎడిటర్. ఆగస్ట్ 29, 2024 తెలుగు, తమిళం, కన్నడ, మలయాళం, హిందీ భాషల్లో ఈ చిత్రం గ్రాండ్‌గా విడుదల కానుంది. నటీనటులు: నాని, ప్రియాంక అరుల్ మోహన్, ఎస్‌జె సూర్య, సాయి కుమార్, అజయ్, అదితిబాలన్, మురళీశర్మ, అజయ్‌ఘోష్, హర్షవర్ధన్, శుభలేక సుధాకర్. సాంకేతిక సిబ్బంది: రచన, దర్శకత్వం: వివేక్‌ఆత్రేయ, నిర్మాతలు: డివివి దానయ్య, కళ్యాణ్‌దాసరి, బ్యానర్: డివివి ఎంటర్‌టైన్‌మెంట్స్, సంగీతం:జేక్స్ బిజోయ్, డీవోపీ: మురళిజి, ఎడిటర్: కార్తీక శ్రీనివాస్, ఫైట్స్: రామ్-లక్ష్మణ్, పీఆర్వో: వంశీ-శేఖర్, మార్కెటింగ్: వాల్స్ అండ్ ట్రెండ్స్ తదితరులు.

# 'సిఎం రేవంత్'తో భరత్ భూషణ్ భేటీ

తెలుగు ఫిలిం ఛాంబర్ ఆఫ్ కామర్స్ నూతన అధ్యక్షుడిగా ఎన్నికైనందున భరత్‌భూషణ్ తెలంగాణ సిఎం రేవంత్ రెడ్డిని కలిసి పుష్పగుచ్ఛం అందించి తెలుగు సినీ ఇండస్ట్రీ సమస్యలు, గద్దర్ అవార్డ్స్ గురించి చర్చించారు. ఈ సందర్భంగా తెలుగు ఫిలిం ఛాంబర్ ఆఫ్‌కామర్స్ అధ్యక్షుడు భరత్ భూషణ్ మాట్లాడుతూ, ఎంతో బిజీ షెడ్యూల్ ఉండి కూడా కలవడానికి అవకాశం ఇచ్చి ముచ్చటించినందుకు సిఎంరేవంత్ రెడ్డికి కృతజ్ఞతలు తెలియచేసుకుంటు



న్నాను. ఇండస్ట్రీలో ఉన్న సమస్యల్ని పరిష్కరించడంలో ప్రభుత్వం నుంచి ఎప్పుడు సహాయం అందుతుందని ఆయన చెప్పడం చాలా ఆనందంగా ఉంది. తెలంగాణ సిఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ, తెలుగు ఫిలిం ఛాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షుడిగా ఎన్నికైనందుకు భరత్ భూషణ్‌కి అభినందనలు. నా అమెరికా పర్యటన తర్వాత తెలుగు సినీ ఇండస్ట్రీలో మీటింగ్ ఏర్పాటు చేసి తెలంగాణ ప్రభుత్వం తరపు నుంచి ఎలాంటి సపోర్ట్ కావాలన్నా అందించడానికి సిద్ధంగా ఉనామన్నారు.

# '35-చిన్న కథకాదు' స్పెషల్ గ్లింప్స్

నివేత థామస్, ప్రియదర్శి, విశ్వదేవ్, గౌతమి, భాగ్యరాజ్ లీడ్ రోల్స్‌లో నటించిన న్యూఏజ్ క్లీన్ ఎంటర్‌టైనర్. '35 - చిన్న కథకాదు'. సురేష్‌ప్రొడక్షన్స్, ఎస్ ఒరిజినల్స్, వాల్టెయిర్ ప్రొడక్షన్స్ బ్యానర్లపై రానా దగ్గుబాటి, సృజన్ యరబోలు, సిద్ధార్థ్ రాళ్లపల్లి నిర్మిస్తున్న ఈ చిత్రానికి నందకిషోర్ ఈమాని రైటర్ డైరెక్టర్. ఇప్పటికే విడుదలైన ఈ సినిమా ప్రమోషన్ కంటెంట్ చాలా మంచి రెస్పాన్స్ వచ్చింది. ఈ రోజు మేకర్స్ లెక్కల మాస్టారు ఎమ్. చాణక్యవర్మగా యాక్టర్ ప్రియదర్శిని పరిచయం చేస్తూ ఒక స్పెషల్ గ్లింప్స్‌ని రిలీజ్ చేశారు. లెక్కలు మాస్టారుగా ప్రియదర్శి క్యారెక్టర్ చాలా ఇంట్రస్టింగ్‌గా వుంది. లుక్ పెర్ఫార్మన్స్ చాలా నేచురల్‌గా వున్నాయి. ఈ గ్లింప్స్ ప్రియదర్శి క్యారెక్టర్, సినిమా క్యూరియాసిటీని పెంచింది. స్కూల్ ఎపిసోడ్స్ స్పెషల్ ఎట్రాక్షన్‌గా క్లీన్ ఎంటర్‌టైన్ మెంట్‌తో అన్ని వర్గాల ప్రేక్షకులను అలరించేందుకు ఈ సినిమా సిద్ధమైంది. పెళ్లిచూపులు, సమ్మోహనం, అంటే సుందరానికీ తదితర చిత్రాలకు అద్భుతమైన సంగీతం అందించిన వివేక్ సాగర్ ఈ చిత్రానికి మ్యూజిక్ అందించారు. ఆకాశం నీ హద్దు రా, అంటే సుందరానికి, సర్పిరా, కుబేర తదితరచిత్రాలకు గ్రేట్ విజువల్స్‌తో మంచి పేరు తెచ్చుకున్న నికేత్ బొమ్మి ఈ చిత్రానికి సినిమాటోగ్రఫీ అందిస్తున్నారు. విజువల్ అప్పీల్‌ని యాడ్ చేస్తూ డిజైన్‌ను లతా నాయుడు నిర్వహిస్తున్నారు. టి.సి ప్రసన్న ఎడిటర్. '35 - చిన్న కథకాదు' ఆగస్టు 15న తెలుగు,



తమిళం, మలయాళ భాషల్లో ఒకేసారి విడుదల కానుంది. నటీనటులు: నివేదాథామస్, పియదర్శి, విశ్వదేవ్, గౌతమి, భాగ్యరాజ్. రచన, దర్శకత్వం: నందకిషోర్ ఈమాని, నిర్మాతలు: రానా దగ్గుబాటి, సృజన్ యరబోలు, సిద్ధార్థ్ రాళ్లపల్లి, బ్యానర్: సురేష్ ప్రొడక్షన్స్.ఎస్ ఒరిజినల్స్, వాల్టెయిర్ ప్రొడక్షన్స్ సంగీతం: వివేక్‌సాగర్, డీవోపీ: నికేత్ బొమ్మి, ఎడిటర్: టిసి ప్రసన్న, డైలాగ్స్: నందకిషోర్ ఈమాని, ప్రశాంత్ విఘ్నేష్ అమరావతి. ప్రొడక్షన్ డైజైనర్: లతానాయుడు, పబ్లిసిటీ డిజైనర్: శక్తి గ్రాఫిక్స్, అనీష్‌పెంటి. ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్: ఎన్ సౌమిత్రి, క్రియేటివ్ ప్రొడ్యూసర్: శివానిదోభాల్, లిరిక్స్: కిట్టు విస్సాప్రగడ, భరద్వాజ్‌గాలి, కాస్ట్యూమ్‌డిజైనర్: ప్రిన్సి వైద్, లైన్ ప్రొడ్యూసర్: విన్సెంట్ ప్రవీణ్.

# 'వేద' ట్రైలర్ విడుదల

జాన్ అబ్రహం, శర్వారి ప్రధాన పాత్రధారులుగా నిఖిల్ అద్వానీ దర్శకత్వంలో తెరకెక్కిన భారీ యాక్షన్ థ్రిల్లర్ 'వేద'. జీ స్టూడియోస్, ఎమ్మాయ్ ఎంటర్‌టైన్‌మెంట్, జె.ఎ.ఎంటర్‌టైన్‌మెంట్ బ్యానర్స్‌పై రూపొందిన ఈ చిత్రం ఇండిపెండెన్స్‌డే సందర్భంగా ఆగస్టు15న విడుదలవుతుంది. "వేద' లాంటి సినిమాలో భాగం కావడం నాకెంతో ఎగ్జయిటింగ్‌గా అనిపిస్తోంది. మంచి వైపు నిలబడాలని, పోరాటం చేయాలని అందరినీ ప్రేరేపించే కథంశంతో సినిమా తెరకెక్కింది' అన్నారు జాన్ అబ్రహం. చిత్ర దర్శకుడు నిఖిల్ అద్వానీ మాట్లాడుతూ, 'సినిమా అంటే కేవలం వినోదాన్ని అందించే మాధ్యమేకాదు. మంచి సందేశాన్ని కూడా అందిస్తుందని నమ్ముతాను. వేద సినిమా చూసిన తర్వాత మంచి ప్రేక్షకుల మనసుల్లో గుర్తుండిపోయే సినిమా అని విశ్వసిస్తున్నానని అన్నారు. ఉమేష్ కె.ఆర్. బన్సాల్, సీబీఓ, జీ స్టూడియోస్ మాట్లాడుతూ, 'వేద' అనేది



బలమైనపాత్రలతో కూడిన శక్తివంతమైన కథ. ప్రేక్షకుల మనసులకు హత్తుకునే సినిమా అని నమ్ముతున్నానని అన్నారు. ఎమ్మాయ్ ఎంటర్‌టైన్మెంట్ మధు జోజ్వానీ మాట్లాడుతూ, 'వేద' వంటి సినిమా ప్రేక్షకులకు అందించటం మా అందరికీ ఎంతో థ్రిల్లింగ్‌గా అనిపిస్తోంది. దీన్ని ఆగస్టు 15న విడుదల చేస్తుండటం మాకెంతో గర్వకారణంగా అనిపిస్తోందని అన్నారు. జాన్ అబ్రహం, శర్వారి ప్రధాన పాత్రల్లో నటించిన 'వేద' చిత్రంలో అభిషేక్ బెనర్జీ కీలక పాత్రను పోషించారు. తమన్నా భాటియా స్పెషల్ అప్పియరెన్స్ అలరించబోతున్నారు.

# 'విడి12' టైటిల్, ఫస్ట్ లుక్

అభిమానులు రౌడీ అని అభిమానంతో పిలుచుకొనే విజయ్ దేవరకొండ, తన అద్భుతమైన నటనా నైపుణ్యంతో స్టార్‌గా ఎదగడమే కాకుండా, దేశవ్యాప్తంగా అన్ని భాషల ప్రేక్షకులకు చేరువయ్యారు. విజయ్ దేవరకొండ



సినిమా వస్తుంటే దేశవ్యాప్తంగా ప్రేక్షకుల దృష్టి ఉంటుంది. అలాంటి విజయ్, 'మళ్లీరావా', 'జెర్సీ' చిత్రాలతో ఆకట్టుకున్న దర్శకుడు, జాతీయ అవార్డు విజేత గౌతమ్ తిన్ననూరి చేతులు కలిపారు. ఇంటెన్స్ యాక్షన్ డ్రామాగా రూపొందుతోన్న ఈ చిత్రంలో అందరికీ థ్రిల్ చేయడానికి సిద్ధమతున్నారు. 'విడి12' అనే వర్కింగ్ టైటిల్‌తో ఈ చిత్రం రూపుదిద్దుకుంటోంది. విజయ్‌దేవరకొండ, గౌతమ్ నూరి కలయికలో వస్తున్న మొదటి సినిమా కావడంతో 'విడి12' పై ప్రేక్షకుల్లో భారీ అంచనాలుఉన్నాయి. ఆ అంచనాలకు ఏమాత్రం తగ్గకుండా ఈ చిత్రాన్ని అద్భుతంగా మలుస్తున్నారు. థియేటర్లలో ప్రేక్షకులకు సరికొత్త అనుభూతిని అందించడమే లక్ష్యంగా, ఎక్కడా రాజీ పడకుండా ఎంతో శ్రద్ధతో, అవిశ్రాంతంగా పనిచేస్తోంది చిత్రబృందం. ఇటీవల ఈ సినిమా చిత్రీకరణ శ్రీలంకలోని సుందరమైన ప్రదేశాల్లోజరిగింది. ఇప్పటి దాకా 60శాతం చిత్రీకరణ పూర్తయింది. ఈక్రమంలో చిత్రం విడుదల తేదీని ప్రకటించారు నిర్మాతలు. 2025, మార్చి 28వ తేదీన ప్రపంచవ్యాప్తంగా భారీ స్థాయిలో విడుదల చేయనున్నట్లు తెలిపారు. అలాగే ఈ సినిమా టైటిల్, ఫస్ట్ లుక్‌ను ఈ ఆగస్టులో ఆవిష్కరించనున్నట్లు పేర్కొన్నారు.

# 'ప్రొడక్షన్ నం.3' స్పెషల్ పోస్టర్

డిఫరెంట్ సబ్జెక్ట్స్‌తో ప్రేక్షకులని అలరిస్తున్న యంగ్ ట్యాలెంటెడ్ హీరోఅశ్విన్‌బాబు మరో ఎక్సయిటింగ్ ప్రాజెక్ట్‌తో రాబోతున్నారు. మెడికో థ్రిల్లర్‌గా తెరకెక్కుతున్న ఈ చిత్రానికి మామిడాల ఎం ఆర్. కృష్ణ దర్శకత్వం వహిస్తున్నారు. అరుణశ్రీ ఎంటర్‌టైన్మెంట్స్ ప్రొడక్షన్ నెంబర్ 3గా రూపొందుతున్న ఈ చిత్రాన్ని నిర్మాత టి. గణపతిరెడ్డి లావిష్‌గా నిర్మిస్తున్నారు. అశ్విన్‌బాబు పుట్టినరోజు సందర్భంగా, చిత్ర యూనిట్ అశ్విన్‌బాబుకి పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలియజేస్తూ స్పెషల్ పోస్టర్ రిలీజ్ చేసింది. ఈ పోస్టర్ అదిరిపోయింది. సినిమాపై చాలా క్యూరియాసిటీని పెంచింది. ఈచిత్రంలో అశ్విన్‌బాబుకి జోడిగా రియా సుమన్ నటిస్తుండగా అయేషాఖాన్ మురళీశర్మ, సచిన్‌ఖేడేకర్, అజయ్, విటివి గణేష్, యెస్మాచౌదరి, సుదర్శన్, శకలకశంకర్, రాఘవ కీలక పాత్రలు పోషిస్తున్నారు. ఈ చిత్రం హైదరాబాద్, వైజాగ్, కొడయ్ కెనాల్‌ల్లో 75% షూటింగ్ పూర్తి చేసుకుంది. ఈ సంవత్సరం చివరిలో ప్రేక్షకులు ముందుకి రాబోతోంది. ఈ సినిమాకి టాప్ టెక్నిషియన్స్ పనిచేస్తున్నారు. గౌరిహరి మ్యూజిక్ అందిస్తుండగా, ఎం ఎన్ బాల్ రెడ్డి డీవోపీ, విప్లవ నైషదం ఎడిటర్, సురేష్ (బేబీ సురేష్) ఆర్ట్ డైరెక్టర్‌గా పని చేస్తున్నారు. నటీనటులు: అశ్విన్‌బాబు, రియాసుమన్, అయేషాఖాన్, మురళీశర్మ, సచిన్‌ఖేడేకర్, అజయ్, విటివి గణేష్, యెస్నాచౌదరి, సుదర్శన్, శకలక శంకర్ రాఘవ. స్టోరీ-స్క్రీన్‌ప్లే - డైరెక్షన్: మామిడాల ఎం.ఆర్. కృష్ణ, నిర్మాత:టి.గణపతి రెడ్డి, లైన్ ప్రొడ్యూసర్: టి. బద్రినాథ్‌రెడ్డి, బ్యానర్: అరుణ శ్రీ ఎంటర్‌టైన్మెంట్స్, డీవోపీ:ఎం.ఎన్ బాల్ రెడ్డి. మ్యూజిక్:గౌరహరి, ఎడిటర్: విప్లవ్ నైషదం, ఫైట్స్: పృథ్వి, ఆర్ట్: సురేష్ (బేబీ సురేష్).



# 'ప్రొడక్షన్ నంబర్ 2' అక్టోబర్‌లో షూటింగ్

యారో సినిమాస్, డోలాముఖి సబ్‌బల్టాన్ ఫిల్మ్స్ తమ లేటెస్ట్ ప్రాజెక్ట్‌ను అనౌన్స్ చేశాయి. ఇది రెండు నిర్మాణ సంస్థలకు సెకండ్ ప్రొడక్షన్‌వెంచర్. వెరీ ట్యాలెంటెడ్ తరుణ్ భాస్కర్ లీడ్‌రోల్‌లో చేస్తున్న ఈ కంప్లీట్ ఎంటర్‌టైనర్‌తో వంశీరెడ్డి దొండపాటిని దర్శకుడిగా పరిచయం అవుతున్నారు. ప్రముఖ రైటర్, డైరెక్టర్ వేణు ఊడుగుల అడిషనల్ కంట్రిబ్యూషన్‌తో బూసం జగన్ మోహన్ రెడ్డి ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. ఎంటర్‌టైన్‌మెంట్, ఎమోషనల్ డెప్త్‌తో కూడిన అద్భుతమైన సినిమాటిక్ ఎక్స్‌పీరియన్స్‌ని అందించాలని మేకర్స్ లక్ష్యంగా పెట్టుకున్నారు. ఈ బ్యానర్స్‌పై రెండో ప్రొడక్షన్‌గా ఈ చిత్రం కథపరంగా, ప్రొడక్షన్ క్యాలిటీలో న్యూ స్టాండర్డ్స్‌ని సెట్ చేయడానికి సిద్ధంగాఉంది. శ్రీనివాస్‌గౌడ్ అనే పాత్రను అతని భార్యశ్రీలత నుంచి విడాకులు తీసుకున్నట్లు సూచించే స్టాంప్ పేపర్‌తో యూనిక్ స్టయిల్‌లో అనౌన్స్‌మెంట్ చేశారు. ఈ సినిమా షూటింగ్ అక్టోబర్‌లో ప్రారంభం కానుంది. కొత్త టాలెంట్‌ని డిస్కవర్ చేయడానికి నటీనటుల కోసం టీమ్ ఓపెన్ కాస్టింగ్ కాల్‌ని అనౌన్స్ చేసింది. ఈ సినిమా టెక్నికల్ టీం, ఇతర వివరాలు మేకర్స్ త్వరలోనే తెలియచేస్తారు. నటీనటులు: తరుణ్ భాస్కర్, సాంకేతిక సిబ్బంది: రచన, దర్శకత్వం: వంశీ రెడ్డి దొండపాటి, నిర్మాతలు: బూసం జగన్ మోహన్ రెడ్డి అండ్ వేణు ఊడుగుల, బ్యానర్స్: యారో సినిమాస్ అండ్ డోలాముఖి సబ్‌బల్టాన్ ఫిల్మ్స్, పిఆర్‌వో: వంశీ-శేఖర్.



# 'పొట్టేల్' స్పెషల్ పోస్టర్ రిలీజ్

యువ చంద్ర కృష్ణ, అనన్య నాగళ్ల లీడ్ రోల్స్‌లో సాహిత్ మోత్కూరి డైరెక్ట్ చేస్తున్న పొట్టేల్ రూరల్ బ్యాక్ డ్రాప్‌లో సాగే ఫ్రెష్ అండ్‌హానెస్ట్ నొవల్ కాన్సెప్ట్ మూవీ. ఇప్పటివరకు విడుదలైన కంటెంట్‌కు అద్భుతమైన స్పందన వచ్చింది. ఈ సినిమాలోని ఇప్పటిదాకా విడుదలైన 4పాటలు చాట్ బస్టర్ హిట్స్‌గా అలరిస్తున్నాయి. అనన్య నాగళ్ల బర్త్ డే సందర్భంగా మేకర్స్ స్పెషల్‌పోస్టర్‌ని రిలీజ్ చేశారు. ఈ పోస్టర్‌లో అనన్య రూరల్ ట్రెడిషనల్ లుక్‌లో చాలానేచురల్‌గా కనిపించారు. ఇందులో పెర్ఫార్మెన్స్‌కి స్కోప్ ఉన్న క్యారెక్టర్‌లో కనిపించబోతున్నారు. బుజ్జమ్మగా అనన్య క్యారెక్టర్ ఎక్స్‌ట్రార్డినరీగా ఉండబోతోంది. ఈ మూవీలో అజయ్ ఒకపవర్ ఫుల్ రోల్‌లో నటిస్తున్నారు. ఆయన క్యారెక్టర్ టెర్రిఫిక్‌గా ఉండబోతోంది. ఈచిత్రాన్ని నిశాంక్ రెడ్డి కుడితి, సురేష్ కుమార్ సడిగే నిర్మిస్తున్నారు. శేఖర్ చంద్ర మ్యూజిక్ అందిస్తున్నారు. సినిమాటోగ్రఫీ మోనిష్‌భూపతి రాజు, ఎడిటింగ్ కార్తీక శ్రీనివాస్, ఆర్ట్ డైరెక్షన్ నార్ని శ్రీనివాస్. త్వరలోనే ఈ చిత్రాన్ని థియేటర్లలో విడుదల చేయడానికి మేకర్స్ సన్నాహాలు చేస్తున్నారు. నటీనటులు: యువ చంద్ర కృష్ణ, అనన్య నాగళ్ల, అజయ్ ప్రియాంక శర్మ, తనస్వి చౌదరి, నోయల్ సీన్, ఛత్రపతి శేఖర్, శ్రీకాంత్ అయ్యంగార్, జీవన్, రియాజ్, విక్రమ్. సాంకేతిక సిబ్బంది: రచన, దర్శక త్వం: సాహిత్ మోత్కూరి, నిర్మాతలు: నిశాంక్ రెడ్డి కుడితి, సురేష్ కుమార్ సడిగే, బ్యానర్లు: నిసా ఎంటర్‌టైన్‌మెంట్స్, ప్రజ్ఞ సన్నిధి క్రియేషన్స్ సంగీతం: శేఖర్ చంద్ర, సినిమాటోగ్రాఫర్: మోనిష్ భూపతి రాజు, ఎడిటర్: కార్తీక శ్రీనివాస్, లిరిక్స్: కాసర్ల శ్యామ్, ఆర్ట్ డైరెక్టర్: నార్ని శ్రీనివాస్, ఫైట్స్: పృథ్వీ, రబిన్ సుబ్బు, పిఆర్ఒ: వంశీ శేఖర్, డిజిటల్ మీడియా: హాష్‌ట్యాగ్ మీడియా.





కీర్తి సురేష్ న్యూ లుక్

# నాన్‌స్టిక్ పాత్రలు వాడుతున్నారా?



నాన్‌స్టిక్ పాత్రల్లో వంట అడుగంటదు. ఏం వండినా చక్కగా ఉడుకుతాయి. అంటూ చాలానే చెబుతాం. మొదటిసారి వంట చేసేవాళ్లకు మంచి ఎంపిక. అంతా బాగానే ఉంది. కానీ, దీన్ని సరైన దిశలో వాడకపోతే మాత్రం ఆరోగ్యానికి ప్రమాద మని హెచ్చరిస్తోంది ఐసిఎంఆర్. మరి దీన్నెలా వాడాలి? నష్టం ఎంటి తెలుసుకుందాం..

వండే ఆహారం పాత్రలకు అతుక్కోకుండా ఉండేందుకు 1930ల్లో పాలీటెట్రాఫ్లోరో ఎథిలీన్ (టెఫ్లాన్)కోట్‌ని కనిపెట్టారు. ఇది కార్బన్, ఫ్లోరిన్ అణువులతో కూడిన కృత్రిమ రసాయనం. వెబ్‌ఎండీ రిపోర్ట్ ప్రకారం టెఫ్లాన్‌లో ఉండే పెర్‌ఫ్లోరినేటెడ్ ఆక్టానోయిక్ ఆమ్లం కిడ్నీ, కాలేయ వ్యాధులకూ, సంతానలేమికీ కారణం కావొచ్చంటోంది ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ మెడికల్ రిసెర్చ్ (ఐసిఎంఆర్) నివేదిక.డైటరీ గైడ్‌లైన్స్ ఫర్ ఇండియన్స్ పేరుతో నాన్-స్టిక్ కుకర్‌వేర్‌ను తప్పుగా ఉపయోగించడం వల్ల కలిగే దుష్ప్రభావాల గురించీ హెచ్చరిస్తోంది. ముఖ్యంగా నాన్-స్టిక్ పాత్రలను ఎక్కువ వేడి చేయడం వల్ల వంటల్లోకి విషపూరిత రసాయనాలు చేరి ఆరోగ్యానికి హాని చేస్తాయట. అందుకే, ఆరోగ్యాన్ని కాపాడుకునంపేదు తప్పనిసరిగా మట్టిపాత్రలు, కోటింగ్ లేని గ్రానైట్ గిన్నెలు వంటివే వాడాలనీ సూచిస్తున్నారు. తప్పనిసరై నాన్‌స్టికవాడేవారు వండేటప్పుడు ఈ జాగ్రత్తలు తీసుకోవాలి.

✦.కొత్త నాన్‌స్టిక్ పాత్రల్ని వాడే ముందు కాస్త బేకింగ్ సోడా వేసి గోరువెచ్చని నీళ్లతో శుభ్రం చేయాలి. ఇలా చేస్తే వీటిల్లో పేరుకకున్న రసాయనాల తాలూకు వ్యర్థాలు తొలగిపోతాయి.

✦. నాన్‌స్టిక్ గిన్నెల్ని ప్రీహీట్ చేయడం మంచిది కాదు. అలానే పెద్ద మంటమీదా వంట చేయొద్దు. ఇలా చేస్తే అవి అధిక వేడిని గ్రహిస్తాయి. ఫలితగా పైన ఉండే టెఫ్లాన్ కోట్ కరిగి హానికరంగా మారుతుంది.

✦ ప్రతి వంటకానికి నాన్‌స్టిక్ పాత్రను వాడకుండా అడుగంటే వేపుళ్లూ, కూరలకోసం మాత్రమే ఎంచుకుంటే మేలు. అప్పుడే ఎక్కువకాలం మన్నుతాయి. వీటిల్లో వండే పదార్థాలను తిప్పేందుకు చెక్క గరిటెలను మాత్రమే వాడాలి. లేదంటే గీతలు పడి వంటకు పనికిరాకుండా పోతాయి.

✦. ఎసిటిక్ గుణాలున్న టొమాటో, నిమ్మ, చింతపండు వంటి వాటితో చేసే పదార్థాలను ఇందులో వండకపోవడమే మేలు. వీటి రసాయనిక చర్యలకు కెమికల్స్ విడుదలయ్యే అవకాశమూ ఉంది.

✦ వీలైనంత వరకూ వేడి నీళ్లు, లిక్విడ్ సోప్‌లతో మాత్రమే వీటిని శుభ్రం చేయాలి. ఆపై పొడివస్త్రంతో తుడిచి కాస్త నూనె రాసి భద్రపరుచుకోవాలి. □

# చీకటి నుంచి వెలుగులోకి ..




**ఒకరూ ఇద్దరూ కాదు.. ఎందరో అమ్మాయిలు.. నరకం అంటే ఏమిటో చూసి అందులోంచి బయటకు వచ్చి చెప్పే జీవిత కథలకు మరోపేరు కట్-కథ. అదేంటో తెలుసుకుందాం.**

సంధ్య. పదకొండేళ్ల చిన్నారి. తల్లిదండ్రులు చనిపోవడంతో బంధువులింట్లో ఉండేది. ఒకరోజు అత్త కొట్టడంతో ఇంట్లోంచి పారిపోయింది. ఓ పెద్దాయన మంచి మాటలతో ఇంటికి తీసుకెళ్లి, పదిరోజులకి ఓ వైశ్యాగృహానికి అమ్మేశాడు. అలా ఢిల్లీ జి.బి.రోడ్డులోని ఓ ఇంటికి చేరిన ఆ చిన్నారి ప్రతిరోజూ నరకం అనుభవిస్తూ అక్కడే పెరిగి పెద్దయింది. తనకోసం ప్రతిరోజూ వచ్చే సంజయ్‌ని ప్రేమించి.. అత్యంత కష్టమ్మీద దాన్నుంచి బయటపడింది పాపపుట్టింది. కొంతకాలం బాగానే గడిచింది. సంజయ్‌కు పని దొరక్కపోవడంతో మళ్లీ జి.బి.రోడ్డులోని మమ్మీని ఆశ్రయించి ఒళ్లు గుల్లచేసుకోక తప్పని పరిస్థితి. ఆ సమయంలోనే కట్ కథ ఆమెను చేరదీసింది. దాంతో మైత్రీ మీలననసలో వంటలు నేర్చుకుంది. కుట్టుపనిలోనూ శిక్షణ పొందింది. వదిలివెళ్లిన భర్త గురించి ఆలోచించకుండా ధైర్యంగా తన కూతురిని పెంచుకుంటోంది సంధ్య.. ఇలాంటి సంధ్యలు కట్-కథలో చాలామందే కనిపిస్తారు. సంధ్యలాంటి వాళ్ల జీవితాల్లో వెలుగుకోసం నిస్వార్థంగా కృషి చేస్తోన్న ఆ వ్యకే గీతాంజలి బబ్బర్. కట్-కథ వ్యవస్థాపకురాలు.

దేశ రాజధానిలో జి.బి.రోడ్డు అమ్మాయిలు ఆ వీధిలోకి వెళ్లడానికే భయపడతారు. ఎందుకంటే అది ఢిల్లీ రెడ్‌లైట్ ఏరియా. ఒకరోజు నేషనల్ ఎయిడ్స్ కంట్రోల్ ఆరనగనైజేషన్‌తో కలిసి వాళ్ల ఆరోగ్య పరిస్థితి తెలుసుకునేందుకు అక్కడికి వెళ్లింది గీతాంజిలి. గుమ్మాల ముందు అరకొర దుస్తులతో నిర్లక్ష్యపు చూపులతో నిలబడ్డ అమ్మాయిల్ని పలకరిద్దామని దగ్గరకు వెళ్లింది. కానీ వాళ్లు కనీసం తలతిప్పి కూడా చూడలేదు. దాంతో స్నేహితులు వద్దన్నా ధైర్యం చేసి లోపలకు వెళ్లింది. ఇరుకిరుకు చీకటి గదులు..ఒక్కో గదిలో పదుల సంఖ్యలో అమ్మాయిలు. దానికి ఒకవైపు చెక్కల అడ్డు మాత్రమే ఉన్న సందుల్లాంటి గదుల్లో వాళ్ల శరీరాన్ని ఛిద్రం చేసుకుంటున్నారు. ఎక్కడా గాలీ వెలుతురూ లేదు. వాటిని చూస్తేనే తల తిరిగిందామెకి. కానీ సంభాళించుకుని వాళ్లతో మాట్లాడాలనుకుంది. ఓపికగా మూడు గంటలు కూర్చుంది. ఒక్కరూ ఆమెను పట్టించుకోలేదు. బయటినుంచి మగవాళ్లు వస్తూ పోతూ ఉన్నారు. చూసిచూసి వెనుతిరిగింది. కానీ ఇంటికెళ్లినా ఆ దృశ్యాలే వెంటాడేవి. అసలేమిటీ వాళ్ల జీవితం.. ఆ పిల్లల పరిస్థేతేంటీ.. ఆచీకటి కూపంలోంచి వాళ్లనెలా కాపాడాలి. ఆ ఆలోచనే ఆమెను మళ్లీ మళ్లీ అక్కడికి వెళ్లేలా చేసింది. నన్ను ఆపలేదు... చీకటి గదుల్లో మగ్గుతున మహిళలకూ వాళ్ల పిల్లలకూ సాయమందించాలన్న ఆలోచనతో నిద్ర పట్టేది కాదు. దాంతో వాళ్ల దగ్గరకు చాలాసార్లు వెళ్లా. మొదట ఎవరూ వాళ్ల గురించి చెప్పడానికి ఆసక్తి చూపించలేదు. కానీ పదేపదే వెళ్లడంతో మెల్లగా నమ్మకం కలిగినట్లుంది. నోరు విప్పారు.. కొందరు చదువుకోవాలనీ, మరికొందరు ఆ కూపం నుంచి బయటపడేలా ఏదైనా పని నేర్పమనీ అడిగారు. అక్షరంతోనే వాళ్ల జీవితాలకు వెలుగు అని నమ్మి వారానికి రెండు రోజులు చదువు చెప్పడం మొదలుపెట్టా. దాతలూ ముందుకొచ్చి పుస్తకాలిచ్చేవారు. కాలేజీ విద్యార్థులు వలంటీర్లుగా చేరారు. అలా వాళ్లకోసం తరగతులు ప్రారంభించాం. అమ్మానాన్న నాపట్ల చాలా కోపంగా ఉండేవారు. రెడ్‌లైట్ ఏరియా మహిళల కోసం పనిచేయడం వాళ్లకు నచ్చలేదు. చదువును వృథా చేస్తున్నావని బాధపడేవారు. కానీ నన్ను ఆపడానికి ప్రయతిననంచలేదు అంటోన్న గీతాంజలి వాళ్ల జీవితాల్లో మార్పు తెచ్చేందుకు 2013 కట్-కథ అనే స్వచ్ఛంద సంస్థను ప్రారంభించారు. బాధితుల చెప్పే ఆ కథలు విని.. అందులోంచి బయటకు వచ్చేందుకు కొందరైనా వాళ్లకు సాయం



అందించాలన్న లక్ష్యంతో పనిచేస్తోందీ సంస్థ. ఇక్కడకు రావడంతో ఆ చీకటి కథ ముగిసిపోవాలన్న ఉద్దేశంతోనే తన సంస్థకు ఆ పేరు పెట్టానంటారు గీతాంజలి. అయితే ఇదేమీ అనుకున్నంత తేలికగా జరగలేదు. వాళ్లకు పాఠాలు చెప్పడానికి వెళ్లిన వలంటీర్లను నిర్వాహకులు చంపుతామని బెదిరించేవారు. వాటిని ఏమానరతం ఖాతరు చేయకుండా.. పోలీసుల సాయంతో ధైర్యంగా ముందుకెళ్లారామె.

ఆ పిల్లలకోసం.. చదువుతోపాటు మెషీన్ కుట్టడం, ఎంబ్రాయిడరీ..వంటి వాటిలో శిణిసీ ఇస్తున్నారు. దాదాపు నాలుగువేల మంది మహిళలకు శిక్షణ ఇచ్చారు. దాంతో వాళ్లంతా ఆ వృత్తిని వదిలి ఆహార ఉత్పత్తుల తయారీ, టైలరింగ్ చేసుకుంటూ ఉపాధి పొందుతున్నారు. కొందరు ఉన్నత విద్య చదువుతున్నారు. మొత్తంమ్మీద జీబీ రోడ్ అంటే వేశ్యాగృహాలుండే ప్రాంతంగా కాకుండా మహిళా సాధికారత నిండిన ఓ బిజినెస్ హబ్‌లా మార్చారు గీతాంజలి. పిల్లలకోసం హాస్టల్‌నీ ఏర్పాటుచేశారు. చిన్నపనపటి నుంచీ ఎదురైన చేదు అనుభవాల కారణంగా వేశ్యాగృహాల్లో పుట్టిన పిల్లల్లో తీవ్ర ఒత్తిడి ఉంటుంది. స్కూల్లో పిల్లల హేళనలు, ఛీత్కారాల వల్ల వాళ్లలో సమాజం పట్ల ఒకలాంటి ద్వేషం ఏర్పడుతుంది. అందుకే వాళ్లకి నిపుణులతో కౌన్సెలింగ్‌నీ ఇప్పిస్తున్నారు. ఫలితంగా కొందరు ఉన్న విద్యాసంస్థల్లో చదువుతుంటే, మరికొందరు థియేటర్ ఆర్టిస్టులుగా శిక్షణ పొందుతున్నారు. ఇప్పుడు ఆ పిల్లలు తాము జి.బి.రోడ్డు నుంచి వచ్చామని చెప్పడానికి ఇబ్బంది పడటంలేదు. సోషల్‌మీడియాలో కట్-కథా గురించి తెలుసుకుని దాతలు ముందుకొస్తున్నారు. పలు ఎన్జీవోలూ మాతో చేయి కలిపాయి అని చెబుతున్న 37 ఏళ్ల గీతాంజలి టెడెక్స్ స్పీకర్. గాంధీ ఫెలోషిప్, లారేట్ గ్లోబల్ ఫెలోషిప్‌కీ ఎంపికయ్యారు.రీబాక్ ఫిట్ టు ఫైట్ డివైన్ శక్తి వంటి పురస్కారాలూ అందుకున్నారు. □

# అందాల జేబు గౌను





డ్రెస్సుకు తగ్గ యాక్సెసరీలు ఏరి కోరి ఎంచుకుంటుందీ తరం. నగలు, చెప్పులతో వచ్చిన సమస్యేమీ లేదు. ఎంతో వెతికి, మరెంతో ముచ్చటపడి కొన్నా బ్యాగు మాత్రం చాలాసార్లు బరువే! సరదాగా స్నేహితులతో బయటికెళ్లినా.. వేడుకలో నలుగురితో కలిసి ఆనందిద్దామన్నా అడ్డులా తోస్తుంది కదూ! ఆన్‌లైన్ పేమెంట్లు అందుబాటులోకి వచ్చాక చేతిలో ఫోన్ , కర్చీఫ్, లిప్‌బామ్ వంటి అత్యవరసరమైనవి వరకూ పెట్టుకోవచ్చు. ఎత్తుగా కనిపిస్తూ ఏం బాగుంటాయి అనుకోకండి. ట్రెండీగా కనిపిస్తూ ఆ ఇబ్బంది లేకుండా వీటిని తయారు చేస్తున్నారు డిజైనర్లు. పార్టీ, పిక్నిక్, ఆఫీసు.. సందర్భమేదైనా దానికి తగ్గ దుస్తుల్లో ఈ జేబు దాక్కొని ఉంటోంది. సందర్భాన్ని ఆస్వాదించాలి, ఏ బరువూ మిమ్మల్ని ఆపొద్దు అంటే మీరూ కొనిపించేసుకోవచ్చు. ఏమంటారు?











# స్వీట్ రోటీ..



ఎప్పుడూ చేసే చపాతీలేనా అని ఇంట్లో ఎవరూ నాలుక చప్పరించకుండా ఇష్టంగా తినాలంటే చిన్న చిన్న ప్రయోగాలు చేయాలి. చపాతీ పిండితోనే స్వీట్ రోటీ చేయవచ్చు. అందుకోసం మైదాపిండి పావు కిలో, పంచదార పావు కప్పు, ముగ్గిన అరటి పండ్లు రెండు, కాచి చల్లార్చిన పాలు రెండు టేబుల్ స్పూన్లు, నెయ్యి ముందుగా బాగా పండిన అరటిపండ్లను మెత్తగా గుజ్జులా చేసుకోవాలి. ఈ పిండిని చిన్న భాగాలుగా తీసుకుని.. కాస్త మందమైన రొట్టెలు చేసి పెనం మీద రెండువైపులా కాల్చుకోవాలి. సెలవు రోజుల్లో ఈ రోటీ చేస్తే..పిల్లలూ పెద్దలూ, అందరూ ఇష్టంగా తింటారు. వేడిగానే కాదు..చల్లారినా బాగుంటాయి కనుక ప్రయాణాల్లో తీసుకెళ్లడానికి అనుకూలంగా ఉంటాయి. వీటికి సైడ్ డిష్ కూడా అవసరం లేదు. □

ఆరోగ్య భాగ్యం

# జీర్ణక్రియ



డాక్టర్ కె.ఉమాదేవి
తిరుపతి

**జీర్ణ వ్యవస్థ అనగా** ఆహారాన్ని జీర్ణం చేసే శరీర భాగం దీన్నే జీర్ణశయాంతర ప్రేగు, ఎలిమెంటరీ కెనాల్, జిఐటి అని పిలుస్తారు. మనం తిన్న ఆహారాన్ని శోషణకు అనువుగా జీర్ణం కావించి శరీరానికి కావలసిన పోషకాల్ని అందిస్తుంది. వ్యర్థ పదార్థాల్ని మల విసర్జన ద్వారా క్లీన్ చేయిస్తుంది. ఇది ఆహారం నోటిలో నమలడం నుండి మొదలై మల విసర్జనతో ముగుస్తుంది. ఇది ఆరోగ్యం యొక్క ముఖ్య విధి, ఇది అనినన సమయాల్లో వివిధ దశలలో నిరంతరం జరిగే సంక్లిష్ట జీవశక్తి విన్యాసమే జీర్ణ క్రియ డైజేషన్స్ అని చెప్పవచ్చు. ఈ జీర్ణవాహిక 9 మీటర్ల పొడవుతో వివిధ భాగాలుగా ఉండి నాడీ మండలం, ఎండోక్రైయిన్ గ్రంథులు సహకారం, కాలేయం, ప్రాంక్రియాజ్, ప్లీహం, పిత్తాశయంలోని హార్మోన్స్, ఎంజైమ్స్, స్రావాల సమన్వయంతో పనిచేస్తుంది ఇది శరీరం శాశ్వతంగా నిర్వహించే విధి. ఆహారం ద్వారా మనం పొందిన, జీర్ణ శక్తిని శరీరానికి అందించి శరీర అవయవాల ఎదుగుదల, కణజాలల పోషణకు అవసరమవుతుంది. సరైన ఆహారాన్ని సమపాళ్లలో తీసుకున్నప్పుడు యాంత్రిక చర్య ద్వారా ఆహారపదార్థాలు విచ్ఛిన్నం అయి మిక్సింగ్, గ్రైండింగ్ ప్రధాన జీర్ణ అవయవమైన 'జె' ఆకారం కడుపులో జరుగుతుంది. కడుపు ఒక లీటర్ ఆహారాన్ని నింపగలిగే సామర్థ్యాన్ని కల్గి ఉంటుంది. చంటి పిల్లల్లో 30 మి.లీ, సామర్థ్యాం ఉంటుంది. కడుపులోని కండరాలు ముడతలు పండిన సంచిలాగా ఉండి విస్తరించే గుణం ఉంటుంది. ఇది కడుపులోని ఎంజెమ్స్, హార్మోన్స్, ఆసిడ్స్ వల్ల కొంత జీర్ణక్రియ జరుగుతుంది. ఇది ఖాళీ కావడానికి 4-5 గంటలు పడుతుంది. కాబట్టి అంతవరకు ఆకలి కాదు.తర్వాత 22 అడుగులున్న (6 మీటరులు) చిన్న ప్రేగుల్లో 35 మిలియన్ల జఠర గ్రంథుల స్రావాల వల్ల, ప్రేవుల కదలిక వల్ల రసాయనిక చర్య జరుగుతుంది. దీనికి పాంక్రియాజ్, పిత్తాశయం, లివర్ అవయవాల సహకారం లభించడంతో అధిక భాగం జీర్ణక్రియ జరుగుతుంది. కొన్ని పోషకాలు రక్తంలో కలిసి లివర్‌లో చేరడం, కొన్ని పోషకాలు, ఖనిజాలు శోషించడం జరుగుతుంది. తర్వాత 2 మీటర్లు పొడవుండే పెద్ద ప్రేవుల్లోని మంచి బాక్టీరియా వల్ల నీరు, విటమిన్లు, ఎలక్ట్రోలైట్స్ శోషణ చెందుతాయి. వ్యర్థ పదార్థాల విసర్జన మల విసర్జనగా ఆసనం ద్వారా జరుగుతుంది. మనం తీసుకున్న ఆహారం జీర్ణం కావడానికి 24-72 గంటలు పడితే, పిల్లల్లో 4-5 గంటలు పడుతుంది. ఆహారం జీర్ణం కావడం అనేది మనం తినే ఆహారం, ఆహారపు అలవాట్లు, తినే సమయం, సీజన్, శరీర తత్వం, జీవక్రియ సామర్థ్యం, వయస్సు, సెక్స్, నిద్రపై ఆధారపడి ఉంటుంది. ఇది ఎప్పుడు నిరాఘాటంగా సాగదు, జీర్ణక్రియకు అనేక అడ్డంకులున్నాయి. □



# పొదుపుతోపాటు దాతృత్వం..

పిల్లలకిచ్చే మొత్తం పాకెట్‌మనీని సొంతంగా ఖర్చు పెట్టుకుంటున్నారా. అయితే ఈ కిడ్డీబ్యాంకులు కొనివ్వండి. ఇవైతే పొదుపుతోపాటు నలుగురికీ సాయపడటాన్నీ నేరిస్తాయి. బాల్యం నుంచే పొదుపు చేయడం నేర్పిస్తే భవిష్యత్తులో వారికి ఆర్థిక ప్రణాళిక అలవడుతుంది. చేతిలో ఉన్న దంతా ఖర్చు పెట్టకుండా, కొంతైనా పొదుపు చేయడంవల్ల అత్యవసరానికి ఉపయోగపడుతుందని అర్థమవుతుంది. అలాగే తమవద్ద ఉన్నదాంట్లో కొంతైనా పేద పిల్లలకు, అనాథలకు అందించడం చిన్నప్పటి నుంచి పిల్లలకు అలవాటు చేస్తే వాళ్లలో దయాగుణం పెరుగుతుంది. ఈ లక్షణాలు పిల్లలకు రావాలంటే ప్రత్యేకంగా వస్తున్న ఈ కిడ్డీ బ్యాంకులను అందించండి. వీటిని రకరకాల రంగుల్లో జంతువుల ఆకారాల్లో పిల్లలను ఆకర్షించేలా తయారుచేస్తున్నారు. వీటిలో విడివిడిగా ఉన్న అరలపై పొదుపు, దానం, ఖర్చు అంటూ ప్రింట్ చేసి ఉంటుంది. వీటనిననంటిలోనూ తమ వద్ద ఉన్న నగదును సమానంగా వేయడం నేర్పితే చాలు. చిన్నారులకు క్రమేపీ ఇదొక అలవాటుగా మారుతుంది.



**ఖాళీ సీసాలతో..** ఇంట్లోనే... మార్కెట్‌లో దొరుకుతున్నవే కొనాలనేం లేదు. వీటిని ఇంట్లోనూ తయారుచేసి పిల్లలకు అందించొచ్చు. ఒకే ఆకారం, పరిమాణంలో ఉన్న మూడు ఖాళీ సీసాలు తీసుకొని సేవింగ్స్, టాయ్స్, డొనేషన్ అని రాసి వాటికి అంటించాలి. హోం మేడ్ కిడ్డీ బ్యాంకులు సిద్ధమవుతాయి. ఖాళీ పౌడర్, కూల్‌డ్రింక్ డబ్బాలకు స్టిక్కర్లు అంటించినా చాలు. వీటిని పిల్లలతోనూ సరదాగా సెలవురోజుల్లో తయారు చేయిం చొచ్చు. మరింకెందుకు ఆలస్యం? మీ బుజ్జాయిలకూ పొదుపు అలవాటు చేయండి. □




# నిమిత్తమాత్రులం!




అశ్మడు అనే తపోదీక్షాపరుడు జనక మహారాజును దర్శించుకునేందుకు వచ్చాడు. మాటల సందర్భంలో విప్రోత్తమా మనమంతా శ్రేయస్సు నే కోరుకుంటాం కదా! ఇంతకీ.. బంధువులు, సంపదలు లభించినప్పుడు ఎలా ఉండాలి? కోల్పోయినప్పుడు ఎలా ప్రవర్తించాలి? అంటూ సందేహం వెలిబుచ్చాడు జనకుడు. దానికి అశ్మడు రాజా! జీవులకు సుఖం, దుఃఖం.. ఏది కలిగినా అనుభవించాలిసనదే! మరో మార్గం లేదు. గణం, ఆసనం, శయనం, వాహనం, ధనం, కాలానుసారం లభించడం, దూరమవడం.. సహజం వాటి విషయంలో స్వాతంత్ర్యం లేదు. స్వతంనరతులమని భ్రమపడతాం. మన కేవలం నిమిత్తమాత్రులం. కాలంఃపచతి భూతాని కాలంః సంహరతే ప్రజా కాలంః సుప్తేషు జాగర్తి కాలో హవి దురతి క్రమంః కాలం సర్వప్రాణులకూ పక్వత కలిగిస్తుంది. ప్రజలను నాశనం చేస్తుంది. అందరూ నిద్రపోతుంటే కాలం మెలకువతో ఉంటుంది. కాలాన్ని ఎవరూ అతిక్రమించలేరు అంటూ బదులిచ్చాడు. ప్రాప్తించినది ఏదైనా స్వీకరించి.. మన నిమిత్తమాత్రులం అనుకుని ముందుకు సాగితే జీవితం ప్రశాంతంగా ఉంటుందన్నది పండిత వాక్య సారాంశం.

బంధుమిత్ర

ఆధ్యాత్మికం

# ఉడికించే బాధలుండవిక !





కాయగూరల్ని ఆవిరిమీద ఉడికించాలంటే ఏం చేస్తాం? ఒక పాత్రలో నీళ్లుపోసి.. ఆ పాత్రలోకి సరిగానఫిట్ అయ్యే మరో పాత్రని తీసుకుంటాం. మళ్లీ దాన్లోకి నీళ్లు పోకుండా కింద మరో గిన్నెని బోర్లించాలి. వెజిటబుల్ స్టీమర్ బాస్కెట్ మీ దగ్గరుంటే.. ప్రతి సారీ ఇంత కష్ట పడాల్సిన అవసరం లేదు. ఈ స్టెయిన్‌లెస్ స్టీల్ బాస్కెట్‌ని కావాలంటే వెడల్పు చేసుకోవచ్చు. వద్దనుకుంటే పాత్రకు తగ్గట్టుగా చిన్నదిగా మార్చుకోవచ్చు. రంధ్రాలుండటంవల్ల దీన్లో నీళ్లు చేరే అవకాశం లేదు. ఉడికించిన తర్వాత బాస్కెట్‌ని బయటకు తీయడానికి వీలుగా ఒక హుక్ ఉంటుంది. చేతికి ఆవిరి పట్టకుండా బాస్కెట్‌ని తేలిగ్గా బయటకు తీసుకోవచ్చు. □

# ఇంకొక్క అడుగులో హ్యాట్రిక్ పతకం



## మూడో విభాగంలోనూ ఫైనల్‌కు షూటర్ మను

## పతకానికి చేరువలో అంకిత, ధీరజ్ ఆర్చరీ టీమ్

## 1972 తర్వాత ఆస్ట్రేలియాపై భారత్ హాకీ గెలుపు

## జూడోలో భారత్ అథ్లెట్ తులికా ఓటమి

**న్యూఢిల్లీ:** పారిస్ ఒలింపిక్స్‌లో భారత్ యంగ్ షూటర్ మను బాకర్ దూకుడు చూపిస్తోంది. తాజాగా మరో పతకంపై కన్నేసి దాన్ని సాధించడంపై ఆమె కన్నేసింది. ఇప్పుడు మూడో విభాగంలోనూ ఫైనల్స్‌కు అర్హత సాధించింది. షూటింగ్‌లో మహిళల 25 మీటర్ల పిస్టల్ క్వాలిఫికేషన్ రౌండ్‌లో టాప్ 2లో నిలిచింది. తద్వారా తుది పోరుకు దూసుకెళ్లింది. అయితే భారత్‌కే చెందిన మరో షూటర్ ఇషా సింగ్ మాత్రం ఈ ఈవెంట్‌లో నిరాశపరిచింది. కాగా తొలుత 10 మీటర్ల ఎయిర్ పిస్టల్ వ్యక్తిగత విభాగంలో కాంస్యం గెలిచిన మను ప్యారిస్‌లో భారత్ పతకాల ఖాతా తెరిచింది. అనంతరం సరబ్‌జోత్ సింగ్‌తో కలిసి 10 మీటర్ల ఎయిర్ పిస్టల్ మిక్స్‌డ్ టీమ్ ఈవెంట్‌లోనూ రెండో కాంస్య పతకం కైవసం చేసుకుంది. తద్వారా ఒకే ఒలింపిక్స్‌లో రెండు పతకాలు చెలిచిన భారత్‌షూటర్‌గా 22ఏళ్ల మను చరిత్ర సృష్టించింది. తాజాగా ఇప్పుడు 25 మీటర్ల పిస్టల్ వ్యక్తిగత విభాగంలో 600కు గాను 590 పాయింట్లు సాధించింది. తద్వారా క్వాలిఫయర్స్ రౌండ్‌లో రెండో స్థానంలో నిలిచి మెడల్ రౌండ్‌కు అర్హత సాధించింది. ఇక తెలంగాణకు చెందిన షూటర్ ఇషాసింగ్ 581 పాయింట్లకే పరిమితమై 18వ స్థానంతో సరిపెట్టుకుని ఫైనల్ రేస్ నుండి నిష్క్రమించింది.

**క్వార్టర్స్‌లోకి ఆర్చరీ జోడీ అంకిత-ధీరజ్**

పారిస్ ఒలింపిక్స్ ఆర్చరీలో భారత్ టీమ్ అద్భుత ప్రదర్శన ఇచ్చింది. రికర్వ్ మిక్స్‌డ్ టీమ్ ఈవెంట్‌లో అంకిత భక్త్, బొమ్మదేవర ధీరజ్ ఆధిపత్యాన్ని కనపరచారు. ఇండోనేసియా బృందంపై 5-1 తేడాతో విజయం సాధించి క్వార్టర్స్‌లోకి ప్రవేశించారు. తయానంద చోయిరునిసా-ఆరిఫ్ పంగేస్తు జోడీపై గెలుపొందారు. భారత్ ఆర్చర్లు ధీరజ్, అంకితలు వరుసగా 9, 10 పాయింట్లు షాట్ చేశారు. అంకిత మరింత మెరుగైన ప్రదర్శన ఇచ్చారు. చివరి మూడు ప్రయత్నాలు ఆమె 10 పాయింట్లు స్కోర్ చేసింది. దీంతో భారత్‌న మిక్స్‌డ్ ఈవెంట్‌లో క్వార్టర్స్ ఫైనల్లోకి దూసుకెళ్లింది.

**గ్రూప్ చివరి మ్యాచ్‌లో హాకీ టీమ్ గెలుపు**

పారిస్ ఒలింపిక్స్‌లో గ్రూప్ చివరి మ్యాచ్‌లో భారత్ హాకీ జట్టు విజయం సాధించింది. ఆస్ట్రేలియాపై 3-2 తేడాతో గెలుపొందింది. శుక్రవారం పూల్ బి నుండి ఇప్పటికే భారత్, బెల్జియం, ఆస్ట్రేలియా క్వార్టర్ ఫైనల్స్‌కు అర్హత సాధించాయి. ఒలింపిక్స్‌లో ఆస్ట్రేలియాను భారత్ ఓడించడం 1972 తర్వాత ఇదే తొలిసారి కావడం విశేషం. చివరిగా జర్మనీ వేదికగా జరిగిన 1972 ఒలింపిక్స్‌లో ఆస్ట్రేలియా హాకీ జట్టును భారత్ ఓడించింది. మళ్లీ ఇప్పుడు ప్యారిస్‌లో ఆస్ట్రేలియాను భారత్ హాకీ జట్టు చిత్తు చేసింది. ఇక ఈ విజయంతో టీమిండియా లీగ్ స్టేజి (పూల్-బి)ని రెండో స్థానంతో ముగించింది. పూల్-బిలో బెల్జియం తొలి స్థానంలో ఉంది. ఇక మ్యాచ్ విషయానికి వస్తే భారత్ విజయంలో కెప్టెన్ హర్మన్ ప్రీత్ సింగ్ మరోసారి కీలక పాత్ర పోషించాడు. ఈ మ్యాచ్‌లో రెండు అద్భుతమైన గోల్స్‌తో హర్మన్ ప్రీత్ మెరిశాడు. అతడితో పాటు, అభిషేక్ ఓ గోల్ సాధించాడు. మరోవైపు ఆస్ట్రేలియా సెకెండ్ క్వార్టర్‌లో ఓ గోల్ సాధించగా, ఆఖరి క్వార్టర్‌లో మరో గోల్ చేసింది. ఇక క్వార్టర్ ఫైనల్లో భారత్ జర్మనీ లేదా గ్రేట్ బ్రిటన్‌తో తలపడనుంది.

**జూడోలో తులికా పరాజయం**

జూడో మహిళల +78 కేజీల ఈవెంట్‌కు సంబంధించి భారత్‌కు నిరాశ ఎదురైంది. భారత్ అథ్లెట్ తులికా మాన్ క్యూబాకు చెందిన ఇడలీస్ ఓర్టీజ్ చేతిలో ఓటమిని ఎదుర్కొంది.




# పాక్‌కు బంగ్లాదేశ్ ఝలక్

## మరో దెబ్బ కొట్టిన బిసిసిఐ

## పాకిస్థాన్‌కు షాక్‌ల మీద షాక్‌లు

## ఎసిసి, ఐసిసి ద్వారా పెరుగుతున్న ఒత్తిడి

**న్యూఢిల్లీ:** ఇంటర్నేషనల్ క్రికెట్ కౌన్సిల్ (ఐసిసి) ఛాంపియన్స్ ట్రోఫీ నిర్వహణ విషయంలో భారత్ పట్ల తీసుకునే నిర్ణయాలకు సంబంధించి పాకిస్థాన్ పరిస్థితి గందరగోళంలో పడింది. ఛాంపియన్స్ ట్రోఫీ టోర్నీని ఘనంగా నిర్వహించాలని, తమ గడ్డపై టీమిండియా తిరిగి అడుగు పెట్టించాలని విశ్వ ప్రయత్నాలు చేస్తున్న పాకిస్థాన్‌కు వరుసగా షాక్‌లు తగులుతున్నాయి. పాకిస్థాన్‌కు ఎట్టి పరిస్థితుల్లోనూ వెళ్లమని క్రికెట్ కౌన్సిల్‌కు ఇప్పటికే భారత్ క్రికెట్ కంట్రోల్ బోర్డు (బిసిసిఐ) తేల్చి చెప్పింది. ఛాంపియన్స్ ట్రోఫీని హైబ్రిడ్ మోడల్‌లోనే నిర్వహించాలని భారత్ క్రికెట్ బోర్డు డిమాండ్ చేస్తోంది. దీనిపై పాక్ స్పందిస్తూ తమ దేశంలో జరిగే ఛాంపియన్స్ ట్రోఫీ మ్యాచ్‌లకు రాకుంటే, వచ్చే ఏడాది భారత్‌లో జరిగే ఇంటర్నేషనల్ క్రికెట్ కౌన్సిల్ టి20 ఫార్మాట్‌లో జరగనున్న ఆసియా కప్‌కు రాబోమని పాకిస్థాన్ భయపెట్టే ప్రయత్నం చేసింది.

ఈ నేపథ్యంలో పాకిస్థాన్‌కు ఝులక్ ఇచ్చేలా భారత్ క్రికెట్ బోర్డు మరో షాక్ ఇచ్చింది. వచ్చే ఏడాది మన దేశంలో జరిగే ఆసియా కప్‌కు పాకిస్థాన్ క్రికెట్ టీమ్ తప్పక రావాల్సిన పరిస్థితిని భారత్ సృష్టించింది. ఇండియాకు వెళ్లాల్సిందేనని ఇప్పటి నుంచే ఏషియన్ క్రికెట్ కౌన్సిల్ (ఎసిసి), ఇంటర్నేషనల్ క్రికెట్ కౌన్సిల్ ద్వారా పాకిస్థాన్‌పై వత్తిడి మొదలయ్యేలా భారత్ క్రియేట్ చేస్తోంది. మరో వైపు తమ దేశానికి రావడానికి అంగీకరించని భారత్‌కు ఎలా వెళ్లతామని పాకిస్థాన్ క్రికెట్ బోర్డు ప్రశ్నలు షురూ చేసింది. అయితే ఈ నేపథ్యంలో బంగ్లాదేశ్‌ను భారత్ క్రికెట్ బోర్డు రంగంలోకి దింపింది. పాకిస్థాన్‌లో శాంతి భద్రతల సమస్యలు ఉంటాయని బాంగ్లాదేశ్ క్రికెట్ బోర్డు (బిసిబి) నుండి పరోక్షంగా ప్రకటనలు విడుదల చేసింది. ఈ నెలలో జరగనున్న పాకిస్థాన్ పర్యటనలో తమ జట్టుకు సెక్యూరిటీ కన్సల్టెంట్‌ను ఇవ్వాలని బంగ్లాదేశ్ బోర్డు పాక్‌ను డిమాండ్ చేసింది.


దీంతో పాకిస్థాన్‌కు వెళ్లడానికి బంగ్లాదేశ్ బోర్డు కూడా భయపడుతుందనే సంకేతాలను ప్రపంచ దేశాల దృష్టికి తీసుకెళ్లేలా వ్యవహరించింది. దీంతో ఛాంపియన్స్ ట్రోఫీ టోరీ నిమిత్తం తమ దేశానికి విధిగా రావాల్సిందేనని డిమాండ్ చేసే అవకాశాన్ని పాకిస్థాన్ కోల్పోయింది.

ఈ నెల 21వ తేదీ నుండి పాకిస్థాన్‌తో బంగ్లాదేశ్ రెండు టెస్టుల సిరీస్ ఆడనుంది. ఈ సిరీస్ సజావుగా సాగినా ఛాంపియన్స్ ట్రోఫీకి సంబంధించి బంగ్లాదేశ్ సెక్యూరిటీ కన్సల్టెంట్ డిమాండ్‌తో సరిహద్దుల్లో నెలకొన్న ఉద్రిక్త పరిస్థితుల కారణంగా భారత్ ఆటగాళ్లకు పాకిస్థాన్‌ల్ శాంతి భద్రతల సమస్యలు ఉంటా యోమోననే పరిస్థితిపై ఇంటర్నేషనల్ క్రికెట్ కౌన్సిల్ కూడా పునరాలోచనలో పడింది. దీంతో ఛాంపియన్స్ ట్రోఫీ విషయంలో భారత్‌తో జరిగే మ్యాచ్‌లను హైబ్రీడ్ మోడల్‌లో నిర్వహించాలని క్రికెట్ కౌన్సిల్ పాక్‌పై వత్తిడి పెంచుతున్నట్లు సమాచారం.

## పాక్ ఛాంపియన్ ట్రోఫీకి

# రూ.584 కోట్లు

**బడ్జెట్‌లో ఇంటర్నేషనల్ క్రికెట్ కౌన్సిల్ ఆమోదం**



**న్యూఢిల్లీ:** పాకిస్థాన్‌లో నిర్వహిస్తున్న ఛాంపియన్స్ ట్రోఫీకి 70 మిలియన్ల డాలర్లు (584 కోట్ల రూపాయలు)ను బడ్జెట్‌లో కేటాయిస్తూ ఇంటర్నేషనల్ క్రికెట్ కౌన్సిల్ (ఐసిసి) నిర్ణయించింది. దీనికి సంబంధించి జరిగిన కౌన్సిల్ సమావేశం ఈ మేరకు బడ్జెట్‌లో నిధుల కేటాయింపునకు సంబంధించిన ప్రతిపాదనలకు ఆమోదంతెలిపింది. పాకిస్థాన్ క్రికెట్‌బోర్డు, ఐసిసి సంయుక్తంగా రూపొందించిన బడ్జెట్‌ను భారత్ క్రికెట్ కంట్రోల్ బోర్డు కార్యదర్శి జేషా నేతృత్వంలోని ఆర్థిక, వాణిజ్య కమిటీ పరిశీలించి ఆమోదించింది. ఇక అదనపు ఖర్చులకు 4.5 మిలియన్ల డాలర్లు (34 కోట్ల రూపాయలు) కేటాయించింది. అయితే టీమ్ ఇండియా పాకిస్థాన్‌లో పర్యటించడానికి నిరాకరించిన నేపథ్యంలో ప్రత్యమ్నాయ ఏర్పాట్లు చేయడానికి ఈ బడ్జెట్ సరిపోకపోవచ్చని భావిస్తోంది.

# సన్ రైజర్స్ కెప్టెన్ ఔట్

## 12 మందిని రిటైన్ చేసుకున్న ఫ్రాంచైజీ



**న్యూఢిల్లీ:** దక్షిణాఫ్రికా టీ 20 లీగ్-2025 సీజన్ కోసం రిటైన్ చేసుకున్న ఆటగాళ్ల జాబితాను డిఫెండింగ్ ఛాంపియన్స్ సన్‌రైజర్స్ ఈస్టర్న్ కేప్ ప్రకటించింది. కెప్టెన్ ఐడెన్ మారక్రమ్‌తో పాటు, 12 మంది ఆటగాళ్లను సన్ రైజర్స్ ఫ్రాంచైజీ రిటైన్ చేసుకుంది. అదేవిధంగా ఏడుగురు ప్లేయర్లను సన్‌రైజర్స్ విడుదలచేసింది. ఈజాబితాలో దక్షిణాఫ్రికా కెప్టెన్ టెంబా బావుమాతో పాటు, డేవిడ్ మలన్, ఎం డేనియర్ వోరాల్, డమ్ రోసింగ్టన్, అయాబులెలా గ్కమనే, సరెల్ ఎర్వీ, ట్రిడన్ కార్స్‌లు ఉన్నారు. మరో వైపు వచ్చే ఏడాది సీజన్ కోసం నెదర్లాండ్స్‌కు చెందిన రోలోఫ్ వాన్ డేర్ మెర్వే, ఇంగ్లండ్‌కు చెందిన క్రెయిగ్ ఓవర్టన్, జాక్ క్రాలేలతో సన్ రైజర్స్ ఈస్టర్న్ కేప్ కొత్తగా ఒప్పందం కుదుర్చుకుంది. కాగా దక్షిణాఫ్రికా లీగ్ మూడో సీజన్ వచ్చే ఏడాది జనవరి 9 నుండి ఫిబ్రవరి 8 వరకూ జరగనుంది. ఇక తొలి రెండు సీజన్లలోనూ సన్ రైజర్స్ ఈస్టర్న్ కేప్ జట్టునే ఛాంపియన్స్‌గా నిలిచింది. సన్ రైజర్స్ ఈస్టర్న్ కేప్ రిటైన్ చేసుకున్న ఆటగాళ్ల జాబితాలో ఐడైన్ మార్క్రామ్ (కెప్టెన్), ఒట్నీల్ బార్ట్‌మన్, మార్కో జాన్సెన్, ట్రిస్టన్ స్టబ్స్, టామ్ అబెల (ఓవర్సీస్, ఇంగ్లండ్), జోర్డాన్ హెర్మన్, పాట్రిక్ క్రూగర్, బేయర్స్ స్వాస్‌పోయెల్, సైమన్ హార్మర్, లియామ్ డాసన్ (ఓవర్సీస్, ఇంగ్లండ్), కాలేబ్ సెలెకా, అండిల్ సిమెలన్ ఉన్నారు.

# ఐటి రిటర్నులలో సరికొత్త రికార్డు

**న్యూఢిల్లీ, ఆగస్టు 2:** ఐటి రిటర్నుల దాఖలులో సరికొత్త రికార్డు నమోదైంది. 2023-24 ఆర్థిక సంవత్సరానికి రిటర్నుల దాఖలుకు చివరిరోజైన జులై 31 నాటికి మొత్తం 7.28 కోట్ల రిటర్నులు దాఖలైనట్లు ఆదాయపు పన్ను శాఖ తెలిపింది. ఇప్పటివరకు ఇదే అత్యధికమని పేర్కొంది. గతేడాది 6.77 కోట్లతో పోలిస్తే ఈ సారి దాదాపు 50 లక్షల రిటర్నులు అధికంగా దాఖలైనట్లు ఐటి శాఖ పేర్కొంది. 2024-25 మదింపు సంవత్సరంలో వచ్చిన 7.28 కోట్ల రిటర్నుల్లో 5.27 కోట్ల రిటర్నులు కొత్త పన్ను విధానంలోనే దాఖలైనట్లు ఐటి శాఖ తెలిపింది. పాత పన్ను విధానంలో కేవలం 2.01 కోట్ల రిటర్నులు ఫైల్ అయ్యాయని పేర్కొంది. రిటర్నుల దాఖలుకు చివరిరోజైన జులై 31న ఒక్కరోజే 69.92 లక్షల మంది దాఖలు చేసినట్లు తెలిపింది. మొత్తం రిటర్నుల్లో 58.57లక్షల మంది తొలిసారి రిటర్నులు ఫైల్ చేశారని వెల్లడించింది. పన్ను పరిధి పెరిగిందనడానికి ఇదే సంకేతంగా నిలుస్తోంది. పన్ను రిటర్నుల దాఖలును సులభతరం చేస్తూ కొత్త పన్ను విధానాన్ని కేంద్రం




తీసుకొచ్చిన విషయం విదితమే. ఎలాంటి మినహాయింపులూ చూపించుకోవడానికి వీల్లేని ఈ పన్ను విధానాన్ని యేఏటికాయేడు మరింత ఆకర్షణీయంగా మారుస్తున్నారు. తాజా బడ్జెట్‌లోనూ స్టాండర్డ్ డిడక్షన్‌ను 50వేల రూపాయల నుంచి 75వేల రూపాయలకు పెంచారు. అలాగే ట్యాక్స్ స్లాబులను సవరించారు. దీంతో కొత్త పన్ను విధానం వైపు మొగ్గుచూపే వారి సంఖ్య క్రమంగా పెరుగుతోంది. రిటర్నుల ఫైలింగ్‌లోనూ ఇది స్పష్టమవుతోంది.


# నష్టాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు

**ముంబై, ఆగస్టు 2:** దేశీయ స్టాక్ మార్కెట్లు వరుస లాభాలకు బ్రేక్ వేశాయి. అంతర్జాతీయ మార్కెట్ల నుంచి ప్రతికూల సంకేతలతో సూచీలు శుక్రవారం భారీగా నష్టపోయాయి. అమెరికాలో వెలువడిన ఫ్యాక్టరీ డేటా ఆ దేశ ఆర్థిక వ్యవస్థ మందగమనాన్ని సూచిస్తుండడం ఇన్వెస్టర్లలో భయానికి కారణమైంది. దీంతో ఆసియా పాటు మన మార్కెట్లూ నష్టపోయాయి. ఇన్వెస్టర్ల సంపద ఒక్క సెషన్‌లోనే దాదాపు రూ.5 లక్షల కోట్లు తుడిచిపెట్టుకుపోయింది. బిఎస్‌ఇలో నమోదిత కంపెనీల మొత్తం విలువ రూ.462 లక్షల కోట్ల నుంచి రూ.457లక్షల కోట్లకు తగ్గింది. అంతర్జాతీయ మార్కెట్ల నుంచి ప్రతికూల సంకేతాలతో సెన్సెక్స్ ఉదయం 81,158.99పాయింట్ల వద్ద నష్టాల్లో ప్రారంభమైంది. ఆద్యంతం అదే ఒరవడి కొనసాగింది. ఇంట్రాడేలో వెయ్యి పాయింట్లకుపైగా నష్టంతో 80,868.91 పాయింట్ల వద్ద కనిష్టానికి చేరిన సెన్సెక్స్ చివరికి 885.60 పాయింట్ల నష్టంతో 80,981.60 పాయింట్ల వద్ద నిలిచింది. నిఫ్టీ కూడా 293 పాయింట్లు నష్టపోయి 24,717 పాయింట్ల వద్ద నిలిచింది. డాలరుతో మారకంలో రూపాయి విలువ రూ.84.60గా ఉంది. హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు, సన్‌ఫార్మా, కోటాక్ మహీంద్రా బ్యాంకు, నెస్లే ఇండియా, ఏసియన్ పెయింట్స్ వంటి షేర్లు మినహా మిగిలిన అన్ని షేర్లూ నష్టాల్లో ముగిశాయి. మారుతి సుజుకి, టాటా మోటార్స్, జెఎస్‌డబ్ల్యూస్టీల్, టాటా స్టీల్, ఎల్‌అండ్‌టి వంటి షేర్లు ప్రధానంగా నష్టపోయాయి. అంతర్జాతీయ మార్కెట్లో బ్రెంట్ క్రూడాయిల్ బ్యారెల్‌ధర 79.62 డాలర్ల వద్ద ట్రేడయ్యాయి.



# టాటా స్టీల్‌లో 2,800 ఉద్యోగాల కోత

**న్యూఢిల్లీ, ఆగస్టు 2:** టాటా స్టీల్ తన ఉద్యోగుల సంఖ్యలో కోత విధిస్తామన్న ప్రతిపాదనల్లో ఎలాంటి మార్పులేదని స్పష్టం చేసింది. బ్రిటన్‌తయారీ యూనిట్‌లోని 'కార్బన్‌ఇంటెన్సివ్ బ్లాస్ట్ ఫర్నేస్' మూసివేత ప్రక్రియ ప్రారంభించినట్లు చెప్పింది. ఈ మేరకు టాటాస్టీల్ గ్లోబల్ సిఇఒ టివి నరేంద్రన్ ఓ ఇంటర్వ్యూలో వివరాలు వెల్లడించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, బ్రిటన్‌లోని టాటా స్టీల్ తయారీ ప్లాంట్‌లో ఉద్యోగుల కోత ఉండబోతుందని గతంలోనే ప్రకటించాం. ఆ ప్రతిపాదనల్లో ఎలాంటి మార్పులేదు. ఇప్పటికే ఒక కార్బన్-ఇంటెన్సివ్ బ్లాస్ట్ ఫర్నేస్‌ను మూసివేస్తున్నట్లు చెప్పాం. ఆ మేరకు చర్యలు ప్రారంభమయ్యాయి. స్టీల్ ముడి సరుకుగా ఉన్న ఐరన్‌ఓర్ ధరలు భారీగా పెరిగాయి. అందుకు అనుగుణంగా ప్రభుత్వం ప్రోత్సాహకాలు అందించడం లేదు. యూకే ప్రభుత్వం నుంచి మరిన్ని నిధులు అవసరమని ప్రతిపాదనలు పంపించాం. తయారీ యూనిట్‌లోని మరో బ్లాస్ట్ ఫర్నేస్‌ను సెప్టెంబర్‌లో మూసివేసేలా చర్చలు జరుగుతున్నాయి. రెండు ఫర్నేస్‌లు మూతపడడంతో సౌత్‌వేల్స్‌లోని పోర్ట్ టాల్బోట్ యూనిట్‌లో 2,800 వరకు ఉద్యోగాలు కోల్పోనున్నారు. ఉద్యోగుల తొలగితపు అంశం యూనియన్లు, కంపెనీ, ప్రభుత్వం సమష్టిబాధ్యత. కేవలం కంపెనీ నిర్ణయాలే వాటిని ప్రభావితం చేయవన్నారు.




# ఓలా ఎలక్ట్రిక్ ఐపిఒ షురూ

## వాణిజ్యం




**ముంబై, ఆగస్టు 2:** దేశీయ ప్రముఖ ఎలక్ట్రిక్ వాహనాల తయారీ కంపెనీ ఓలా ఎలక్ట్రిక్ చాలా కాలంగా ఐపిఒకు రావాలని ప్రయత్నిస్తున్న విషయం విదితమే. ఈ క్రమంలో ఆగస్టు 2న ఐపిఒ ప్రారంభమైంది. ఇది 6వ తేదీ వరకు అందుబాటులో ఉంటుంది. దీనిలో ఒక్కో షేరుకు రూ.72-76 ధర నిర్ణయించారు. కొనుగోలుదారులు కనీసం ఒక్క లాట్ 195 షేర్లను రూ.14,820తో కొనుగోలు చేయాల్సి ఉంటుంది. కంపెనీ ఉద్యోగులు కూడా ఈ ఐపిఒలో పాల్గొనవచ్చు. వారికి ప్రత్యేకంగా ఒక్కో షేరుపై రూ.7 రాయితీ ఉంది. ఐపిఒ కేటాయింపు ఆగస్టు 7న ఉంటుంది. షేర్ల కేటాయింపులు జరగని వారికి రీఫండ్ తేదీ ఆగస్టు 8న జరుగుతుంది. మార్కెట్లో లిస్టింగ్ తేదీ ఆగస్టు 9న ఉంటుంది. ఈ పబ్లిక్ ఇష్యూ ద్వారా ఓలా రూ.6,100 కోట్లు సమీకరించనుంది. వీటిలో రూ.5,500కోట్ల విలువైన ఈక్విటీ షేర్లు తాజా ఇష్యూ ద్వారా జారీ చేశారు. ఈ ఐపిఒలో పెట్టుబడిదారులు, ప్రమోటర్లు, ఆఫర్ ఫర్ సేల్ కింద 8.49 కోట్ల ఈక్విటీ షేర్లను విక్రయిస్తున్నారు. వీటిలో భవిష్ అగర్వాల్, దాదాపు 3.8 కోట్ల షేర్లను అమ్మకానికి ఉంచారు. 75శాతం క్వాలిఫైడ్ ఇన్‌స్టిట్యూషనల్ కొనుగోలుదారులకు, 10శాతం రిటైల్ ఇన్వెస్టర్ల కోసం రిజర్వ్ చేశారు. ఓలా ఎలక్ట్రిక్ పబ్లిక్ సబ్‌స్క్రిప్షన్‌కు ముందు యాంకర్ ఇన్వెస్టర్ల ద్వారా రూ.2,763 కోట్లను సమీకరించింది. మొత్తం ఈ ఐపిఒ ద్వారా వచ్చిన నిధుల్లో రూ.1,227.6 కోట్లు దాని సెల్ తయారీ ప్లాంట్ సామర్థ్యాన్ని 5 జిడబ్ల్యూహెచ్ నుంచి 6.4 జిడబ్ల్యూహెచ్‌కి విస్తరించడానికి, పరిశోధన, ఉత్ప త్తి అభివృద్ధికి 1600 కోట్ల రూపాయల, రుణాలను చెల్లించడానికి 800 కోట్ల రూపాయలను ఉపయోగించనున్నారు. ఈ ఐపిఒ ద్వారా ఓలా దలాల్ స్ట్రీట్‌లోకి అడుగుపెట్టిన మొట్టమొదటి భారతీయ ఎలక్ట్రిక్ ద్విచక్ర వాహన సంస్థగా అవతరిస్తుంది.




Printed and Published by GireeshSanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *DamerlaSai Baba, *responsible for selection of news under the PRB Act. Regd.: No.HSD/337/21-22 Air Surcharge: Delhi : 40 Ps.